


తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 16.05.2024 | సంపుటి : 10 సంచిక : 307 | పేజీలు : 12 వెల: రూ. 4/- | Follow :

RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్






జూన్ 2 తర్వాత

# తెలంగాణకే హైదరాబాద్ రాజధాని..



## ఉమ్మడి రాజధానికి ఇక చెల్లుచీటీ..!

చారిత్రక హైదరాబాద్ నగరం ఇక తెలంగాణకే సొంతం కానుంది. ఇన్నాళ్లు ఉమ్మడి రాజధానిగా ఇరుప్రాంతాల పాలనాపరమైన అంశాలకు కేంద్ర బిందువుగా ఉన్న మహానగరం ఇకనుంచి తెలంగాణకే రాజధానిగా మారనుంది. అతిత్వరలోనే ఈ మార్పులు జరగనుండగా.. అందుకు సంబంధించిన ఏర్పాట్లు సైతం చకచకా సాగుతున్నాయి.అప్పులు, ఆస్తులు, ఇతర అంశాలన్నింటిపైనా సమగ్ర నివేదికల దరిమిలా పునర్విభజన చట్టం తాలూకు వ్యవహారాలు త్వరలోనే కొలిక్కిరానున్నట్టు తెలుస్తోంది.

### ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన భవనాలు రాష్ట్రం ఆధీనంలోకి..

### ఆస్తులు, అప్పులు, పెండింగ్ అంశాలపై త్వరలో నివేదిక

### విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించుకోవాలి : సీఎం రేవంత్

### ఈ నెల 18న తెలంగాణ కేబినెట్ సమావేశం

**హైదరాబాద్, మే 15 (జనంసాక్షి):** జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పునర్విభజనకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. రాష్ట్ర విభజన అనంతరం ఉద్యోగుల కేటాయింపు మొదలు ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబంధించిన పెండింగ్ అంశాలన్నింటిపై నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూలు 9, షెడ్యూలు 10లో ఉన్న సంస్థలు, కార్పొరేషన్లకు సంబంధించిన పంపిణీ ఇంకా పూర్తి కాలేదు. పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. విద్యుత్తు సంస్థల బకాయిలు ఇంకా తేలలేదు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రెండు రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకునేందుకు వీలున్న ఉద్యోగుల బదిలీల వంటి అంశాలు మిగతా 2లో..

రైతు రుణమాఫీకి

## సర్కారు కసరత్తు

### ధాన్యం కొనుగోళ్లు వ్యవసాయం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్(జనంసాక్షి):** ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అనుసరించాల్సిన కసరత్తుపైనా సమీక్షించారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత తొలిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో వివిధ అంశాలపై కీలక సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ధాన్యం మిగతా 2లో..

తెలంగాణలో వర్సిటీలలో వీసీ నియామకానికి

## ఈసీ గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని 10 విశ్వవిద్యాలయాలకు కొత్త ఉపకులపతు(వీసీ)ల నియామకానికి ఎన్నికల కమిషన్ అనుమతిచ్చింది. దీంతో షెడ్యూల్ ప్రకారమే వీసీల నియామకం జరుగుతుందని విద్యాశాఖ కార్యదర్శి తెలిపారు.త్వరలో సెర్చ్ కమిటీల సమావేశం జరుగుతుందన్నారు.వీసీల మిగతా 2లో..




## చల్లబడ్డ వాతావరణం

### తెలంగాణలో వచ్చే 3 రోజులు వానలు కురిసే అవకాశం

### పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో వాతావరణం క్రమేపీ చల్లబడుతోంది. ఎండల తీవ్రత తగ్గింది. కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు.. ప్రస్తుతం 40 డిగ్రీలకు పడిపోయింది. దీనికి కారణంగా ఉపరితల ఆవర్తనమే అని అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని.. దీని కారణంగా రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయన్నారు. బుధవారం.. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం మిగతా 2లో..



## జూన్ 4న ఇండియా కూటమిదే అధికారం

- నాలుగోదశ తర్వాత అంతా మాకే అనుకూలం
- పోలింగ్ సరళి చూస్తే అదే స్పష్టమవుతోంది
- మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే

**లక్నో(జనంసాక్షి):** నాలుగు విడతల్లో జరిగిన పోలింగ్ తమకే అనుకూలంగా ఉందని, దేశ ప్రజలు మోదీకి వీడ్కోలు పలకాలని నిర్ణయించారని, ఓటు ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించారని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. లక్నోలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జూన్ 4న ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేవని అన్నారు. మన భవిష్యత్ తరాలు, వాళ హక్కులు, రిజర్వేషన్లను రక్షించడానికి ప్రజలు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణంపై ఇండియా అలయన్స్ పోరాడుతోందని చెప్పారు. రాజ్యాంగాన్ని రక్షిస్తేనే ప్రజలకు హక్కులుంటాయని అన్నారు. ఓటు ఉంటే ఎవరినైనా ప్రజాస్వామ్యంలో ఎన్నుకోగలమని అన్నారు. నియంతృత్వం, నిరంకుశత్వం ఉంటే ప్రజాస్వామ్యం ఎలా మనుగడ సాగిస్తుందని అన్నారు. బీజేపీకి బలం ఉన్న చోట తమ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా ఆపి ఏజెంట్లను మభ్యపెడుతున్నారని అన్నారు. హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి బురఖాపై కన్నేశారని గుర్తు చేశారు. దేశానికి ఎన్నో ఇచ్చామని మిగతా 2లో..






## పీవోకే ఎప్పటికీ భారత్‌దే

### దానిని విలీనం చేసుకోవడమే తరవాయి

### ఎన్నికల ప్రచారంలో అమిత్ షా స్పష్టీకరణ

**కోల్‌కతా(జనంసాక్షి):** పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరోమారు స్పష్టం చేశారు. దీనిని భారత్‌లో విలీనం చేస్తామని ప్రకటించారు. బుధవారం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో నిరసనలను ప్రస్తావిస్తూ.. పీవోకే భారత్‌లో భాగమే. మేం దానిని తీసుకుంటామని అన్నారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఒకప్పుడు సమస్యాత్మకమైన కాశ్మీర్‌లో శాంతి నెలకొందని పశ్చిమ బెంగాల్ సేరంపోరే నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా ప్రసంగించారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఆజాదీ నినాదాలు, నిరసనలతో ప్రతిధ్వనిస్తుంది. 2019లో ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేసి కాశ్మీర్‌లో శాంతిని పునరుద్ధరించింది. అయితే ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో నిరసనలు జరుగుతున్నాయి. ఇంతకుముందు ఇక్కడ ఆజాదీ నినాదాలు వినిపించగా, ఇప్పుడు పీఓకేలో కూడా అదే మిగతా 2లో..

## తడిసిన ధాన్యం కొనడంలో ఎందుకీ ఉదాసీనత?

### రైతులపై ఇంత నిర్లక్ష్యమా? • కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం రైతులను విస్మరించి రాజకీయాలపైనే దృష్టి పెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందన్నారు. రైతులు ఆందోళన చెందుతున్నా చీమకుట్టినట్లుగా లేదన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలుపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోళ్ల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. తరుగు పేరుతో క్వింటాల్‌కు మూడు కేజీలు తీస్తున్నారని.. రైతులకు అన్యాయం చేయొద్దని డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ రోడ్డెక్కి ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. గతంలో తరుగుపై కాంగ్రెస్ చేసిన ఆరోపణలు ఇప్పుడు ఎందుకు పట్టించుకోరని అన్నారు. ఇకపోతే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మిగతా 2లో..




వడ్ల కల్లాలకాడికి

## పోదాం..

### రైతుకు భరోసాగా నిలుద్దాం..

### కాంగ్రెస్ సర్కారు రైతాంగ వ్యతిరేక చర్యలను ఖండిద్దాం

### నేడు రాష్ట్రవ్యాప్త నిరసనకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు

**హైదరాబాద్, మే 15 (జనంసాక్షి):** పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి.. మిగతా 2లో..



## నావి ఓటు బ్యాంక్ రాజకీయాలు కావు



### అధికి సంతానం ఉన్నవారంటే పేదలే

### అది ఓ వర్గానికే అంటగట్టడం తగదు : ప్రధాని మోడీ

**వారణాసి(జనంసాక్షి):** తానెప్పుడూ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడలేదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను. సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్‌ను బలంగా నమ్ముతాను. నా మాటలపై జరిగిన దుష్ప్రచారం చూసి షాక్ అయ్యానని అన్నారు. తన వ్యాఖ్యలు పేదవారి అవస్థల గురించి మాత్రమేనని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. తన వ్యాఖ్యలను ముస్లిం సమాజం గురించి అంటూ వక్రీకరించి జరిపిన దుష్ప్రచారం చేయడంపై ఆశ్చర్యపోయానన్నారు. చిన్నప్పుడు తమ ఇంట్లో ఈద్ పండగను కూడా నిర్వహించేవారమని ఓ న్యూస్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. ఎక్కువమంది పిల్లలు గురించి మాట్లాడినప్పుడు అది ముస్లింల గురించి అని ఎవరు చెప్పారని అన్నారు. పేద కుటుంబాల్లోనూ మిగతా 2లో..

## గర్భంలో పిండానికీ జీవించే హక్కు

### చట్టానికి విరుద్ధంగా ఉత్తర్వులను జారీ చేయలేం

### అవివాహిత పిటిషన్‌పై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** గర్భంలోని పిండానికి కూడా జీవించే ప్రాథమిక హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 27 వారాల గర్భాన్ని తొలగించాలని 20 ఏళ్ల అవివాహిత దాఖలు చేసిన పిటిషన్‌ని స్వీకరించేందుకు సుప్రీంకోర్టు ఈ రోజు నిరాకరించింది. మే 3న తన గర్భాన్ని తొలగించేందుకు నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని మిగతా 2లో..






హైదరాబాద్ నెహ్రూ జూ పార్క్‌లో

## అరుదైన తెల్లపులి మృతి

సీఏఏ చట్టం ప్రవేశపెట్టిన తరువాత..

తొలిసారిగా 14 మందికి

## భారతీయ పౌరసత్వం

**న్యూఢిల్లీ (జనంసాక్షి):** పౌరసత్వ సవరణ చట్టం కింద మొదటిసారిగా 14 మందికి పౌరసత్వ ధృవీకరణ పత్రాలను జారీ మిగతా 2లో..

ఇరాన్‌తో డీల్‌పై సంకుచిత దృష్టి

## సరికాదు

### అమెరికా ఆంక్షలపై భారత్ హితవు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** చాబహార్ పోర్టు ఒప్పందాన్ని సంకుచిత దృష్టితో చూడకూడదని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హితవు పలికారు. ఇరాన్‌తో వాణిజ్య ఒప్పందాలు చేసుకొనే దేశాలపై ఆంక్షల ముప్పు పొంచి ఉంటుందని నిన్న అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి వేదాంత్ పటేల్ చేసిన వ్యాఖ్యలపై నేడు ఆయన స్పందించారు.తాను రాసిన 'వై భారత్ మ్యాటర్స్' పుస్తకం బంగ్లా వెర్షన్ విడుదల సందర్భంగా విలేకర్లు ఆయన్ను అమెరికా వ్యాఖ్యలపై ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ.."వాషింగ్టన్ గతంలో ఇలా చేయలేదు. చాబహార్ విషయంలో అమెరికా వైఖరే చూడండి. ఆ మిగతా 9లో..



యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో

## ట్రయల్ రన్ విజయవంతం

**యాదాద్రి(జనంసాక్షి):** యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో అధికారులు రెండు యూనిట్లకు విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించారు. ప్లాంట్‌కు అవసరమైన మెటీరియల్ సరఫరా, రైల్వే, రోడ్డు రవాణా వ్యవస్థలను త్వరగా అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైతే ప్రత్యేక పాలసీ తీసుకునేందుకు సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్న రెండు మిగతా 2లో..

## రూ.34000 కోట్లు

### దేశంలోనే అతిపెద్ద బ్యాంకింగ్ కుంభకోణం

### 17 బ్యాంకుల నుంచి పెద్దమొత్తంలో మోసం

### డిహెచ్ఎఫ్ఎల్ మాజీ డైరెక్టర్ అరెస్ట్

వార్త 2లో

జనంసాక్షి www.janamsakshi.org గురువారం 16.05.2024

# రూ.34000 కోట్లు

**దేశంలోనే అతిపెద్ద బ్యాంకింగ్ కుంభకోణం**
**17 బ్యాంకుల నుంచి పెద్దమొత్తంలో మోసం**
**డిహెచ్‌ఎఫ్‌ఎల్ మాజీ డైరెక్టర్ అరెస్ట్**

**న్యూఢిల్లీ (జనంసాక్షి):**దేశంలో బ్యాంకింగ్ మోసాలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే విజయ్ మాల్యా, నీరవ్ మోదీలు పెద్ద ఎత్తున బ్యాంకు మోసాలకు పాల్పడగా, వారిపై కేసు ఇంకా కొనసాగుతూనే ఉంది. వారు విదేశాల్లో తలదాచుకుని తప్పించుకుని ఉన్నారు. ఇప్పుడు మరో బ్యాంకు కుంభకోణం చోటు చేసుకుంది. 34000 కోట్ల బ్యాంకు మోసం కేసులో డిహెచ్‌ఎఫ్‌ఎల్ మాజీ డైరెక్టర్ ధీరజ్ వాధవాన్‌ను సిబిఐ అరెస్టు చేసింది. ధీరజ్ వాధవాన్‌ను అరెస్టు చేసిన తర్వాత, ఢిల్లీలోని ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, కోర్టు అతన్ని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. వాధావన్ 17 రుణ బ్యాంకులతో ఈ మోసానికి పాల్పడ్డాడు. ఇది ఇప్పటివరకు దేశంలో అతిపెద్ద బ్యాంకింగ్ మోసం. 34,000 కోట్ల విలువైన 17 బ్యాంకుల కన్సార్టియం మోసానికి సంబంధించి సీబీఐ ఇప్పటికే కేసు నమోదు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ బ్యాంకుల కన్సార్టియంకు నాయకత్వం వహిస్తోంది. 2022లోనే బ్యాంకు మోసం కేసులో ధీరజ్ వాధావన్ పేరును సీబీఐ ఛార్జ్ షీట్‌లో చేర్చారు. అదే సమయంలో ఇది దేశ బ్యాంకింగ్ చరిత్రలో అతిపెద్ద మోసంగా పరిగణించబడుతుంది. ఇంతకు ముందు కూడా యెస్ బ్యాంక్ కుంభకోణం కేసులో ధీరజ్ వాధవాన్‌ను సీబీఐ అరెస్టు చేసింది. ప్రస్తుతం అతను ఈ కేసులో బెయిల్‌పై ఉన్నాడు.డిహెచ్‌ఎఫ్‌ఎల్ సిఎండి కపిల్ వాధావన్, డైరెక్టర్ ధీరజ్ వాధావన్ సహా మొత్తం 74 మంది, 57 కంపెనీలపై సిబిఐ న్యూఢిల్లీలోని ప్రత్యేక కోర్టు ఆఫ్ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. 17 బ్యాంకుల్లో మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీఈవో హర్షిల్ మెహతా పేరును కూడా చార్జ్ షీట్‌లో చేర్చారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిర్యాదుపై దాఖలు చేసిన %ఖూ×=, ఐఎఖీ% కపిల్ వాధావన్, డైరెక్టర్‌గా ఉన్న ధీరజ్ వాధావన్, ఇతర నిందితులతో కలిసి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని 17 బ్యాంకులతో మోసం చేయడానికి కుట్ర పన్నారని పేర్కొంది. నేరపూరిత కుట్ర చేసి రూ.42,871.42 కోట్ల రుణం ఇవ్వాలని ఈ బ్యాంకులను కోరింది. భారీ మొత్తంలో రుణం తీసుకుని దుర్వినియోగం చేశారు. సీబీఐ ప్రకారం.. జూలై 31, 2020 నాటికి 17 బ్యాంకుల కన్సార్టియం బకాయిల కారణంగా రూ. 34615 కోట్ల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### సీఏఏ చట్టం ప్రవేశపెట్టిన తరువాత..

# తొలిసారిగా 14 మందికి భారతీయ పౌరసత్వం

చేశారు. కేంద్ర హెూంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా సర్టిఫికేట్లను అందించారు. సీఏఏ ప్రకారం బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చిన ముస్లిమేతర మైనారిటీలు అయిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, క్రిస్టియన్స్, పార్సీలు, జైన మతస్తులకు ఈ చట్టం ద్వారా భారత పౌరసత్వాన్ని కల్పించనున్నారు. 2019లో ఈ చట్టం ఆమోదం పొందినప్పటికీ, ఇటీవలే దీనిని అమలులోకి తీసుకువచ్చారు. 2019లో సీఏఏని పార్లమెంట్ ఆమోదించింది. అయితే నాలుగేళ్ల తర్వాత ఈ ఏడాది మార్చి 11న కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (%వీనూ%) నిబంధనల నోటిఫికేషన్ ఇచ్చింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ప్రాసెస్ చేసిన తర్వాత బుధవారం 14 మంది పౌరసత్వ ధృవీకరణ పత్రాలను పొందారు. సర్టిఫికెట్లను కేంద్ర హెూంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా అందజేశారు. పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులను ప్రాసెస్ చేసిన తర్వాత సర్టిఫికేట్లు అందించారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా వివక్ష ఎదుర్కొంటున్న వారి కోసం 1955 పౌరసత్వ సవరణ చట్టాన్ని సవరించి సీఏఏని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చింది.

### కాన్వాయ్‌ను అడ్డగించి.. కాల్పులు జరిపి

# డ్రగ్‌కింగ్ 'ది ఫ్లై'ని విడిపించుకొని పారిపోయిన గ్యాంగ్

**సినీ ఫక్కీలో దాడి..ఫ్రాన్స్‌లో హైఅలర్ట్**
**నిందితుల కోసం దేశమంతా గాలింపు**

**పారిస్(జనంసాక్షి):**ఫ్రాన్స్‌లో డ్రగ్స్ గ్యాంగ్ బీభత్సం సృష్టించింది. తమ నాయకుడిని తరలిస్తున్న కాన్వాయ్‌పై హాలీవుడ్ సినిమా తరహాలో భారీ గన్స్‌తో దాడి చేసి..గార్డులను చంపి మరీ గ్యాంగ్ లీడర్‌ను విడిపించుకుపోయింది. దీంతో ఫ్రాన్స్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. నిందితుల కోసం దేశవ్యాప్తంగా గాలింపు మొదలుపెట్టారు.ప్రపంచంలోనే అతిపెద్ద కొకైన్ మార్కెట్‌గా పేరున్న ఫ్రాన్స్‌లో మహమ్మద్ అమ్రా ఓ మాదకద్రవ్యాల గ్యాంగ్‌కు అధిపతి. 'ది ఫ్లై' పేరుతో అమ్రాను పిలుస్తారు. అతడిని అరెస్టు చేసిన అధికారులు కోర్టులో ప్రవేశపెట్టగా.. ఓ దోపిడీ కేసులో మే 10న 18 నెలలు శిక్షపడింది. మంగళవారం మరో కేసులో విచారణ నిమిత్తం 35 మైళ్ల దూరంలోని రోయూన్ పట్టణం నుంచి నార్మండీలోని ఎవురెక్స్‌కు తీసుకొని జైలు సిబ్బంది కాన్వాయ్‌తో బయల్దేరారు. మార్గం మధ్యలో ఇంక్రావిల్లే అనే ప్రాంతంలోని టోల్‌బూత్ దాటుతుండగా.. ఓ నల్ల ఎస్‌యూవీ కారు ఎదురుగా వచ్చి కాన్వాయ్‌ను ఢీకొంది. వెంటనే కొందరు గన్‌మెన్‌లు ఆటోమేటిక్ ఆయుధాలతో విచక్షణా రహితంగా ఆ కాన్వాయ్ చుట్టు తిరుగుతూ కాల్పులు జరపడం మొదలుపెట్టారు. ఈ ఘటనలో ముగ్గురు గార్డ్లు చనిపోగా.. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆ సాయుధులు 'ది ఫ్లై'ను తీసుకొని రెండు కార్లలో పరారయ్యారు. కొంత దూరంలో ఈ వాహనాలకు నిప్పు పెట్టి వేరే వాటిల్లో వెళ్లిపోయారు.ఈ ఘటన ఫ్రాన్స్‌ను కుదిపేసింది. అధ్యక్షుడు మేక్రాన్ స్పందిస్తూగ్రాభ్రాంతి వ్యక్తం చేశారు. దేశం మొత్తం బాధితుల పక్షాన ఉందన్నారు. ఈ దాడి చేసిన వారిని కచ్చితంగా శిక్షించి తీరతామని పేర్కొన్నారు. ఫ్రాన్స్‌లో మాదకద్రవ్యాల వినియోగంపై మంగళవారం ప్రభుత్వం ఓ నివేదిక విడుదల చేసింది. డ్రగ్స్ సంబంధించిన హింస భవిష్యత్తులో గణనీయంగా పెరిగిపోతుందని దానిలో ఆందోళన వ్యక్తం చేసింది. అదే రోజు ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం.వాస్తవానికి రెండ్రోజుల క్రితం కూడా జైల్లో ఊచలు కోసి పరారయ్యేందుకు 'ది ఫ్లై' ప్రయత్నించాడు. కానీ, ఆ ప్రయత్నం విఫలమైనట్లు అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో టోల్‌బూత్ వద్ద దాడిని ప్లాన్ చేసినట్లు అనుమానిస్తున్నారు. ఇతడికి ఫ్రాన్స్‌లోనే అత్యంత శక్తిమంతమైన బ్లాక్స్ గ్యాంగ్‌తో సంబంధాలున్నాయి.

# జూన్ 2 తర్వాత తెలంగాణకే హైదరాబాద్ రాజధాని

పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదిరిన వాటిని పరిష్కరించుకోవాలని, పీటముడి పడిన అంశాలపై తెలంగాణ ప్రయోజనాలను కాపాడేలా తదుపరి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. పదేండ్లు పూర్తవనుండటంతో పునర్విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ కేవలం తెలంగాణ రాష్ట్ర రాజధానిగా మారనుంది. ఈ పదేండ్ల కాలానికి ఏపీకి కేటాయించిన లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ వంటి భవనాలను జూన్ 2 తర్వాత రాష్ట్ర అధీనంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పునర్విభజన చట్ట ప్రకారం పెండింగ్లో ఉన్న అంశాలు, ఇప్పటివరకు రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంతో పంపిణీ చేసుకున్న వివరాలపై సమగ్రమైన నివేదికను తయారు చేయాలని ఆదేశించారు.

ఈ నెల 18వ తేదీన శనివారం రాష్ట్ర కేబినేట్ సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అందులో రాష్ట్ర పునర్విభజన చట్టంలో పెండింగ్లో ఉన్న అంశాలు, ఏపీతో పీటముడిగా ఉన్న అంశాలను చర్చించనున్నారు. వీటితో పాటు రైతుల రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చించనున్నారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగియటంతో ముఖ్యమంత్రి ప్రజా పాలనపై దృష్టి కేంద్రీకరించారు. బుధవారం మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# చల్లబడ్డ వాతావరణం

ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.గురువారం.. ఉరుములు, మెరుపులు, 40-50 కిమీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. అలాగే ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. శుక్రవారం.. ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. గత ఏడాదిలా కాకుండా ఈసారి తెలుగు రాష్ట్రాలను గట్టిగా పలకరిస్తామంటున్నాయి నైరుతి రుతుపవనాలు. విపరీతమైన ఎండలు ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ఈ ఏడాది ముందుగానే నైరుతి పలకరిస్తుందంటోంది. ఈనెల 19వ తేదీన అండమాన్ నికోబార్ దీవులను నైరుతి రుతు పవనాలు తాకుతాయి. ఆ తర్వాత కేరళను పలకరించి.. తెలుగు రాష్ట్రాలకు చల్లని మబ్బులు దూసుకొస్తాయి. గత ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయిన నేపథ్యంలో.. ఈసారి రుతు పవనాలు ఎలా ఉండబోతున్నాయి? వర్షాలు సమృద్ధిగా పడతాయా? సాధారణంగా ఉంటాయా? ఇప్పుడు ఇదే ఉత్కంఠ రేపుతోంది. అయితే ఈసారి వర్షపాతం బాగా నమోదవుతుందని చెబుతోంది వాతావరణ శాఖ. ఎల్ నినో ప్రభావం తగ్గి, లా నినో ప్రభావం రాబోతుండడం దీనికి దోహదం చేస్తుందంటున్నారు అధికారులు. ప్రస్తుత పరిస్థితులను బట్టి ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని ఇప్పటికే ఐఎండీ అంచనా వేసింది. రుతుపవనాలు ఆశాజనకంగా ఉంటాయని, వర్షాలు కురిసేందుకు అనువైన వాతావరణం ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ ఏడాది ప్రస్తుతానికి అనుకూల పరిస్థితులే ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తొలకరి పలకరింపు కోసం తెలుగు రాష్ట్రాలు తెగ ఎదురు చూస్తున్నాయి.

## గర్భంలో పిండానికీ జీవించే హక్కు

ధర్మాసనం విచారిస్తున్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. మేము చట్టానికి విరుద్ధంగా ఏ ఉత్తర్వులను జారీ చేయలేము అని ధర్మాసనం స్పష్టం చేసింది. కడుపులో ఉన్న బిడ్డకు కూడా జీవించే హక్కు ఉంటుందని, దాని గురించి మీరు ఏం అంటారు..? అని మహిళ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (%మీూ%) చట్టం కేవలం తల్లి గురించి మాత్రమే మాట్లాడుతుందని మహిళ తరపు న్యాయవాది తెలిపారు. ఇది తల్లుల కోసం తయారు చేయబడిందని చెప్పారు. గర్భం దాల్చి 7 నెలలకు పైగా అయిందని ధర్మాసనం పేర్కొంది. పిల్లల మనుగడ హక్కు పరిస్థితి ఏంటి..? దీనిని మీరు ఎలా పరిష్కరిస్తారు..? అని బెంచ్ ప్రశ్నించింది. పిండం కడుపులో ఉందని, బిడ్డ ప్రసవించే వరకు అది తల్లి హక్కు అని న్యాయవాది ధర్మాసనానికి చెప్పారు. "ఈ దశలో పిటిషనర్ తీవ్రమైన బాధాకరమైన పరిస్థితుల్లో ఉన్నారని, ఆమె బయటకు కూడా రాలేదు, ఆమె నీట్ పరీక్ష కోసం క్లాసెస్‌కి వెళ్తుందని, ఆమె చాలా బాధాకరమైన స్థితిలో ఉన్నారు. ఆమె ఈ దశలో సమాజాన్ని ఎదుర్కోలేకపోతోంది" అని న్యాయవాది చెప్పారు. ఆమె మానసిక, శారీరక శ్రేయస్సును పరిగణలోకి తీసుకోవాలని న్యాయవాది వాదించారు. ఏప్రిల్ 25న పిండం, పిటిషనర్ పరిస్థితిని నిర్ధారించడానికి మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని ఎయిమ్స్‌ని ఆదేశించామని, మే 3న తన ఉత్తర్వుల్లో హైకోర్టు పేర్కొంది. మెడికల్ బోర్డు నివేదిక ప్రకారం.. పిండంలో పట్టుకతో వచ్చే అసహజత ఏం లేదని, గర్భాన్ని కొనసాగించడం వల్ల తల్లికి ఎలాంటి ప్రమాదం లేదని హైకోర్టు పేర్కొంది. కాబట్టి భ్రూణ హత్య నైతికంగా, చట్టపరంగా అనుమతించబడదు అని చెప్పింది. పిటిషనర్ హైకోర్టు ముందు తన కడుపులో అసౌకర్యంగా అనిపించిందని ఏప్రిల్ 16న పేర్కొంది. అల్ట్రాసౌండ్ స్కాన్ చేయగా, ఆమె 27 వారాల గర్భవతి అని తేలింది. ఇది చట్టబద్ధంగా అనుమతించే 24 వారాల పరిమితిని దాటిపోయింది. %మీూ% చట్టం ప్రకారం, వైద్య బోర్డు ద్వారా పిండం అసాధారణంగా ఉండటం లేదా తల్లికి ప్రమాదం పొంచి ఉన్నప్పుడు మాత్రమే 24 వారాల కన్నా ఎక్కువ వ్యవధి గర్భాన్ని రద్దు చేయడానికి అనుమతించబడుతుంది

## వడ్ల కల్లాలకాడికి పోదాం..

ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసగించడమేనని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ రైతు వ్యతిరేక ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. 'రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తది?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా మోసం చేస్తున్నారని, అందుకే రైతాంగ హక్కులను హామీలను సాధించేందుకు బిఆర్‌ఎస్ నిరసన చేపడుతోందని తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులపక్షాన నిలబడి కొట్లాడాలని పిలుపునిచ్చారు. రైతాంగానికి భరోసా కల్పించేదిశగా నిరసన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ వడ్ల కల్లాలకాడికి బిఆర్‌ఎస్ శ్రేణులు పోవాలని రైతులకు అండగా నిలవాలని శ్రేణులను కోరారు.

## రైతు రుణమాఫీకి కసరత్తు

కొనుగోలు, వ్యవసాయం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అధికారులతో సమాలోచనలు జరిపారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోవడం ధాన్యం తడిసిపోవడంపై ఏం చేయాలనే అంశంపై చర్చించారు. వర్షాలు కారణంగా తడిసిన ధాన్యం కొనుగోలుపై ఎలాంటి ఆదేశాలివ్వాలనే దానిపైనా సీఎం, మంత్రులు సమాలోచనలు జరిపారు. రానున్న సాగు సీజన్‌కు సంబంధించి ఎలా సన్నద్ధం కావాలనే విషయంపై అధికారుల నుంచి సమాచారం తీసుకున్నారు. విత్తనాలు సిద్ధం చేయడం, నకిలీ విత్తనాలు కట్టడిపై అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అనుసరించాల్సిన కసరత్తుపైనా సమీక్షించారు. రైతు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు, కమిషన్‌కు ఉండాల్సిన ఆదాయ వనరులు, బ్యాంకుర్ల షరతులపైనా వివరాలను అధికారుల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారించారు.రెండు నెలలుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైనా వివరాలు తెలుసుకున్నారు. ఎంత ఆదాయం సమకూరింది? కేంద్రం నుంచి వచ్చిన నిధులు, చెల్లించాల్సిన అప్పులు, వడ్డీలపైనా ఆరా తీశారు. ఆరు గ్యారెంటీలు అమలుపై చర్చిస్తున్న సీఎం రేవంత్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## జూన్ 4న ఇండియా కూటమిదే అధికారం

చెబుతూ బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని మార్చేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. 'గాంధీజీ స్వాతంత్య్రం తెచ్చారు, నెహ్రూజీ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని సృష్టించారు.. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించారు..'అని అన్నారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడుతున్నా మోదీ మౌనంగా కూర్చున్నారని, అలా మాట్లాడటం దేశద్రోహమని అనలేదని ఆరోపించారు

## పివోకె ఎప్పటికీ భారత్‌దే

నినాదాలు వినిపిస్తున్నాయి. ఇంతకు ముందు ఇక్కడ రాళ్లు రువ్వేవారని, ఇప్పుడు పీఓకేలో రాళ్లు రువ్వుతున్నారు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చొరబాటుదారులు కావాలా లేదా శరణార్థులకు సీఏఏ కావాలా అనేది పశ్చిమ బెంగాల్ నిర్ణయించుకోవాలి. జిహాద్‌కు ఓటు వేయాలా లేదా వికాస్‌కు ఓటు వేయాలా అనేది బెంగాల్ నిర్ణయించుకోవాలి అని అమిత్ షా పిలునిచ్చారు.

## తెలంగాణలో వర్సిటీలలో వీసీ నియామకానికి ఈసీ గ్రీన్ సిగ్నల్

నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత ఉపకులపతుల మూడేళ్ల పదవీకాలం మే నెలాఖరుతో ముగుస్తుంది. ఈ క్రమంలో అర్హులైన ఆచార్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం నోటిఫికేషన్ విడుదల చేశారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ట్రయల్ రన్ విజయవంతం

యూనిట్లకు సంబంధించిన యాక్సిలరీ బాయిలర్లను లైట్ అప్ చేశారు . దీంతో యాదాద్రి ఎ÷-లాంట్ పవర్ జనరేషన్‌లో చారిత్రక ఘట్టం మొదలైంది. దశల వారీగా పవర్ జనరేషన్ చేపట్టి త్వరలో గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు. ఇటీవలే యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతిచ్చింది. దీంతో జెన్ కో విద్యుత్ ఉత్పత్తికి సన్నాహాలు చేసింది. దీనిలో భాగంగా మొదటి విడతగా 800 మెగావాట్లను ఉత్పత్తి చేసే రెండు యూనిట్లతో 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ రెండు యూనిట్లకు సంబంధించిన యాక్సిలరీ బాయిలర్లను లైట్ అప్ చేశారు. ఆ తర్వాత రెండో విడతలో మరో 800 మెగావాట్ల మూడు యూనిట్లతో 24,00 మెగా వాట్లు ఉత్పత్తి చేయనున్నారు. మొత్తంగా యాదాద్రి థర్మల్ పవర్ ఎ÷-లాంట్ నుంచి 4,000 మెగావాట్ల కెపాసిటీతో యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటైంది. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వైటీపీఎస్ పనుల పురోగతిని పరిశీలించిన విషయం తెలిసిందే. వైటీపీఎస్‌లో ముగ్గురు మంత్రులు ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఎ÷-లాంట్‌లో యూనిట్ల నిర్మాణం ఏ స్థాయిలో ఉంది..బొగ్గు తరలించే రైల్వే ట్రాక్ నిర్మాణ పురోగతి, గతంలో జరిగిన పనుల బిల్లుల చెల్లింపులు, రానున్న కాలంలో జరగాల్సిన పనులు, నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల్లో జరిగిన అవకతవకలపై మంత్రులు సమీక్షించారు. ఇంకా ఎంత మందికి నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంది.. తదితర అంశాలతో ప్రపంచం మొత్తం హరిత విద్యుత్, పునరుత్పాదక ఇంధనం వైపు దూసుకుపోతుంటే గత పాలకులు థర్మల్ పవర్ పై దఅష్టి సారించారు. వివిధ కారణాలతో జాప్యం చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం పడిందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. ప్లాంట్‌లో నైపుణ్యం, నైపుణ్యం ఉన్న వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# నావి ఓటు బ్యాంక్ రాజకీయాలు కావు

ఇదే పరిస్థితి. కొన్ని కుటుంబాల్లో వారి సామాజిక పరిస్థితితో సంబంధం లేకుండా అధిక సంతానం ఉంది. అది ఏ వర్గం అని నేను ప్రస్తావించలేదు. చూసుకోగలిగినంతమంది సంతానాన్నే కనాలి కానీ..వారిని ప్రభుత్వం చూసుకునే పరిస్థితి ఉండకూడదని మాత్రమే చెప్పాను అంటూ మోదీ స్పష్టత ఇచ్చారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు మోదీ ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. తన ప్రత్యర్థులు ముస్లిం వర్గంలో తన ప్రతిష్ఠను దెబ్బతీశారని దుయ్యబట్టారు. 'చిన్నప్పుడు మా ఇంటి చుట్టుపక్కల ఎన్నో ముస్లిం కుటుంబాలు ఉండేవి. మా ఇంట్లో కూడా మిగతా పండగలతో పాటు ఈద్ కూడా నిర్వహించేవాళ్లం. ఈద్ రోజున మా ఇంట్లో వంట చేసుకునేవాళ్లం కాదు. ఆ వర్గానికి చెందిన కుటుంబాలే మాకు ఆహారం తెచ్చిఇచ్చేవి. అలాగే మొహర్రంలోనూ భాగమయ్యేవాళ్లం. అలాంటి ప్రపంచంలో నేను పెరిగాను. నా స్నేహితుల్లో చాలా మంది ముస్లింలు ఉన్నారని వెల్లడించారు. అలాగే ఈ ఎన్నికల్లో ఆ వర్గం నుంచి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించగా..ఈ దేశ ప్రజలు తనకు ఓటు వేస్తారని సమాధానం ఇచ్చారు. హిందూ-ముస్లిం అంటూ తేడా చూపడం ప్రారంభించిన రోజు.. ప్రజాజీవితంలో ఉండే అర్హత తనకు ఉండదన్నారు. అలాంటి తేడా ఎన్నటికీ చూపనంటూ ప్రతిజ్ఞ చేశారు. కొద్దిరోజుల క్రితం రాజస్థాన్‌లో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ మోదీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. 'ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ' చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది. ఆ మేరకు దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి పంచుతారు. మీ ఆస్తులను జప్తు చేసే అధికారం ప్రభుత్వాలకు ఉందా? అర్బన్ నక్సలిజం మనస్తత్వం ఉన్న ఆ పార్టీ నాయకులు మహిళల మంగళ సూత్రాలను కూడా వదలరు. మీ కష్టార్జితం చొరబాటుదారుల పాలవడం మీకు సమ్మతమేనా?' అని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి.

# తడిసిన ధాన్యం కొనడంలో ఎందుకీ ఉదాసీనత?

నాలుగు సార్లు బీఆర్‌ఎస్ మాత్రమే గెలిచిందని తెలిపారు. కేసీఆర్‌కు బలాన్ని చేకూర్చేలా గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మెగా డీఎస్సీ దగా అయిందన్నారు. ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు తానే ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారన్నారు. ప్రశ్నించే గొంతు.. పార్టీ ఉంటేనే ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. ఒక బ్లాక్ మెయిలర్‌ను కాంగ్రెస్ పార్టీ పోటీలో పెట్టిందని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే నల్గొండలో నయీమ్ లాంటి వ్యక్తిని తయారు చేసినవాళ్ళం అవుతామన్నారు. ఉద్యోగులను ముఖ్యమంత్రి నిందించటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి దిక్కుమాలిన మాటలు మాట్లాడొద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాయణ ఖేడ్‌లో టీచర్లపై లాఠీ ఛార్జ్ చేస్తారా అంటూ మండిపడ్డారు. మూడు లక్షల ఎనభై కోట్ల అప్పు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేసిందని రిజర్వ్



బ్యాంకు నివేదిక రిలీజ్ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అంటూ ఫేక్ ప్రచారం చేస్తోందన్నారు. దీనికి సీఎం, డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ ఊసరవెల్లిలా మాట్లాడుతున్నారన్నారు. హైదారాబాద్ విషయంలో బీజేపీ ఏం చేయబోతుందో జూన్ 4 తర్వాత తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

**ప్రేమను పంచడం అంటే ఇదేనా రాహుల్ జీ?: కేటీఆర్**

నాగర్‌కర్నూలు జిల్లాలోని అచ్చంపేటలో తమ పార్టీ నేతలపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేశారని.. దీన్ని ఖండిస్తున్నట్లు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.నాగర్‌కర్నూలు భారాస ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్(ట్విటర్) వేదికగా చేసిన పోస్టుపై ఆయన స్పందించారు. మీరు చెప్పే ప్రేమను పంచడం అంటే ఇదేనా రాహుల్ జీ అని కాంగ్రెస్ అగ్రనేతను ప్రశ్నించారు. స్థానిక కాంగ్రెస్ నేతలు అధికార దుర్వినియోగం చేస్తూ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ దాడులు, దుర్భాషల్లో పోలీసులు కూడా భాగస్వామ్యం కావడం సిగ్గుచేటన్నారు. దాడులకు పాల్పడిన గూండాలు, ప్రేక్షకపాత్ర పోషించిన పోలీసులపై డీజీపీ చర్యలు తీసుకోవాలని.. లేకుంటే మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని కేటీఆర్ తెలిపారు.

# తెలంగాణలో విద్యుత్ వ్యవస్థ కుప్పకూలింది

**ఈ విషయంలో ప్రభుత్వానిదే వైఫల్యం.. ఉద్యోగులపై నెపం నెట్టడం దారుణం**
**సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్(జనంసాక్షి):**ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను కుప్పకూల్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు గుప్పించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కరెంట్ కోతల విషయంలో వైఫల్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించలేదని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై అభాండాలు మోపడాన్ని తాను ఖండిస్తున్నామని హరీష్ రావు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం 24 గంటలు విద్యుత్‌ను సరఫరా చేసిందని, ఉద్యోగుల సహకారంతో పటిష్టమైన విద్యుత్ వ్యవస్థను నిర్మించామని ఆయన తెలిపారు. కరెంట్ కోతలు సరిదిద్దాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 5 నెలల్లోనే ఆ వ్యవస్థను కుప్ప కూల్చింది. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు కావాల్సిన విద్యుత్ సరఫరా చేయడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. అయితే వారి చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై నిరాధార ఆరోపణ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో, రాష్ట్ర పునర్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్ ఉద్యోగులను నిందించడం, చర్యలు తీసుకోవడం వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమేనని' మండిపడ్డారు.

**కరెంట్ విషయంలో ప్రభుత్వానిదే వైఫల్యం**

కరెంట్ కోతల విషయంలో సీఎం రేవంత్ తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతి పక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు మోపడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. విద్యుత్ రంగ వైఫల్యాలకు నేనే బాధ్యుడిని అన్నట్టుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన వైఖరి ఆడరాక పాత గజ్జెలు అనే సామెతను గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం, 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేందుకు.. విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించిందని.. రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపిందని గుర్తు చేశారు. కేవలం ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను కుప్ప కూల్చిందని.. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపోయే విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు, ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై రేవంత్ రెడ్డి నిరాధార ఆరోపణ చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్ ఉద్యోగులను చీటికి మాటికి నిందించడం, చర్యలు తీసుకోవడం వారి ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయడమేనన్నారు. విద్యుత్ ఉద్యోగులపై నెపం నెట్టడమే తప్ప కరెంటు కోతలను ఎలా సరిదిద్దాలనే చిత్తశుద్ధి సీఎంకు లేకపోవడం దురదృష్ట కరమన్నారు. సీఎం ఇలాంటి చిల్లరమల్లర చేష్టలు మాని కేసీఆర్ హయాంలో రెప్ప పాటు కూడా పోని విధంగా 24 గంటల విద్యుత్‌ని ఇచ్చినట్టుగా అన్ని రంగాలకు సరఫరా చేస్తే మంచిదన్నారు. తన లాగే అందరూ కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతారని సీఎం భ్రమల్లో ఉన్నట్టున్నారని.. వాటిని వీడి పాలన పై దృష్టి పెడితే మంచిదంటూ చురకలంటించారు.

# ఏపీ ఎన్నికల హింసపై ఈసీ సీరియస్

**ముందే హెచ్చరికలు ఉన్నా ఎందుకీ ఉదాసీనత**
**వెంటనే వివరణ ఇవ్వడానికి రండి: సిఎస్, డిజిపిలకు ఆదేశం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**పల్నాడు, చంద్రగిరి సహా పలు హింసాత్మక ఘటనలపై ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల్లోనూ, అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి వివరణ ఇవ్వాల్సిందిగా ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాలను ఆదేశించింది. ఈ ఘటనలపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా ఈసీ సమన్లు పంపింది. హింసాత్మక ఘటనలు జరుగుతాయని ముందే హెచ్చరికలు ఉన్నా .. పోలింగ్ రోజు అంత నిర్లిప్తంగా ఎందుకు వ్యవహరించారని ఈసీ ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశించింది. ఈమేరకు ఇద్దరు అధికారులు గురువారం దిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల కమిషన్ ముందు హాజరై వివరణ ఇవ్వనున్నారు. ఎన్నికలతో పాటు అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపట్ల స్థానిక అధికారులు నిర్లిప్తంగా, నిర్లక్ష్యంగా వదిలేసినట్టు ఈసీ గుర్తించింది. పల్నాడులో స్వయంగా పర్యటించిన ఏపీ ప్రత్యేక అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రా ఈ అంశాలను నేరుగా సీఈసీకి నివేదించినట్టు తెలుస్తోంది. పోలింగ్ అనంతరం మంగళవారం తాడిపత్రి, తిరుపతి, కారంపూడి రణరంగంగా మారాయి. తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆవరణలో వైకాపా నాయకులు మారణాయుధాలతో రెచ్చిపోయారు. ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించేందుకు వచ్చిన చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం చేశారు. చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి.. ఆయన కుమారుడు, ప్రస్తుతం పార్టీ అభ్యర్థి మోహిత్‌రెడ్డిల అనుచరులు సమ్మెట, కర్రలు, రాళ్లు, బీరు సీసాలతో దాడులు చేస్తూ వీరంగం సృష్టించారు. నానితోపాటు ఆయన డ్రైవర్, గన్‌మెన్లపైదాడి చేశారు.

# చొప్పదండిలో బాలికపై లైంగికదాడి?

- ఏడాదిన్నరగా సన్నిహితంగా ఉన్న ఫొటోలు చూపిస్తూ బ్లాక్ మెయిల్
- నలుగురిని రిమాండ్ చేసిన పోలీసులు?
- సంఘటనపై విచారణ చేస్తున్న పోలీసులు




**చొప్పదండి , మే 15 (జనం సాక్షి):** చొప్పదండి పట్టణానికి చెందిన ఒక బాలికపై నలుగురు యువకులు అత్యాచారం సంఘటన ఆలస్యంగా వెల్లులిలోకి వచ్చింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చొప్పదండి కి చెందిన ఒక యువకుడు బాలికతో పరిచయం పెంచుకున్నాడు. ప్రేమిస్తున్నానని చెప్పి ట్రాప్ చేసి, బ్లాక్మెయిల్ చేస్తూ అత్యాచారం చేశాడు. విషయం తన స్నేహితులకూ చెప్పడంతో వారు కూడా బాలికను బ్లాక్మెయిల్ చేసి లైంగికదాడికి తెగబడ్డారు. ఏడాదిన్నరగా ఈ అఘాయిత్యం జరుగుతుండగా మంగళవారం రాత్రి ఈ ఘటన వెలుగు చూసింది. ప్రజలు చర్చించుకుంటున్న సమాచారం మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన బాలికను చొప్పదండికి చెందిన ఓ యువకుడు అమ్మాయితో పరిచయం పెంచుకొని ఆమెతో సన్నిహితంగా ఉన్న ఫొటోలు చూపిస్తూ బ్లాక్ మెయిల్ చేసి, అత్యాచారం చేస్తూ వచ్చాడు. ఈ విషయాన్ని తన స్నేహితులకు చెప్పడంతో వారంతా ఆ బాలికపై కన్నేశారు. ఆ యువకుడితో సన్నిహితంగా ఉన్న ఫోటోలు చూపించి బ్లాక్మెయిల్ చేసి వారు కూడా అత్యాచారం చేస్తూ వచ్చారు. బాలిక తండ్రి బతుకుతెరువు కోసం ఇతర దేశాలకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. దీంతో ఆ బాలిక ఎవరికీ చెప్పుకోలేకపోయింది. రెండు రోజుల కిందట బాలిక బంధువులకు అనుమానం వచ్చి నిలదీశారు. దీంతో ఆ యువకుల బ్లాక్మెయిల్ అంశం బయటకు వచ్చింది. బంధువులు ఆ బాలికను కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయానికి తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు నలుగురు యువకులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్లు తెలిసింది.అత్యాచారం చేసిన నలుగురిని మంగళవారం రాత్రి చొప్పదండి పోలీస్ స్టేషన్లో విచారణ చేశారు.బుధవారం నలుగురిని విచారణ కోసం కరీంనగర్ పోలీస్ కమిషనర్ దగ్గర కు తీసుకు వెళ్లి రిమాండ్ చేసినట్లు సమాచారం.ఈ ఘటనలో నలుగురే ఉన్నారా.. ఇంకా ఎవరైనా ఉన్నారా పోలీసుల విచారణలో తెలియాలి ఉంది. ఇలాంటి సంఘటన జరగడంతో చొప్పదండి పట్టణంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. యువకులు అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా తిరుగుతూ ఉన్న ఎవరు పట్టించుకోవడం గమనార్హం. యువకులు రాత్రి వేళల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ, గంజాయి సేవిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. రోడ్డుపై యువకులు ట్రిబుల్ రైడింగ్ చేస్తూ గతంలో ప్రమాదాలను కూడా జరిగి మృతిచెందారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్న పోలీసులు దీనిపై దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకరమైన ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణంలో రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ నిర్వహించి రోడ్ల పైన ఎవరు ఉండకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ముంచుకొస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు

- పార్లమెంట్ ఎన్నికలు గీటురాయి కానున్నాయా?
- ఇప్పటికే హామీల పట్ల ప్రజల్లో ఆలోచన
- కాంగ్రెస్లో నాయకుల తీరుతో గందరగోళం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎదురీత తప్పదా?

**వనపర్తి బ్యూరో, మే 15 (జనంసాక్షి) :** పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రతి నియోజకవర్గంలో గ్రూప్ తగాదాలు గ్రూప్ రాజకీయాలు వర్గ విభేదాలు కాంగ్రెస్ పార్టీకి వెంటాడుతూ వచ్చాయి. ఎన్నికల్లో విజయం ఎవరిది పరాజయం ఎవరిది అన్న సంగతి పక్కన పెట్టినప్పటికీ రాబోయే రెండు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. ఈ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి పెద్ద చాలెంజ్గా ఉండబోతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధిక సీట్లు సాధించి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తప్ప ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మనుగడ సాధించడం సాధ్యం కాదు. ఇచ్చిన ప్రతి హామీ కూడా కేంద్రంలో వచ్చే ప్రభుత్వం బట్టి ఈ రాష్ట్రంలో అమలవుతాయని సంగతి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం ఈ రాష్ట్ర ప్రజలు గమనించారు. రెండు లక్షల రుణమాఫీతోపాటు డిసెంబర్ లోపు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం రైతు భరోసా కింద ఎకరాకు 7500 ఇంటర్మీడియట్ చదువుతున్న మహిళలకు ఉచితంగా స్కూటీలు తో పాటు అనేక ఎన్నికల హామీలు ఈ ప్రభుత్వం అమలు చేసేది సాధ్యం కాదన్న విశ్లేషకులు అంచనా. ఒకవేళ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణ రాష్ట్రంలో మరో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వానికి తిరుగు లేదని చెప్పవచ్చు. దేశ ప్రజలు దేశ భవిష్యత్తు కోసం తమ ఓటు హక్కును బిజెపి ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేయాలని దృఢ సంకల్పం ఉన్నట్లు తెలుస్తోంది. మరోపక్క రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయాలని సంకల్పంతో భారత్ జోడోయాత్ర వల్ల కాశీ నుంచి కన్యాకుమారి వరకు భారతదేశాన్ని తన పాదయాత్ర ద్వారా రాహుల్ గాంధీ చేసిన పాదయాత్ర ఫలితం ఉంటుందా లేదా అనే అనుమానాలు కూడా ఉన్నాయి.

నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలోని కొల్లాపూర్ వనపర్తి లో కాంగ్రెస్ పార్టీలో కరుడుగట్టిన సీనియర్ నాయకులు చెలామణి అవుతున్నారు. సీనియర్లకు, జూనియర్లకు మధ్యన ఈ పార్లమెంటు నియోజకవర్గంలో వర్గ భేదాలు ఆధిపత్య పోరు కాంగ్రెస్ పార్టీని వెంటాడుతున్నది. పార్టీలు మారినా.. కండవాలు మారినా.. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినా.. ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీ నాది అంటూ నేనే రారాజును అనే రీతిలో పనిచేస్తున్న కొంతమంది నాయకులకు కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం నుంచి ఇందిరా గాంధీ పార్టీ స్థాపించినప్పటి నుంచి పని చేసిన సీనియర్ నాయకులను పక్కనపెట్టి ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేలామనవుతున్నారని కాంగ్రెస్ పార్టీ కరడు కట్టిన సీనియర్ నాయకులు ఇందిరాగాంధీ కుటుంబంలో ఒక సభ్యుడుగా అనేక కీలక అనుభవించిన జి.చిన్నారెడ్డి అసంతృప్తితో రగులుతు న్నారని తెలుస్తోంది. చిన్నారెడ్డికి పలుకుబడి ఉన్నప్పటికీ మచ్చలేని నాయకునిగా పేరు ఉన్నప్పటికీ ఈ మధ్యకాలంలో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసి ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్న జూపల్లి కృష్ణారావు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టడం తోపాటు వనపర్తి శాసన సభ్యులుగా గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఒక మండల పరిషత్ అధ్యక్షునిగా పనిచేసిన మేఘా రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ తెచ్చుకోవడం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గాలిలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలవడం మాజీ కాంగ్రెస్ పార్టీ మంత్రి ప్రస్తుత ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జూపల్లి కృష్ణారావు వర్గ విభేదాలు సృష్టిస్తున్నాడని ఆయన రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడని చిన్నారెడ్డి వర్గం పదేపదే ఆరోపిస్తున్నారు, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి చిన్నారెడ్డి మధ్యన జూపల్లి కృష్ణారావు చిచ్చు పెట్టడం జరుగుతుందని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ ,సభ్యులకు బి ఫారాలు కాంగ్రెస్ పార్టీ నుంచి నేనే ఇస్తానని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అంటున్నారు, దీన్ని బట్టి చూస్తే వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామాలలో సర్పంచ్ స్థానాలు వనపర్తి ఎమ్మెల్యే జి ,చిన్నారెడ్డి మధ్యన పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడంలో రసభస,గుసగుసలు డి అంటే డి అనే రీతిలో కొనసాగక తప్పదు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యంచేసుకుంటే తప్ప సమస్య సర్దుమనే పరిస్థితిలో లేదు, మొత్తం మీద ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎక్కడలేని వర్గా పోరు వర్గ విభేదాలు వనపర్తి నియోజకవర్గం లో కనిపిస్తున్నాయని చెప్పవచ్చు, రాజకీయాల్లో రాటు తేలిన జూపల్లి కృష్ణారావు ఇటీవల కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన కంటే ముందు కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని కొల్లాపూర్ నియోజక వర్గం లో బలోపేతం చేసిన సి, జగదీశ్వరరావును ఇటీవల కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు అప్పజెప్పడం ఆ తర్వాత కొల్లాపూర్ లో తనకంటూ మరొకరు ఉండకూడదు అనే ఉద్దేశంతో బీసీ నాయకుడిగా ప్రజా డాక్టర్ గా కొల్లాపూర్ నియోజక వర్గంలో పేరుపొందిన పగిడాల శ్రీనివాసరెడ్డిని కూడా కొల్లాపూర్ రాజకీయాలనుంచి జూపల్లి కృష్ణారావు దూరం చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి, అందుకే ఇటీవల ప్రజా డాక్టర్గా కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరిన పగిడాల శ్రీనివాసరెడ్డి కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని వదిలిపెట్టి తన రాజకీయ భవిష్యత్తు వనపర్తిలో తప్ప మరి ఎక్కడా లేదని ఇటీవల కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో మల్లురవి గెలుపు కోసం వనపర్తి లో ఆయన ప్రచారాన్ని నిర్వహించడమే ఇందుకు కారణం అని చెప్పవచ్చు, పగిడాల శ్రీనివాసరెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీలో కీలకంగా పని చేసి ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో చేరారు, ఆయనకు కొల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీలో ఏ ఇతర పార్టీలో ఉన్నా కూడా బీసీ ముదిరాజ్ కుటుంబానికి చెందిన నాయకునిగా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయనకంటూ ఒక బలం ఉంది, ఈ విషయం తెలుసుకున్న జూపల్లి కృష్ణారావు రాబోయే రాజకీయ భవిష్యత్తులో తనకు ప్రమాదం ఉంటుందని ముందుగా భావించి శ్రీనివాసరెడ్డిని వనపర్తి నియోజకవర్గంలో ప్రచారం చేసే విధంగా పంపించి నట్లు తెలుస్తోంది. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డికి తెలవక పోయినప్పటికీ తొందరలోనే రాజకీయ సునామి వచ్చినప్పుడు అసలు విషయం బయటకు వస్తుందని పలువురు అంటున్నారు, మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో బి ఫారం ఇచ్చే నాయకుడు ఎవరు అనే అనుమానం కార్యకర్తల్లో నెలకొన్నది ఏమి జరుగుతుందో వేచి చూడాలి.



# రిగ్గింగ్ చేసి గెలిచే గెలుపు ఒక గెలుపేనా?

- హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీ లత



**హైదరాబాద్, మే 15 (జనంసాక్షి) :** హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంఐఎం నేతలు అక్రమ రిగ్గింగ్ కు పాల్పడ్డారని హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీ లత ఆరోపించారు. ఇవాళ ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రిగ్గింగ్ చేసి గెలిచే గెలుపు కూడా ఒక గెలుపేనా అని విమర్శించారు. 16 సంవత్సరాల ముస్లిం బాలిక రెండు సార్లు ఓటు వేయడానికి వచ్చి దొరికిందని, ఆ బాలిక పై కేసు నమోదు చేయకుండా తల్లితండ్రులకు అప్పగించి పంపించారని ఆమె ఆరోపించారు. రిగ్గింగ్ ఆపడానికి వెళ్లిన నాపై వేల మంది రౌడి మూకలు దాడికి యత్నించారని, రిగ్గింగ్ జరుగుతున్నా అక్కడ ఉన్న పోలీసులు స్పందించలేదని మాధవీ లత మండిపడ్డారు. ఇది భారత దేశమేనా.. ఇక్కడ 144 సెక్షన్ ఉండదా..? అని ఆమె ప్రశ్నించారు. ఈ రిగ్గింగ్ పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామని, అవసరమైతే రీ పోలింగ్ పెట్టడానికి ఎంత దూరమైనా వెళ్ళడానికి సిద్ధమని ఆమె వెల్లడించారు. రేపు ముంబైలో ప్రచారానికి వెళ్ళాలని పార్టీ ఆదేశించిందని అక్కడికి వెళు న్నట్లు తెలిపారు. ఇదిలాఉంటే.. పోలింగ్ రోజు హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని వివిధ పోలింగ్ బూత్ల్లో పర్యటించిన మాధవీలత.. రిగ్గింగ్ జరుగుతుందనే అనుమానంతో ఓ ముస్లిం మహిళను బురా? తీసి ఆమె ముఖాన్ని ఓటర్ స్లిప్లో ఉన్న ఫొటోతో సరిపోల్చి చూశారు. ఈ ఘటన వివాదస్పదంగా మారడంతో కన్నెర్రజేసిన ఈసీ.. ఆమెపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఈసీ ఆదేశాలకు ఆమెపై మలక్ పేట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగానే.. హైదరాబాద్లో రిగ్గింగ్ జరిగిందని.. రీ పోలింగ్ నిర్వహించాలని మాధవీలత డిమాండ్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆమె డిమాండ్పై ఈసీ ఏ విధంగా రియాక్ట్ అవుతుందనేది స్టేట్ పాలిటిక్స్లో హాట్ టాపిక్గా మారింది.

# రైతులకు పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలి

- అధికారులను మంత్రి తుమ్మల ఆదేశం



**హైదరాబాద్, మే15 (జనంసాక్షి) :** ఖరీఫ్ 2024లో రాష్ట్రంలో దాదాపు 60.53 లక్షలలో ప్రత్తి సాగు కాగలదని వ్యవసాయశాఖ అంచనా వేయగా, దానికి సరిపడా బీజీ2 పత్తి విత్తనాలను మే చివరి నాటికి రైతులకు అందుబాటులో ఉంచే ఏర్పాటు చేసుకోవల్సిందిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. 2021లో 60.53 లక్షలు ఉన్న ప్రత్తి విస్తీర్ణము క్రమముగా తగ్గుతూ 2023లో 45.17 లక్షలకు వచ్చిందనీ, ఐనప్పటికీ ప్రపంచ మార్కెట్లో ప్రత్తికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈసారి విస్తీర్ణము పెరిగే అవకాశముందని దానికి తగ్గట్లు బీజీ 2 విత్తనాలను అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించారు. గతేడాది 90 లక్షల ప్యాకెట్లు అమ్ముడుపోగా, ఈసారి 120 లక్షల ప్యాకెట్లను మార్కెట్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికే రెండు దఫాలు సంబంధిత అధికారులు, విత్తన కంపెనీలతో సమావేశం జరిపి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేంద్రప్రభుత్వం ఈసారి ప్రత్తి విత్తన ప్యాకెట్ గరిష్ట ధరను రూ. 864.00 గా నిర్ణయించిదని, ఏ ఒక్క డీలరైనా, అంతకంటే ఎక్కువధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా విత్తన సరఫరాలో ఇబ్బందులు సృష్టిస్తే ఏ కంపెనీని ఉపేక్షించబోమని, రైతుల ప్రయోజనాలకు భంగం కల్గించే ఏ చర్యను ఈ ప్రభుత్వం సహించబోదని, విధులపట్ల అలసత్వం వహించినా అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా తనిఖీ బృందాలు ఏర్పాటు చేసుకొని, ఎప్పటికప్పుడు అమ్మకాలను పర్యవేక్షిస్తూ నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు.

# యూకే పార్లమెంట్ బరిలో తెలంగాణ బిడ్డ





**కోహెడ, మే 15 (జనంసాక్షి):** బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి తెలంగాణ బిడ్డ ఎంపికయ్యాడు. సిద్దిపేట జిల్లా జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో నిలుస్తున్నాడు. ఈ మేరకు లేబర్ పార్టీ 'నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్' పార్లమెంటరీ కాండిడేట్గా ఆ పార్టీ ప్రకటించింది. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ నియోజకవర్గం కొత్తగా ఏర్పడింది. ప్రస్తుతం బ్రిటన్లో ఎన్నికల హడావిడి మొదలయింది. రష్యా -ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ - పాలస్తీనా సంఘర్షణ, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలోఈ ఎన్నికల మీద ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతమైంది. కాగా, శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు హనుమంత రావు, నిర్మలాదేవి దంపతుల కుమారుడు ఉదయ్. చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వం కలిగి ఉండే ఉదయ్ అంచెలంచెలుగా ఎదిగారు. బ్రిటన్లోని ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజీ అఫ్ లండన్లో పాలనా శాస్త్రంలో పీజీ చేసారు. భావితరాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావాన్ని ముందుగానే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ అనేథింక్-ట్యాంక్ను నెలకొల్పారు. అంతర్జాతీయ వక్తగా, రచయితగా మంచి పేరు సంపాదించారు. క్షేత్రస్థాయి సమస్యలపైన ఉదయ్కు మంచి పట్టు ఉంది. స్కూల్ గవర్నర్గా, వాలంటీర్గా, రాజకీయ ప్రచారకుడిగా దశాబ్దకాలంగా ఇంటింటికీ ప్రచారంలో పాల్గొంటూ సామాన్యుల కష్టాలపై మంచి అవగాహన సాధించారు. వచ్చే ఎన్నికల్లో లేబర్ పార్టీ అధికారంలోకి వస్తుందని పలు సర్వేలు తేల్చి చెబుతున్నాయి. దీంతో తెలుగు ముద్దు బిడ్డ ఉదయ్ కూడా బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తున్నది.

# స్పెక్ట్రమ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ను ప్రారంభించిన త్రిపుర గవర్నర్



**హైదరాబాద్, మే15 (జనంసాక్షి) :** మాదాపూర్లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో 'స్పెక్ట్రమ్ ఆర్ట్ ఎగ్జిబిషన్'ను త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి బుధవారం ప్రారంభించారు. మే 20 వరకు జరిగే ఈ ప్రదర్శనలో డ్రాయింగ్లు, ఆయిల్ పెయింటింగ్లు, ఎచింగ్లు, సిరామిక్ శిల్పాలు మరియు ఫైబర్ శిల్పాలతో సహా విభిన్న కళాత్మక వ్యక్తీకరణలు ఉన్నాయి. ఈ విభిన్న కళాకృతులను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గోవాకు చెందిన ఏడుగురు నైపుణ్యం కలిగిన కళాకారులు పీవై రాజు, గోపాల్, క్రాంతి చారి, ప్రియదర్శన్, రాజేష్ చోడంకర్, శ్రీ హర్ష, వాసుదేయో శెట్యే రూపొందించారు. ప్రదర్శనలో ఉన్న కళాఖండాల లోతు అందాన్నిఇంద్రసేనారెడ్డి ప్రశంసించారు. కళాకారుల నైపుణ్యం, సృజనాత్మకతకు తన ప్రశంసలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ్, సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ కళాకారుడు పి.వై.రాజు మాట్లాడుతూ చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బుధవారం ప్రారంభమైన స్పెక్ట్రమ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ఈ నెల 20 వరకు కొనసాగుతుందని.. ఎగ్జిబిషన్ కు వచ్చిన వారిని ఆయన ఆహ్వానించారు. తాము ఏర్పాటు చేసిన ఆర్ట్ ఎగ్జిబిషన్ను ప్రారంభించినందుకు ఏడుగురు కళాకారులు త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి, చిత్ర దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ్, సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్లకు కృతజ్ఞతలు తెలిపారు. తాము ఏర్పాటు చేసిన ఆర్ట్ ఎగ్జిబిషన్ను ప్రారంభించినందుకు ఏడుగురు కళాకారులు త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి, చిత్ర దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ్, సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# అచ్చంపేటలో పోలీసుల ప్రేక్షకపాత్ర



**హైదరాబాద్, మే15 (జనంసాక్షి) :** అచ్చంపేటలో కాంగ్రెస్ గూండాల దాడిలో స్థానిక పోలీసుల 'ప్రేక్షక పాత్ర' చూడండి అంటూ బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డీజీపీ రవిగుప్తాకు సూచించారు. 'ఆగంతకులు యధేచ్ఛగా హత్యాయత్నం చేస్తుంటే పోలీసు అధికారి ఎలక్ట్రానిక్ గాడ్జెట్ పట్టుకొని చోద్యం చూస్తున్నరు! ఇదేనా ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే? ఇప్పుడే డీఎస్పీతో మాట్లాడితే నిందితులు ఇంకా పరారీలో ఉన్నారని చెబుతున్నరు. ఆ ఇద్దరు పోలీసు ఆఫీసర్లు కనీసం ఒక్క నిందితున్ని కూడా పీఎస్ కు తీసుకరాలేకపోయారు! వాళ్ల మీద చర్య తీసుకోండి. ఈ దాడి జరుగుతుందని పోలీసులకు ముందరనే తెలువదా? ఇప్పుడైనా స్థానిక ఎమ్మెల్యేను తీసుకొచ్చి పోలీసు స్టేషన్?లో ప్రశ్నించండి. నిందితులు రెండు నిముషాల్లో దొరుకుతరు' అని ట్వీట్ చేశారు

# ఖమ్మంలో రోడ్డు ప్రమాదంలో వృద్ధ దంపతులు మృతి

**ఖమ్మం, మే15 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట వద్ద ప్రధాన రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధ దంపతులు మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం ప్రాంతానికి చెందిన మృతులు సత్యనారాయణ, రుక్మిణి దంపతులు 75 ఏళ్లు పైబడిన వారు కారులో ప్రయాణిస్తుండగా ఘటన జరిగింది. కారును నడుపుతున్న వ్యక్తి రోడ్డుపై రాంగ్ రూట్ లో వెళుతుండగా వాహనంపై నియంత్రణ కోల్పోయి రోడ్డుపక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో ప్రమాదం తాకిడికి వాహనం దగ్ధమైంది. స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని కారులో ఉన్న వారిని రక్షించారు. వృద్ధ దంపతులు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. గాయపడి అపస్మారక స్థితిలో ఉన్న ఇద్దరు యువకులను చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బోనకల్ ఎస్ఐ మధుసూధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉంటే.. కరీంనగర్ జిల్లాలోనూ ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శంకరపట్నం మండలం తాడికల్ లో డీజిల్ ట్యాంకర్ బీభత్సం సృష్టించింది. తాడికల్ బస్టాండ్ వద్ద నిలబడి ఉన్న ఆరుగురుని ట్యాంకర్ అదుపు తప్పి ఢీ కొట్టింది.. దీంతో.. పూదరి శ్రీనివాస్ అనే వ్యక్తిపై ట్యాంకర్ బోల్తాపడగా ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. యాక్సిడెంట్ పై స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. టాంకర్ డ్రైవర్ క్లీనర్ లను స్థానికులు గ్రామపంచాయితీలో బంధించారు. ఆస్పత్రికి తీసుకెళ్లిన వారి మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తుంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# కామారెడ్డి డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్పై లైంగిక వేధింపులు

- పదిమంది మహిళా మెడికల్ ఆఫీసర్ల ఫిర్యాదుతో విచారణ

**కామారెడ్డి, మే15 (జనంసాక్షి) :** ఉన్నత స్థానంలో ఉండి.. మహిళల పట్ల గౌరవంతో నడుచుకోవాల్సిన ఆఫీసరే లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ తాజాగా కొందరు మహిళలు ఫిర్యాదు చేశారు. కామారెడ్డి డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్పై లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర వైద్య శాఖ అధికారులు విచారణ చేపట్టారు. వివాదాస్పద వ్యాఖ్యలు, వేధింపుల ఘటనపై డీఎంహెచ్ పై ఉన్నతాధికారులు ÷ర్ అయ్యారు. లైంగిక వేధింపుల ఘటనపై డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ అడిషనల్ డైరక్టర్ అమర్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఎంక్వైరీ జరిగింది. తమను లైంగికంగా వేధింపులకు గురి చేశారని 10 మందికి పైగా మహిళా మెడికల్ ఆఫీసర్లు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.

# రుధిర నాదం..!

ఎలాగైనా సరే గద్దెనెక్కాలి
కూలుతున్న కుర్చీ దక్కాలి
భావావేశాన్ని రగిలించి
యువత రక్తాన్ని మరిగించి
మతోన్మాదాన్ని జ్వలింప చేసి
అభివృద్ధి ఊసే లేని
అనాగరిక రాతియుగపు భావజాలాన్ని
బలంగా జొప్పించాలి..!
కటిక పేదవాని స్వేద రక్తాన్ని
పిండుకుంటూ
కార్పొరేట్ వ్యవస్థ కాల్లు కడుగుతూ
ఎలాగైనా సరే గద్దె నెక్కాలి
కుర్చీ దక్కాలి ..!
అభివృద్ధి .. ఆకలి.. పేదరికం.. ఆర్త
నాదాలు
అరణ్య రోదనే అవుతున్నాయి
బీటలు వారుతున్న కోట గోడల్ని చూసి
మళ్ళీ గూడుపుఠానీలు..
యధామాములే ..!
తీరని అధికార దాహం కోసం అడ్డొచ్చే
రాజ్యాంగాన్ని సైతం అనుకూలంగా
మార్చేసి
ప్రశ్నలన్నింటికీ శిలువేసి
చెదరని స్థిరమైన కోటలో చిరకాలం
నిలవాలని
మహా గొప్ప కుయుక్తులు
కొనసాగుతూనే ఉన్నాయి
అధర్మానికి అబద్ధానికి ఎంత శక్తి
ఉంటుందో
తెలుసుకొని చెప్పిందే చెప్పి చెప్పి చెప్పి
తప్పులను తప్పించుకొని
మతం పేరు చెప్పిమెప్పించుకొనే
మహత్తర వ్యూహాలకు
సరికొత్త నగిషీలు అద్దుతూనే ఉన్నారు
అంతర్జాల ప్రజా మాధ్యమాల రావణ
కాష్టంలో
సమిధల్నిపుంఖాను పుంఖాలుగా పడేసి
తగలబెట్టేసి అసత్య అధర్మాన్ని
అలవోకక రగిలించి
విషపు కుట్రలకు తెరలేపడం బాధాకరం
కులాలు మతాలు ప్రాంతాలు,
ఉత్తరాలు దక్షిణాలు ఈశాన్యాలు
వర్ణ వర్గాల మధ్య చిచ్చు రాజేసే
పదునైన ఆయుధాలని సమకూర్చుతూనే
ఉన్నారు
నిజాన్ని నిలకడగా చూడలేని
విచక్షణ అసలే లేని
యువత మొత్తం మతం
మత్తుతో మరిగిపోతుంటే
భావి భారతావని భస్మీపటలం కాక
తప్పదు
పదవీకాంక్ష మానవతను దిగజార్చితే
ఏదో ఒక రోజు నిజం నిప్పులా
బయటకు వచ్చి
చీకటి నేతల్ని కాల్చక తప్పదు
మంచు మేలి ముసుగుల వంచన
తొలగించే
సూర్యోదయం కనుచూపు మేరలోనే
ఉంది
అందాక ఈ చీకటి తప్పదు,
ఈ దుఃఖం ఆగదు

డాక్టర్ సింహాచలం లక్ష్మణ్ స్వామి,
నారపల్లి, హైదరాబాద్
99082 89830

# నేత పనిచేయడం మానేశాడా?

**అవును నాయకుడు అనే వాడు తనకోసం ఎక్కువ, ప్రజల కోసం తక్కువ పని చేస్తున్నాడు. ఒక రకంగా చెప్పాలంటే అసలు ఇతరుల కోసం, వారికి ఓటు వేసిన వారికి నేత పని చేయడం మానేశాడు!ఈ నాటి నేత ప్రజల మనోభావాలకు అనుగుణంగా, వారి అవసరాలను గుర్తించి పనిచేయడం మానేశాడు.నిజమే దేశంలో ఏదో పిడికెడు మంది తప్పితే ప్రజాప్రతినిధులు అంతా ఒకే లాగ, పూర్తి కమర్సియల్ గా మారిపోయారు. రాజకీయాలలోకి వస్తున్న వారిలో మెజారిటీ వ్యక్తులు ఎమ్మెల్యే లు, ఎంపీ లు, ఎమ్మెల్సీ లు అయిపోడానికి సిద్ధం అయి వస్తున్నారు.**

రాజకీయం చాలా మందికి పెట్టుబడి పెట్టి, ఆ తర్వాత లాభాలు సాధించే వ్యాపారం అయిపోయింది. ఎమ్మెల్యే ల ఎలక్షన్ కే వంద రెండువందల కోట్లు ఖర్చు చేస్తున్న అభ్యర్థులు ఉన్నారు. ఇక ఎంపీ ఎన్నికలకు అయితే 500 కోట్ల దాకా ఖర్చు చేసే వారు ఉన్నారు.ప్రజాసేవ లో చిత్త శుద్ధి,నీతి, నిజాయితీ లేదు.అంతా కలుషితం, కల్పితం, అబద్ధం, మోసం, దగా, వంచన, కల్మషం, మనసుల లేనిది కౌగిలించు కోవడం లాంటి,రాజకీయం ఒక 'స్కాండ్రల్స్' గేమ్ అయిపోయింది.మాటలకు చేతలకు, నింగికి, నేలకు ఉన్నంత తేడా ఉన్నది. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి ఉన్నది. సామాన్యునికి ఏమాత్రం అందుబాటులో ఎన్నికలలో పోటీ చేసే పరిస్థితులు లేవు. రానున్నకాలం లో అలా అందుబాటులోకి వస్తాయనే నమ్మకం కూడ లేదు. అతి ఉత్సాహం తో, నిజంగానే నిజాయితీ గా సేవ చేయడానికి ఎవరైనా ఈ రంగంలోకి వచ్చినా, పద్మవ్యూహం లాంటి, కలుషితం లో ఇరుక్క పోయి, కుట్రలు, కుహకాల రాజకీయం నడుమ విఫలం అయిపోయి బయటకు వచ్చేసే పరిస్థితి ఉంటుంది. నిజానికి రాజకీయం లో నిష్కపటత ఉండదు. మొత్తంగా కుట్రలు, కుహకాల టూల్ కిట్ పట్టుకుని తిరిగే వారే ఉంటారు. అందుకే నిజాయితీ పరులు రాజకీయాల్లో సక్సెస్ కారు. గత పది ఏండ్ల లో దేశంలో రాజకీయం, అధికారం కోసమే అనే నిర్వచనంగా మారిపోయింది.




## గబ్బు పట్టిన పాలిటిక్స్!

50 ఏండ్లు గా పాలిటిక్స్ లో లేని గబ్బు ఇప్పుడు ఎక్కువ అయిపోయింది, మనిషిని, మనిషిగా చూసే, గౌరవం ఇచ్చే పరిస్థితి లేదు. కులం, మతం రాజకీయం అయిపోయింది. దేశానికీ పీఎం లాంటి వాడే హిందూ, ముస్లిం అంటూ కుల, మతాలకు అతీతంగా జీవించే ప్రజలను, విడదీసి, ఆయా వర్గాల ప్రజల మెదళ్ళలో , విద్వేషం నింపి ఓట్లు సాధించడం జరుగుతున్నది.దేశం కోసం అమరులైన సైనికుల పేరుమీద, దేవుళ్ళ పేరు మీద, ఓట్లు అడిగే పరిస్థితి వచ్చింది. రాజకీయాల వల్ల దేశంలో అసమానతలు తారా స్థాయికి చేరాయి. నిరుద్యోగం, అధిక ధరలు,ఉపాధి మీద పట్టింపు లేదు.మహిళల మీద దాష్టికాలకు పాల్పడే వారు సైతం రాజకీయ నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యే లు,మంత్రులు కావడం, అవినీతి అక్రమాలు పెరిగిపోవడం కూడ ఇప్పటి రాజకీయాల్లో చూస్తున్నాము.

## నైతికత అవుట్!

రాజకీయాల్లో నైతికత, నైతిక విలువలు అనేటివి లేవు. అవి కాలక్రమేణా ఎప్పుడో హుష్ కాకి అయిపోయాయి. మనిషితనం, మానవత్వం, సమానత్వం అనేది లేదు. నేటికీ మహిళలు వేదికల మీద వెనుక సీటులోనే ఎక్కువగా కనిపిస్తారు. అసమానతలు రాజకీయాల్లోనే పుష్కలంగా మనకు కనిపిస్తుంటాయి. ఇవన్నీ, ఇలాంటి దృశ్యాలు అన్నీ చూస్తూ మన ముందు నుంచే పోతున్నట్లు సైలెంట్ గా ఉండడానికి మనమేమి రోడ్లము కాదు కదా! ఖచ్చితంగా స్పందిస్తాము, మాట్లాడుతాము, రాస్తూ ఉంటాము, మనం ఊపిరి కోల్పోయే దాకా మన దిన, క్షణ చర్య కొనసాగుతుంది. రాజకీయాల్లో డబ్బు ప్రభావం తగ్గే పరిస్థితి, అవకాశం ఉందా? ఉంటుందా! ప్రజల కోసం పనిచేసే నాయకులు ఎప్పటికి కైనా వస్తారా?వేచి చూడాలి, అనే కన్నా, ఆసక్తి ఉన్న యువత ఆ దిశన రాజకీయాలను దురుస్తు చేసే పనికి పూనుకోవాలి!

## స్వంత ప్రయోజనాల నేతలు!

హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి అంటూ తమ ప్రయోజనాల కోసం ప్రజలను విడదీసి పాలించే మానసిక రోగుల వెంట వీరంగం చేయడం మానాలి!దేశ ప్రజల కు కావాల్సిన యువత కు ఉద్యోగాలు, వైద్యం, విద్య, రైతులకు అప్పు మాఫీ, ఎమ్మెస్పి,గురించి ఆలోచించే వారు,అసమానతలు దూరం చేసే, పేదరికం తగ్గించే ప్రణాళికలు ఉన్న వారు ఈ దేశం కు కావాలి, మీ ఒక్క ఓటు ప్రస్తుతానికి ఆ పని చేయగలదు. ఇప్పటికే నాలుగు విడుతల పోలింగ్ పూర్తి అయిపోయింది. మిగిలింది ఇంకా మూడు విడుతలు, అలోచించి, మీ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవడం కోసం, భావి తరాల కోసం ఓటు వేయాలి. మతోన్మాదులను ఓడించాలి!తద్వారా నే కొంతలో కొంత అయినా స్వార్ధ రాజకీయాల్లో మార్పు వచ్చే అవకాశం ఉంది!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# పరిపాలనపై దృష్టి పెట్టిన పాలకులు!

***తెలంగాణ రాష్ట్రంలో 2023 సెప్టెంబర్ లో ప్రారంభమైన రాష్ట్ర ఎన్నికల తంతు డిసెంబర్ 30వ తేదీ వరకు ముగిసింది. కొత్త ప్రభుత్వం డిసెంబర్ 7, 2023 తారీకున అధికారాన్ని చేపట్టింది. జనవరి నుండి ఫిబ్రవరి వరకు రాష్ట్ర పరిపాలన వ్యవహారాలను చక్కదిద్దడం కోసం పొయ్యిల కట్టెలు, వంట సామాగ్రి ఉప్పు పప్పు, ఇతరత్రా ఆహారపు అవసరాలను సమకూర్చుకోవడం, ఆ తర్వాత రాష్ట్ర పరిపాలన వ్యవహారాలలో మొదలుపెట్టగానే 2024,18వ లోకసభ సాధారణ ఎన్నికల వ్యవహారాలు ఏప్రిల్ నుండి మొదలైనాయి. అయితే ఈ ఎన్నికల కోసం గత ఆరు నెలలుగా రాష్ట్రంలో ప్రభుత్వం పరిపాలన వ్యవహారాలపై పెద్దగా దృష్టి కేంద్రీకరించిన సంఘటనలు లేవని చెప్పాలి. అంతేకాకుండా రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ఏ క్షణాన కూల్చివేద్దామా! అన్న ఆలోచనలు చేస్తున్న తరుణంలో, వాటి నుండి రక్షించుకోవడానికి తనకు తానుగా బుల్లెట్ ప్రూఫ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడానికి రాజకీయ వ్యవహారాలు చూడడం పరిపాటిగా మారింది.***



తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వారు గ్యారెంటీల అమలు విషయంలో వంద రోజులలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని తమకు తాముగా వంద రోజుల్లో ఆర్ గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలు అమలు చేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా రైతుబంధు, రుణమాఫీ వంటి ప్రతిష్టాత్మకమైన నిర్ణయాలను సత్వర పరిష్కారానికి ప్రభుత్వం దశలవారీగా తేదీలను మారుస్తూ వచ్చింది. అయితే రైతుబంధు వెయ్యడంలో గతంలో మాదిరిగానే ఒక్క ఎకరం నుండి మొదలై దశలను బట్టి రైతుబంధు మే 9వ తేదీ వరకు వేసినారు. ఈ విధంగా రైతుబంధు ప్రకటించడానికి ప్రతిపక్షాలు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ విషయం ఇప్పటివరకు అమలు చేయడం లేదని ప్రతిపక్షాలు ఎన్నికల ప్రచార సభలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం, అంతేకాకుండా మేడిగడ్డ పగుళ్లతో నీటిని కిందికి వదిలి ఆనకట్టను పూర్తిగా పరిశీలించి దానిపై తగు నిర్ణయం తీసుకునే విధంగా అధికారం ప్రభుత్వం రాష్ట్ర మంత్రులను, ఎమ్మెల్యేలను ఎంపీలను, ప్రతిపక్ష నాయకులను కూడా మేడిగడ్డ సందర్శన కోసం తీసుకుపోయినారు. ఆ తర్వాత మేడి గడ్డం సందర్శించిన తర్వాత అధికారపక్షం గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పై మేడిగడ్డ నిర్మాణ విషయంలో నాణ్యత లోపాలను ఎత్తిచూపినారు. అయితే అదే స్థాయిలో గతంలో 10 సంవత్సరాల అధికారాన్ని నిర్వహించిన టిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో దాడి చేసిన సంఘటనలు మనం గమనించవచ్చు. ముఖ్యంగా కేసీఆర్ నల్లగొండ బహిరంగ సభలో మేడిగడ్డ బొందల గడ్డ అక్కడికి ఎందుకు పోయి ఏం పీకుతామని పోయినారు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు ఉన్నాయి. అదే స్థాయిలో అధికారపక్షం శాసనసభల్లో, బయట టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఎలుగబెట్టిన విషయాలను, నిర్మాణాలను, విద్య, ఉద్యోగ, పరీక్షల నిర్వహణ, కరెంటు, పౌరసరఫరాల విషయంలో జరిగిన అవకతవకలను వైట్ పేపర్ రూపంలో విడుదల చేసిన విషయాలు మనందరికీ తెలిసే ఉంటుంది. ప్రతిపక్షాలను సంధిస్తున్న బాణాలను ఎదుర్కొంటూ అధికారపక్షం తమకు తాముగా రక్షించుకుంటూ రాజకీయ వ్యవహారాలలో అవకాశం దొరికినప్పుడల్లా ప్రతిపక్షాలను ఎదుర్కోవడం, అయితే 2014 తరువాత గత పది సంవత్సరాలలో రాజకీయ వ్యవహారం ఒక్కసారి పరిశీలిస్తే 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం 27 సీట్లు గెలుచుకుంటే సుమారు 20 మంది అధికారపక్షం గుంజుకున్న సంఘటనలు తెలుసు. అదేవిధంగా 2018లో జరిగిన సంఘటనలు రాజకీయ వ్యవహారాలను పరిశీలిస్తే గతంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ పరిపాలన వ్యవహారాలలో ఏ విధమైనటువంటి వ్యవహారాలను నిర్వహించిందన్న సంగతి స్పష్టంగా చెప్పుకోవడం మంచిది.2014 నుంచి 2024 వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, మానవ హక్కులు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిన విషయాన్ని మనం గమనించవచ్చు. అనేకసార్లు ప్రతిపక్షాలు ప్రజాస్వామ్య వ్యవస్థ, మానవ హక్కులు రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని మానవ హక్కుల నేతలు, ప్రతిపక్షాలు, వామపక్షాలు, మేధావులు వివిధ సభల్లో సమావేశాల్లో అధికార పక్షంపై చేసిన విమర్శలు మనం గమనించవచ్చు. అంతేకాకుండా టీఎస్పీఎస్సీ నిర్వహించిన పరీక్షలలో జరిగిన అవకతవకలు దేశంలోనే పెద్ద కుదుపు కుదిపింది. ఈ విషయంలో 30 లక్షల మంది నిరుద్యోగులు తమ ఉద్యోగ అవకాశాలను కోల్పోయే విధంగా గత ప్రభుత్వం చేపట్టిందని విమర్శలు ఇప్పటికీ వినపడుతున్నాయి. ఇవన్నీ గత ప్రభుత్వంలో జరిగిన సంఘటనలు కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇంకా రాజకీయ వ్యవహారాలను పరిశీలిస్తే గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల టెలిఫోన్లను ట్రైపింగ్ చేయడంలో చూపిన శ్రద్ధ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన వ్యవహారాలపై చూపించినట్లు కనపడదు. అయితే ఇక్కడ ఒక స్పష్టంగా మనం మాట్లాడుకోవాల్సిన అవసరాలు ఉన్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వం నిర్వహించిన ప్రజా వ్యతిరేక విధానాలు కారణంగానే 2023 డిసెంబర్ 30వ తేదీన జరిగిన శాసనసభ ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం 64 సీట్లు గెలుచుకొని అధికారాన్ని చేపట్టింది. ప్రతిపక్ష హోదాలో టిఆర్ఎస్ 39 సీట్లను గెల్చుకుంది. అయితే గతంలో కేసీఆర్ అనుసరించిన రాజకీయ చతురత ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనుసరించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి ప్రధానమైన కారణం టిఆర్ఎస్ రాజకీయ నాయకులు, చేపట్టిన కూల్చివేత కార్యక్రమానికి అడ్డుగోడగా తమకు తాము రక్షించుకునే దిశగా సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వహించిందని చెప్పాలి. టిఆర్ఎస్ లో గెలిచిన ముగ్గురు నలుగురు ఎమ్మెల్యేలు ఎంపీలు రాష్ట్రంలో అధికారపక్షంలో జాయిన్ అయిన విషయం తెలిసింది. అదే విధంగా బిజెపిలో కూడా జాయిన్ అయినారు. వీరందరూ లోకసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరడం ఒక సర్వ సాధారణమైన విషయంగా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో నెలకొంది.

2. అయితే రాజకీయాలలో నీతి ,నిజాయితీ, రాజకీయ విలువలు అడుగంటిపోయినాయని చెప్పవచ్చు. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే అధికార పార్టీలో చేరడానికి ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలు తమకు తాముగా ముందుకు వస్తున్న విషయాన్ని మనం గమనించవచ్చు. ఎందుకంటే గతంలో అనేక సంఘటనలు ఇటువంటి జరిగినాయి. అంతేకాకుండా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలను కూలదోసి ఒక రాజకీయ పార్టీ అధికారాన్ని చేపట్టే విధంగా శకుని రాజకీయ చతురత అనుసరించడం జరిగింది. రాజకీయాలలో ఏ క్షణములో ఏమైనా జరగవచ్చు. ఇది నేను అంటున్న మాటలు కాదు! ఇప్పుడు జరుగుతున్న కొత్తది ఏమీ కాదు. అయితే గతంలో రాజరికపు వ్యవహారాలు నిర్వహిస్తున్న తరుణంలో కూడా ఇటువంటి సంఘటనలు జరిగినాయి. చరిత్రను పరిశీలిస్తే ఒక్కసారి మనకు తెలిసిపోతుంది. ఔరంగజేబు తన తండ్రి షాజహాన్ ను బంధించి అధికారాన్ని చేపట్టిన విషయాన్ని ఒక్క ఉదాహరణగా పరిశీలిస్తే గతంలో జరిగిన సంఘటనలు నేటి ఆధునిక యుగంలో ఇంకా పూర్తిగా నీతి నిజాయితీ లేకుండా బహిరంగంగానే జరుగుతున్నాయి. పొద్దున ఒక పార్టీ సాయంత్రం ఒక పార్టీ మారిన సంఘటనలు కూడా భారతదేశంలో ఉన్నాయని చెప్పవచ్చు. ఇటువంటి కుటిల రాజకీయ వ్యవస్థను ఎదుర్కొంటూ ప్రస్తుత ప్రభుత్వాలు ముందుకు సాగాలంటే తమ సీటును కాపాడుకుంటూ రాజకీయ వ్యవహారాలను చక్కదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఇప్పటివరకు రాష్ట్ర అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు ప్రస్తుత అధికార పార్టీకి పూర్తిగా సమయం ఇవ్వలేకపోయినాయి. ఈ రెండు ముగిసినై కాబట్టి ఇప్పటికైనా అధికార పార్టీ పరిపాలన వ్యవహారాలను పరిశీలించడంలో నిమగ్నమై ఉండాలి. ముఖ్యంగా పాలనలో ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా వడగండ్ల వాన, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడం, విద్య, ఉద్యోగ రంగాలను చక్కదిద్దడం, రైతుల పంటలకు 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాకుండా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా నీటిపారుదల, తాగునీటి సమస్యలను, పరిష్కరించడం పరిపాలనలో అవినీతి అక్రమాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం ప్రధానమైన పరిపాలన వ్యవహారాలు ప్రస్తుత ప్రభుత్వం ముందు ఉన్నాయని చెప్పాలి.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# విద్యా వికాసంతో బాల్య వివాహాలకు అడ్డుకట్ట

భారత దేశంలో బాల్య వివాహాలను నిషేదించినప్పటికి ఇంకా కొనసాగుతున్నాయి. దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పురోగమించి చంద్రయానం చేస్తున్న కాలంలో బాల్యవివాహాలు జరగడం మానవజాతికి కళంకంగా మారింది. 18సంవత్సరాల వయస్సు లోపు బాలికల వివాహాన్ని బాల్యవివాహం యునెస్కో నిర్వచించింది. బాల్యవి వివాహాలవల్లమానవహక్కులఉల్లంఘన జరగడంసభ్య సమాజానికి మాయనిమచ్చ. గ్రామీణ భారతంలో బాల్యవివాహాల శాతం ఎక్కువగా వుంది. నిరక్షాస్యులైన పేదబాలికలు బాల్యవివాహాలు చేసుకుంటున్నారు



బాల్యవివాహాలు సర్వే-2005-2006లో దేశవ్యాప్తంగా జరిగిన ఒకసర్వే ప్రకారం 1978లోవివాహ చట్ట ప్రకారం వివాహ వయసు 18 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్ణయించినప్పటికీ 2.6 శాతం బాలికలు 13సంవత్సరాలు నిండకుండానే 22.6 శాతం మంది 16 ఏళ్ల సంవత్సరాల లోపు 44.5శాతం 16-17 సంవత్సరాల వయసుకు వివాహం చేసుకుంటున్నారని అద్యయనంలో వెల్లడైయింది. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన బలహీన వర్గాల్లో వున్నపేదరికంనిరక్షరాస్యతఆర్థిక అసమానత లుఅల్ప పౌష్టికాహారం ఆర్థిక వెనకబాటు తనంచదువులో బాలికలుతక్కువస్థాయిలోఉండడం ఆడపిల్లలకు కుటుంబములో తక్కువ హోదా ఇవ్వడం ఆడపిల్లలను ఆర్థిక బారంగా భావించడం సాంఘిక ఆచారాలు సాంప్రదాయాలు కన్యలపై జరుగగల లైంగిక హింస నుండి రక్షణ కోసం బాల్యవివాహాలు జరుగుతున్నాయి.

వివిధ రాష్ట్రాలలో 18ఏళ్ళవయసు లోపు బాలికల వివాహల శాతం ఆందోళన కలిగిస్తున్నాయి. మధ్యప్రదేశ్73 శాతం రాజస్థాన్ 68శాతం ఉత్తరప్రదేశ్ 64 శాతం ఆంధ్రప్రదేశ్ 71 శాతం బిహార్ 67 శాతం జరిగాయి. 2009యూనిసెఫ్ నివేదిక ప్రకారం ప్రపంచంలో జరిగే 40 శాతం బాల్యవివాహాలు భారతదేశములో జరుగుతున్నాయని తెలిపింది.

## సామాజిక వేత్తలు ఆందోళన

బాల్యంలోనే పెండ్లిలు జరగడం వల్ల అభం శుభం తెలియని వయసులో పెళ్ళైయిపిల్ల వయసులోనే తల్లులు అయ్యే విచిత్ర పరిస్థితి నెలకొనడంతో పట్లసామాజికవేత్తలుతీవ్రఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం ఆడపిల్లల వివాహ వయసును18 సంవత్సరాల నుండి 21 ఏళ్ళకుపెంచుతూ పార్లమెంట్లో చట్టం చేసినప్పటికీ భారతదేశములో బాల్యవివాహాలు ఆగడం లేదు. వెస్ట్ బెంగాల్ ' బీహార్ ఉత్తరప్రదేశ్ త్రిపుర అస్సాం జార?ండ్ రాష్ట్రాల్లో 15 జిల్లాల్లో 50 శాతం పెళ్లిలు 18 సంవత్సరాల వయస్సులోపు బాలిలకువివాహాలుచేస్తున్నారు .మహిళాసాధికారిత మహిళాహక్కులకొరకు పోరాటాలు జరుగుతున్నప్పటికీ బాల్య వివాహాలలోఆంధ్రప్రదేశ్ లో 23స్థానం తెలంగాణలో26స్థానంలో వుండడం శోచనీయం. తెలంగాణలోమారుమూలగ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా నాలుగో వంతు బాల్యవివాహాలు జరుగుతున్నాయని అధ్యయనంలో తేలింది. గతంలో గిరిజన తండాల్లో జరిగే బాల్యవివాహాలు నేడు ఇతర ప్రాంతాల్లోకూడాజరుగుతున్నాయి.ఆడపిల్లలనుఆర్తికభారంగాభావించే తల్లి తండ్రులు ఆడపిల్ల కంటే 10 యేళ్ల వయసు ఎక్కువున్న అబ్బాయిలతో మేన మామ భావ వరుస వున్నవారితో పెళ్లిచేస్తున్నారని అధ్యయనంలో వెల్లడైంది. సామాజిక ప్రగతి సూచికలు దేశంలోని రాష్ట్రాలల్లో కేంద్రపాలిత ప్రాంతాల్లో 77 జిల్లాల్లో అధ్యయనం చేసిన ఇన్స్టిట్యూట్ ఫార్ కాంపిటీటినెస్ సోషల్ ప్రోగ్రెస్ ఇంపరేటివే సంస్థ నివేదికను ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలికి సమర్పించింది.ఒక వైపు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ "భేటీ బచావో భేటీపడావో" అనే నినాదంతో ముందుకు వెళుతుంటే సమాజములో సహకారం కొరవడ్డది. పేదరికం దిగువమధ్యతరగతికుటుంబాలలోని పేదరికం ఆడపిల్లల జీవితంలో బాల్య వివాహాలు పెనుభారం మారాయి. దేశములో జరిగిన ఆర్థికాభివృద్ధి మహిళాభివృదిలోవచ్చిన ప్రగతి మాత శిశు సంరక్షణ కొరకు ప్రభుత్వం చేస్తున్న కృషి బాల్య వివాహాలను అరికట్టడంలో విఫలమైంది.దేశప్రగతి ఫలాలు గ్రామీణ నిరుపేదలకు చేరకపోవడం వల్ల ఇంకా పేదవర్గలలో బాల్యవివాహాల ఆచారంకొనసాగుతుంది.

బాల్య వివాహాల ను అరికట్టే చర్యలు 1)ప్రభుత్వం పౌరసమాజం స్వచ్ఛంధ సంస్థలు కుటుంబ నియంత్రణ పద్ధతుల పట్ల అవగాహన కలిగించిన విదంగా బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాల గురించి పెద్దఎత్తున ప్రచారం జరగాలి.

2) బాలికలకు ఇంటర్మీడియేట్ వరకు నిర్భంధ ఉచితవిధ్య వొకేషనల్ విద్య డిజిటల్ ఎడ్యుకేషన్ కంప్యూటర్ శిక్షణ ఫ్యాషన్డిజైనింగ్ కోర్సులు ప్రవేశ పెట్టి మహిళాస్వశక్తి కరణకుఉపాధి కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వెయ్యాలి. 3)పాటశాల కళాశాల స్థాయిలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించాలి. ప్రభుత్వం బాల్య వివాహాల ను అరికట్టే విద్యా పాలన పరమైన సంస్కరణలు చేపట్టాలి. మానవీయ విలువలు ఆద్యాత్మిక విలువలు పాఠ్యాంశంగా చేర్చి బాలికలకు బోధించాలి. బాలికలకు కౌమార విద్య ప్రవేశ పెట్టాలి. పునరుత్పత్తి గర్భనిరోధకపద్ధతులుజీవననైపుణ్యాలు ఆరోగ్య సూత్రాలు బాలికల హక్కుల పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి.

4) ప్రాథమిక మాధ్యమిక విద్య పూర్తి చేసిన ఆడపిల్లలు ఆలస్యంగా పెళ్లి చేసుకుంటున్నారని కుటుంబ నియంత్రణ పాటిస్తున్నారని పలు అధ్యయనాలు తెలియజేస్తున్నాయి.

5)మహిళాసాధికారిత గ్రామీణ పేదరిక నిర్మూలన మహిళా హక్కుల రక్షణ చిన్నకుటీర పరిశ్రమలు ఏర్పాటు కొరకు ప్రతేక మహిళా బ్యాంక్ ఏర్పాటుచేసిమహిళాఆర్థివికాసానికి ప్రభుత్వం కృషి చెయ్యాలి.

6)గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయితీలు గ్రామాలలో జరిగే వివాహాలకు పెళ్లిచేసుకునేఅమ్మాయిఅబ్బాయి ఆధారుకార్డు పాటశాల బోనాఫైడే సర్టిఫికేట్ జన్మ దిన పత్రిక తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శికి సమర్పించాలి. దీనిద్వారా గ్రామాలలో జరిగే బాల్యవివాహాలు అడ్డుకోవచ్చు.

7)గ్రామాలలో జరిగేవివాహాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చెయ్యాలి.

8)కులపెద్ధలు 'మత పెద్దలు' బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రముఖ పాత్ర పోషించాలి.

9) అన్ని ప్రభుత్వ పథకాలకు ఆధార్ కార్డు తప్పని సరి చేసినట్లు గ్రామాలలో జరిగే పెళ్లిళ్లకు ఆధార్ కార్డు నిబంధన అమలు చెయ్యాలి.దీని ద్వారా బాల్య వివాహాలను అరికట్టవచ్చు.

10)బాల్యవివాహాల నిరోధక కమిటీలు క్రియాశీలకంగా పనిచేయాలి.

11) క్షేత్ర స్థాయిలో చైల్డ్ లైన్ కమిటీలు జిల్లాబాలలసంరక్షణ యూనిట్స్ జిల్లా బాలల సంరక్షణ కమిటీలు బాధ్యతా యుతంగా పనిచేయాలి. 12)గ్రామాల్లోగ్రామసభలో వివాహ చట్టంశిక్షల గురించి చర్చించాలి.

13)బాల్య వివాహాల రహిత గ్రామాలకు ప్రభుత్వంఅవార్డ్సఇచ్చిసత్కరించాలి. నగదుపారితోషికంఇవ్వాలి. 14)గ్రామ కార్యదర్శి మహిళా పోలీస్ అధికారులను బాధ్యులుగా నిర్ణయించాలి.

బాలికలుఉన్నత విద్యలోపురోగమి%శీ%చిరాజ్యాంగం కల్పించిన ఉన్నత పదవులు చేపట్టి ఆర్థికంగాప్రగతి సాధించిబాల్యవివాహాలను అడ్డుకోవాలి. మహిళా సంఘాలు మహిళా ప్రజాప్రతినిధులు బాల్యవివాహాల నిర్మూలనకు పునరంకితంకావాలి. బాల్యవివాహాలకు అడ్డుకట్టవేయడానికి కుటుంబమే పునాదికావాలి. మహిళా ఆర్థికవిద్యా వికాసంతో బాల్య వివాహాలను అరికట్టడానికిప్రభుత్వంపూనుకోవాలి సమాజానికి దురాచారంగా పరిణమించిన బాల్యవివాహాలను అడ్డుకోవడానికి సమాజం ఉద్యమించాలి .



నేదునూరి కనకయ్య
అద్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
9440245771

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం.. మండిపడ్డ అన్నదాతలు

**పలుచోట్ల నిరసనలు..ధర్నాలు..రాస్తారోకోలు • బీబీనగర్ వద్ద జాతీయ రహదారిపై ధర్నాతో నిలిచిపోయిన ట్రాఫిక్**

**హైదరాబాద్, మే15(జనంసాక్షి) :** వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యం సాగుతుంది. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో వరిధాన్యం తడిసి ముద్దయ్యింది. అంతేకాకుండా తేమ శాతం కూడా పెరిగింది. అకాల వర్షాలతో పలు జిల్లాల్లో ధాన్యం తడిసింది. కల్లాల్లో పోసిన ధాన్యంతో పాటు, మార్కెట్ యార్డుల్లోనూ ధాన్యం తడిసి ముద్దయ్యింది. పలుచోట్ల కొట్టుకు పోయింది. దీంతో రైతులు లబోలదిబోమంటున్నారు. ధన్యం కొంటామని అంటున్నప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో అధికారులు జాప్యం చేస్తున్నారు . దీంతో అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు. తేమ శాతంతో సంబంధం లేకుండా.. వరిధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అకాల వర్షాలు కురిశాయి. దీంతో ఐకెపి కేంద్రాల వద్ద వరిధాన్యం తడిసి పోయింది. ఇప్పటికీ కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. అంతేకాకుండా తేమ శాతం పెరిగిపోయింది. దీంతో తేమ శాతం ఆధారంగానే ధాన్యాన్ని కొనుగోళ్లు చేస్తున్నారు. అయితే.. తడిసిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో రైతులు ఆందోళన చేశారు. తడిసిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 20 రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకొచ్చినా కొనుగోలు చేయడం లేదని రైతులు రోడ్కెక్కారు. అదే విధంగా వరిధాన్యం తడిసిపోవడంతో తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకొని కొనుగోలు చేస్తున్నారు. ఇంకా 20 శాతం వరకు కొనుగోలు చేయలేదు. ఇప్పుడు



నాతవరణం కూడా మారిపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు రానున్నాయి. ఖరీఫ్ సీజన్ కూడా ఆరంభంకానుంది. వెంటనే.. వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల వరిధాన్యం కొనుగోలు చేసినా.. సకాలంలో డబ్బులు రావడం లేదు. ఈ నాలుగైదు రోజుల్లో వరిధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అధికారులు మాత్రం ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచిస్తున్నారు. పూర్తి స్థాయిలో వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ తీరుపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. సకాలంలో వరిధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అకాల వర్షాల కారణంగా వరిధాన్యం తడిసిపోయిందని రైతులు చెబుతున్నారు. తేను శాతం పేరుతో సరిగా కొనుగోలు చేయడం లేదని అంటున్నారు. వెంటనే వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకచోట్ల ఇదే పరిస్థితి ఉండడంతో ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పంటలు పండిస్తే ప్రభుత్వం కొనుగోలు చేయక పోవడంతో ప్రభుత్వంపై మండి పడుతున్నారు. కండ్ల ముందే పంటలు పాడవుతున్నా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన రైతులు ఆందోళన బాటపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధిస్తూ, రోడ్లపై బైఠాయిస్తూ తమ నిరసనను తెలుపుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్నదాతలు ఆందోళన బాటపట్టారు. నెల గడుస్తున్నా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహించిన రైతులు, బుధవారం బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో హైదరాబాద్ -వరంగల్ జాతీయ రహదారిని దిగ్బంధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో జాతీయ రహదారిపై ఎక్కడికక్కడ వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. స్థానిక తహసీల్దార్ శ్రీధర్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. కాగా, అంతకుముందు భువనగిరి మండలం పచ్చళ్లపాడు తండా గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వడ్లు కొనకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోళ్లు జరక్క రైతుల ఆందోళన

**యాదాద్రి భువనగిరి :** కండ్ల ముందే పంటలు పాడవుతున్నా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన రైతులు కలెక్టరేట్ ఎదుట గిరిజన రైతుల ధర్నా చేపట్టారు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో బుధవారం చోటు చేసుకుంది. జిల్లాలోని భువనగిరి మండలం పచ్చళ్లపాడు తండా గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఐదు నెలల్లోనే విద్యుత్ వ్యవస్థను కుప్పకూల్చిన కాంగ్రెస్

**కరెంట్ కోతలు సరిదిద్దాలనే చిత్తశుద్ధి సిఎంకు లేదు**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్,మే15 (జనంసాక్షి) :** ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను కుప్పకూల్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు గుప్పించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కరెంట్ కోతల విషయంలో వైఫల్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించలేదని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై అభాండాలు మోపడాన్ని తాను ఖండిస్తున్నామని హరీష్ రావు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటలు విద్యుత్‌ను సరఫరా చేసిందని, ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన విద్యుత్ వ్యవస్థను నిర్మించామని ఆయన తెలిపారు. కరెంట్ కోతలు సరిదిద్దాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 5 నెలల్లోనే ఆ వ్యవస్థను కుప్ప కూల్చింది. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు కావాల్సిన విద్యుత్ సరఫరా చేయడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. అయితే వారి చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై నిరాధార ఆరోపణ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో, రాష్ట్ర పునర్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్ ఉద్యోగులను నిందించడం, చర్యలు తీసుకోవడం వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమేనని' హరీష్ రావు మండిపడ్డారు.

## హైదరాబాద్ నెహ్రూ జూ పార్క్‌లో అరుదైన తెల్లపులి మృతి



**హైదరాబాద్, మే15(జనంసాక్షి) :** హైదరాబాద్ నెహ్రూ జూ పార్క్‌లో మగ బెంగాల్ టైగర్ 'అభిమన్యు' మృత్యువాత పడింది. 9 ఏళ్ల కిందట జూ పార్క్ లోనే జన్మించిన అభిమన్యు అనారోగ్య కారణాలతో మంగళవారం మృతి చెందినట్లు జూ పార్క్ క్యూరేటర్ ప్రకటించారు. బెంగాల్ టైగర్ 'అభిమన్యు' అరుదైన తెల్లపులి. దీనికి గతేడాది ఏప్రిల్‌లో 'నెఫ్రిటీస్' అనే కిడ్నీ సంబంధమై వ్యాధి ఉన్నట్లు జూ అధికారులు గుర్తించారు. దీంతో ఆరోగ్యపరంగా బలహీనంగా ఉన్న అభిమన్యుకు అప్పటి నుంచి జూ వెటర్నరీ విభాగం అధికారులు అన్ని రకాల వైద్యసేవలు అందిస్తూ వచ్చారు. అయితే ఆరోగ్యం మరింత క్షీణించడంతో మే12 నుంచి అభిమన్యు ఆహారం తీసుకోవడం లేదు. రెండు కిడ్నీలు పూర్తిగా పాడైపోవడంతో మంగళవారం మృతి చెందింది. అభిమన్యు హైదరాబాద్‌లోని నెహ్రూ జువలాజికల్ పార్క్‌లో జనవరి 2, 2015న జన్మించింది. సురేఖ, సమీరా అనే పులులు దీనికి జన్మనిచ్చాయి. తెల్లని ఛాయలో పుట్టిన ఈ అరుదైన బెంగాల్ టైగర్ ఏడాది నుంచి కిడ్నీ సమస్యతో బాధపడుతోంది. జూలో ఎంత మంది నిపుణులు చికిత్స అందించినా పులి ఆరోగ్యం కుదుట పడలేదు. ఈ క్రమంలో మే 5వ తేదీ నుంచి నడవలేక ఉన్నచోటు నుంచి కదలలేకపోయింది. ఈ నెల 12 నుంచి రుమాటిజంతో బాధపడటం ప్రారంభించింది. దీంతో ఆహారం తీసుకోవడం పూర్తిగా మానేసింది. గత మూడు రోజులుగా జూలోనే మందులతో పాటు ద్రవ ఆహారం అందిస్తూ చికిత్స కొనసాగించినా.. దురదృష్టవశాత్తూ మే14వ తేదీన మధ్యాహ్నం 2:15 గంటల సమయంలో కన్నుమూసినట్లు జూ అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లో వెటర్నరీ నిపుణుల సమక్షంలో పోస్ట్‌మార్టం నిర్వహించగా.. అభిమన్యు మరణానికి కిడ్నీ సమస్యలే కారణమని నిర్ధారించబడింది. జూలో వైల్డ్‌లైఫ్ హాస్పిటల్ రెస్క్యూ సెంటర్‌కి చెందిన అనుభవజ్ఞులైన వెటర్నరీ వైద్యులు, నిపుణులు ఉన్నప్పటికీ తెల్ల పులి అభిమన్యు జీవిత కాలాన్ని పొడిగించలేకపోయామని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా ఈ జూలో ప్రస్తుతం మొత్తం పులులు 18 ఉన్నాయి. అందులో తెల్లపులులు 8 ఉన్నాయి.

## ఈ నెల 16 నుంచి ఏపీలో ఈఏపీసెట్

**అమరావతి :** ఏపీలో ఈఏపీసెట్( ఎంసెట్ ) పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గురు, శుక్రవారం బైపీసీ గ్రూపునకు ఎప్‌సెట్ , ఈనెల 18 నుంచి 23వ తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగానికి పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలు ఆన్‌లైన్ మోడ్‌లో జరుగుతాయని ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొపెసర్ కె. హేమచంద్రరెడ్డి వెల్లడించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండవ సెషన్‌గా పరీక్షలు జరుగుతాయని వివరించారు. పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 140 సెంటర్లు, హైదరాబాద్‌లో రెండు సెంటర్లను నెలకొల్పామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,61,640 మంది పరీక్షలు రాస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఇందులో మహిళలు 1,81,536 మంది విద్యార్థినులు, 1,80,104 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు.

## తాడిపత్రి అల్లర్లలో జెసి ప్రభాకర్‌కు అస్వస్థత

**టియర్ గ్యాస్‌తో ఊపిరితిత్తులకు ఇన్‌ఫెక్షన్**

**హైదరాబాద్ కిమ్స్‌కు తరలించి చికిత్స**

**అనంతపురం,మే15 (జనంసాక్షి) :** అనంతపురం జిల్లా తాడిపత్రిలో మంగళవారం జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. దాని ప్రభావంతో మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా జేసీ ప్రభాకర్‌రెడ్డి సికింద్రాబాద్ కిమ్స్‌లో చికిత్స పొందుతున్నారని ఆయన కుమారుడు జేసీ అస్మిత్‌రెడ్డి తెలిపారు. ఆయన్ను చూసేందుకు కార్యకర్తలు రావొద్దని విజ్ఞప్తి చేశారు. వైద్య నిర్ధరణ పరీక్షలు పూర్తయిన తర్వాత బులెటిన్ విడుదల చేస్తామని వైద్యులు ప్రకటించారు. టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. తాడిపత్రిలో టియర్ గ్యాస్ ఎఫెక్ట్ వల్లే జేసీ అనారోగ్యానికి గురయ్యారు. ఆందోళన కారులను చెదరగొట్టడంలో భాగంగా నిన్న కాంచన ఆసుపత్రి సమీపంలో పోలీసులు టీయర్ గ్యాస్ ప్రయోగించారు. అయితే జేసీ ప్రభాకర్ రెడ్డి సమీపంలో టియర్ గ్యాస్ పడింది. దీంతో టియర్ గ్యాస్ ఎఫెక్ట్‌తో జేసీ లంగ్స్ ఇన్ఫెక్షన్‌కు గురయ్యారు. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు.ఏపీలో ఎన్నికలు ముగిసినప్పటికీ ఉద్రిక్త పరిస్థితులు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. అనంతపురం జిల్లా తాడిపత్రిలో టీడీపీ, వైసీపీ నేతలు పరస్పరం రాళ్ల దాడికి దిగారు. టీడీపీ నేత సూర్యముని ఇంటిపై వైసీపీ రాళ్ల దాడి చేయడాన్ని జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ క్రమంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇంటివైపు వేలాది మంది టీడీపీ కార్యకర్తలతో బయలుదేరిన జేసీని పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ జేసీ ముందుకు సాగడంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో తాడిపత్రిలో టెన్షన్ వాతావరణం నెలకొంది.

## రాయల శేషగిరిరావు మృతిపట్ల సంతాపం తెలిపిన కేసీఆర్



**హైదరాబాద్ మే15 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరి రావు మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. వారితో దశాబ్దాలకాలంగా తనకున్న రాజకీయ అనుబంధాన్ని, పలు పదవుల ద్వారా రైతాంగం కోసం, ప్రజలకోసం, పార్టీ కోసం శేషగిరిరావు చేసిన కృషిని ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాగా, గత కొంతకాలంగా శేషగిరి రావు అనారోగ్యంతో బాధ పడుతున్నారు. హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఇవాళ మధ్యాహ్నం కన్నుమూశారు.

## విద్యార్థుల ఫలితాలతో పాఠశాలకు ఎనలేని గౌరవం

**ఓక్రిడ్జ్ బాచుపల్లి సీబీఎస్ఈ పరీక్షల్లో అద్భుత ఫలితాలు**



**హైదరాబాద్, మే 15 (జనంసాక్షి) :** ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి 2024 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ పరీక్షలలో అద్భుత ఫలితాలు సాధించింది. సమగ్ర విద్యా విధానం, అంకితభావంతో విద్యా సాధనలో ముందుంది. ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని గ్రేడ్ 12 కోహెూర్ట్ మొత్తం 77.2 శాతం సగటు స్కోర్ సాధించింది. ఇందులో 67 శాతం మంది విద్యార్థులు డిస్టింక్షన్ సాధించారు. కామర్స్ స్ట్రీమ్‌లో యువ గణేష్ నార్నే అసాధారణంగా 95.4 శాతం స్కోర్‌తో టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచారు. నేహా గిరీష్ కలగుడి 90.4 శాతం సాధించారు. సైన్స్ స్ట్రీమ్‌లో ఆదిత్య రామారావు 93 శాతంతో అగ్రస్థానంలో నిలిచారు. సామల కేదార్ రెడ్డి 92 శాతంతో ఉన్నారు. 12వ తరగతి టాపర్ యువ గణేష్ నార్నే మాట్లాడుతూ ముందుకు నడిపించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని గ్రేడ్ 10 సగటు స్కోరు 81 శాతంగా ఉంది. ముఖ్యంగా 69 శాతం మంది విద్యార్థులు డిస్టింక్షన్లు సాధించారు. శ్రీరామ్ వేణు గోపాలన్ అసాధారణంగా 97 శాతం స్కోర్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. అనికా రస్తోగి, మనీత్ కౌర్ సంయుక్తంగా 95.6 శాతం స్కోర్‌తో రెండో స్థానంలో నిలిచారు. 10వ తరగతి టాపర్ శ్రీరామ్ వేణుగోపాలన్ మాట్లాడుతూ గణితంలో సరైన స్కోర్ రావడం పట్ల సంతోషిస్తున్నానన్నారు. ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ప్రిన్సిపల్ బల్జీత్ ఒబెరాయ్ మాట్లాడుతూ మా విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలు ఎనలేని గౌరవాన్ని తెచ్చాయన్నారు. ఇది ఎంతో గర్వంగా ఉందన్నారు. బోర్డు పరీక్షలలో మా విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనతో పాఠశాల బలమైన సంస్కృతి హైలైట్ అయిందన్నారు. విజయం ఎప్పుడూ స్ఫూర్తిని పొందుతూనే ఉంటుందన్నారు. మా విద్యార్థులు పెద్ద కలలు కనేలా ఇది చేస్తుందన్నారు. ఉన్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఓక్రిడ్జ్ నిబద్ధత తిరుగులేనిదన్నారు.

## చెరువు చుట్టూ పైపులైన్లను అనుసంధానించాలి

**కొత్తగా నిర్మిస్తున్న ఎస్టీపీల్లోకి మళ్లించాలి : రెండు ఎస్టీపీలను సందర్శించిన జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డి**



**హైదరాబాద్, మే 15 (జనంసాక్షి) :**

జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి రెండు ఎస్టీపీలను సందర్శించారు. అత్తాపూర్, మిరాలంలో నిర్మిస్తున్న ఎస్టీపీలతో పాటు.. హసన్ నగర్ లో ఉన్న ఐ అండ్ డీ లను బుధవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ముందుగా అత్తాపూర్ ఎస్టీపీకి వెళ్లిన ఆయన.. నిర్మాణ పనులు పరిశీలించి వేగవంతంగా చేయాలని ఆదేశించారు. అనివార్య కారణాల వల్ల పనులు ఆలస్యమైనప్పటికీ.. సకాలంలో పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. అనంతరం ఇటీవల పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మిరాలం ఎస్టీపీని సందర్శించారు. మిరాలం చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సమీప కాలనీల నుంచి చెరువులోకి మురుగు చేరే పాయింట్లను గుర్తించారు. ఈ మురుగు చెరువులో చేరకుండా, చెరువు చుట్టూ ఉన్న పైపు లైన్లను అనుసంధానం చేసి కొత్తగా నిర్మిస్తున్న ఎస్టీపీలోకి మళ్లించాలని ఆదేశించారు. ఈ మళ్లింపు పనుల కోసం జీహెచ్ఎంసీ, నీటిపారుదల శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. పని జరిగే ప్రదేశంలో రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ – 2, సీజీఎం సుదర్శన్, జీఎం, ఎస్టీపీల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## వేతనం కోసం ఆందోళన

**ట్రైడెంట్ చక్కెర పరిశ్రమలో పొగ గొట్టమెక్కి కార్మికుడి హల్‌చల్**

**పరిశ్రమ ఎదుట కార్మికుల నిరసన**

**కోహీర్, మే15 :** ట్రైడెంట్ చక్కెర పరిశ్రమ యాజమాన్యం సంవత్సరం గడిచినా వేతనాలు చెల్లించడం లేదని కార్మికుడు హల్‌చల్ చేశాడు. బుధవారం జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామ ట్రైడెంట్ చక్కెర పరిశ్రమ కార్మికుడు రమేశ్‌బాబు పరిశ్రమ ఆవరణలో ఉన్న పొగ గొట్టమెక్కి నిరసన వ్యక్తం చేశాడు. గతేడాది మార్చి నుంచి ఇప్పటి వరకు వేతనం చెల్లించలేదని పరిశ్రమ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. చేతిలో డబ్బులు లేకుండా కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. బకాయి వేతనాలు చెల్లించడంతోపాటు వెంటనే పరిశ్రమను ప్రారంభించాలని కోరాడు. పరిశ్రమ నడువకపోవడంతో కార్మికులంతా ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పరిశ్రమకు రావడం, పోవడానికి మాత్రం ఖర్చులు భరించాల్సి వస్తున్నదని, అధికారులు కూడా తమను సతాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. పరిశ్రమను ప్రారంభించి ఇక్కడి చెరుకు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశాడు. చక్కెర పరిశ్రమకు పూర్వ వైభ వం తీసుకురావాలని, తమ సమస్యలు పరిష్కరించకుంటే ధర్నా నిర్వహిస్తామని కార్మికులందరూ స్పష్టం చేశారు. జహీరాబాద్ పట్టణ సీఐ రవి ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. రమేశ్ బాబుతోపాటు పరిశ్రమలో విధులు నిర్వహించే మరో కార్మికుడి ఇంట్లో వివాహాలు ఉండడంతో వెంటనే రూ.2లక్షల చొప్పున మంజూరు చేయిస్తామని కార్మిక శాఖ అధికారులు, స్థానిక నేతలు చెప్పడంతో పొగ గొట్టంపై నుంచి కిందకు దిగాడు.

## కుటుంబాన్ని మించిన బలం లేదు

**అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం**

**హైదరాబాద్, మే15 (జనంసాక్షి)**

ఏ వ్యక్తికైనా బలం... బలగం... తన కుటుంబం. కుటుంబం అంటే పెద్ద బలగం అని, స్నేహితులు, బంధువుల సమూహం అని అర్థం. ఇటీవల వచ్చిన బలగం సినిమా... కుటుంబ ప్రాధాన్యతని, కుటుంబంలోని వ్యక్తులంతా కలిసివుంటే...అదే బలగం అని చెప్పింది. 'నా ఇంటి పేరు ప్రపంచం/ ప్రజలే నా కుటుంబం/ వెదజల్లుతా దిగ్దిగంతం/ అభ్యుదయ సుగంధం అప్పుడు నా జీవితమే ఒక ప్రబంధం' అంటారు సినారె.సంతోషం, బాధ, దుఃఖం, ప్రేమ, అనుబంధాలు, కలహాలు, ఆత్మీయతలు ఇవన్నీ ఒకేచోట కలిసుండేదే కుటుంబం. భిన్న రకాల మనస్తత్వాలు, అభిప్రాయాలున్న వ్యక్తులను ఒకేచోట అనుబంధంగా మార్చేస్తుంది కుటుంబం. మన భారతీయ కుటుంబం.. అంతులేని శక్తికి, బలానికి సూచికగా నిలుస్తోంది. పిల్లల ఆనందాన్ని తమ సంతోషంగా భావించే తల్లిదండ్రులు, కన్నవారి కలలను సైతం నెరవేర్చాలనే తపన పిల్లలది. ఇలా ఎల్లప్పుడూ ప్రేమ ఆత్మీయతలతో కలిసుండేది ఫ్యామిలీ. ఇక మన భారతీయ సంప్రదాయంలో ఉమ్మడి కుటుంబాలు ప్రత్యేకం. మే 15 అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం. మరి ఈరోజును ఎందుకు జరుపుకుంటారు.. 1983లో ఐక్యరాజ్య సమితి చూపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కుటుంబాల వైపు మళ్లింది. ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్, సోషల్ డెవలప్ మెంట్ కమిషన్ అప్పటి సెక్యూరిటీ జనరల్ కుటుంబాల సమస్యలు, వారి అవసరాల గురించి మరింత




అవగాహన పెంచుకోవాలను కుంది. మే 29, 1985న ఆమోదించిన తీర్మానంలో కౌన్సిల్ సిఫారసు పై జనరల్ అసెంబ్లీ అభివృద్ధి ప్రక్రియలో కుటుంబాలు అనే అంశాన్ని కూడా చేర్చారు. డిసెంబర్ 1989లో ప్రతి సంవత్సరం మే 15న జరుపుకునే అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని ప్రకటించింది. ఉమ్మడి కుటుంబాల్లో వలె కలిసి మెలిసి ఉండే మనసు కానీ, మనుషులు కానీ లేకుండా పోయారు. పెండ్లయిన వెంటనే వేరు కాపురాలు పెట్టుకొని జంటలుగా ఉండి కూడా మొబైల్ ఫోన్ పట్టుకొని ఒంటరైపోతున్నారు. సలహాలిచ్చే పెద్దవారు లేక, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు రాక, బాధలను పంచుకునే బంధువులు లేక ఒంటరిగా మారుతున్నారు. చిన్న సమస్యలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇక్కడే ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యం తెలిసి వస్తున్నది. కుటుంబ వ్యవస్థతో మన సంస్కృతిని పిల్లలకు అందజేయడం, ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడం చేయాలి. ఇదే మానవీయ సమాజ ఉన్నతికి మూలం.

# కేంద్ర సాయుధబలగాల అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి బ్యూరో మే15 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించి తిరిగి పశ్చిమ బెంగాల్ కు వెళ్తున్న కేంద్ర సాయుధ బలగాలకు చెందిన అధికారులను వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి బుధవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలు సమన్వయం కల్పి పనిచేయడం ద్వారా ఎలాంటి సంఘటన జరగకుండా పూర్తిస్థాయిలో ప్రశాంతవంతమైన వాత వరణంలో ఎన్నికలు నిర్వహించబడ్డాయని, ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించడంలో బందోబస్తు విధులు నిర్వహించిన ఐటీబిపి అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఎస్పీ సత్కరించివారిలో శ్రీ రాము కుమార్ మండల్, చంద్ర కాంట బిస్వాస్, ఇంటలిజెన్స్, స్వామీ, క్వార్టర్ మాస్టర్లు వున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ వీరారెడ్డి రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# ప్లాట్స్ ఓనర్ల సమస్య పరిష్కరించాలి

**కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన యజమానులు**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని బివండీ కాలనీ కౌరంపల్లి శివారు సర్వేనెంబర్ 58 60లలో ప్లాట్ ఓనర్ల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్,తహశీల్దార్, జిల్లా సర్వేయర్‌కు వినతి పత్రం సమర్పిం‌చారు. దాదాపు 225 మంది ఓనర్లు సర్వేనెంబర్ 58 60లో 2011లో నుండి లేఅవుట్ ప్లాట్లను కొనుక్కున్న బాధితులకు స్థానిక జిల్లా స్థాయి అధికారులు మాటిమాటికి ప్లాటు రాళ్లను తీసివేస్తూ వారికి చుక్కలు చూపిస్తున్నారని పేర్కొన్నారు. ఎంకిపెల్లి సుబ్బి చావుకు వచ్చినట్లు జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కడుతున్నారని సంతోషము మున్నాల ముచ్చటగా మిగిల్చిన జిల్లా అధికారుల పనితీరును వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ కోసము తీసుకున్న సర్వే నంబర్ 31 ప్రభుత్వ భూమిలోని భూమిని సమగ్రంగా కొలతలు చేసి దాని చుట్టూరా ఉన్న మా ప్లాట్లు ఉన్న 58 60 సర్వే నెంబర్లతో పాటు 30 32 33 59 61 62 సింగారం నుంచి మక్తల్ రోడ్డు సింగారం నుంచి నారాయణపేట రోడ్ సింగారం చౌరస్తా, సింగారం రోడ్‌లో విస్తరించి ఉన్న పట్టా ప్లాట్లను కూడా సర్వే చేసి హద్దులు మార్పు చేసిన తర్వాత మాత్రమే మా ప్లాట్ల జోలికి రావాలని అన్నారు.అయినప్పటికీ హైకోర్టు కేసు డబ్ల్యూ పి నంబర్ 37547 ఆఫ్ 2022 డేటెడ్ 27/09/2022 ప్రకారము హైకోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ అధికారులు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ సమగ్రమైన సర్వే జరిపించి హద్దులు చూపించాలని కోరారు.



# కేంద్రంలో మోడీ..పాలమూరులో అరుణ గెలుపు ఖాయం

**బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



కేంద్రంలో మళ్ళీ ప్రధానిగా నరేంద్ర మోడీ పాలమూరులో డికే అరుణ ఎంపిగా గెలువడం ఖాయమని నారాయణపేట బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ సరళి బిజెపికి అనుకూలంగా ఉందని అన్నారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ అ మలు చేసిన సంక్షేమ పథకాలు ఈ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాబోతున్నారన్నారు. గెలుపు కోసం కృషి చేసిన నాయకులకు, పార్టీ కార్యకర్తలకు ముఖ్యంగా ఓటర్లకు ధన్యవాదములు తెలిపారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్**



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వివిధ శాఖల ద్వారా కొన సాగుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని, మురుగు కాల్వలు శుభ్రం చేయాలని ఆదేశించారు. పార్లమెంట్, స్థానిక సంస్థల ఎంఎల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ఎన్నికలలో పాలుపంచుకున్న అధికారులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఎన్నికలు కౌంటింగ్ కూడా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలల భవనాల్లో బయట, లోపల అంతటా క్లీనింగ్ చేయాలని సూచించారు. జిల్లాలో రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పెండింగ్ లేకుండా కొనుగోలు చేసి వెంటనే రవాణా చేయాలని ఆయన సూచించారు. అదే విధంగా ట్యాబ్ ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు మానిటర్ చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ప్రభుత్వ పాఠశాలల్లో రిపేర్ పనులు, మౌలిక సదుపాయాల కల్పన వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు యూనిఫాం ల కుట్టు పనులు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరణి పోర్టల్ ద్వారా వివిధ మాడ్యూల్ లలో పెండింగ్ దరఖాస్తులను , ప్రజావాణి లోని పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ ఆఫిస్‌లో 15 రోజుల మించి పెండింగ్ వుండకుండా చూడాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్, లీనియర్ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలకు వాటరింగ్ చేయాలని అన్నారు. ప్రతి 3 వ శనివారం ప్రభుత్వ కార్యాలయాలు క్లీనింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్‌లలో రిపేర్ పనులు పాఠశాలలు ప్రారంభంకు ముందే పూర్తి చేయాలని, ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డ్ కూలీలకు పనులు కల్పించాలని ఆయన అన్నారు. సమీకృత కలెక్టరేట్‌లో బయో మెట్రిక్ ద్వారా సిబ్బంది హాజరు ను సంబంధిత అధికారులు సమీక్షించాలని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఉపయోగంలోకి తీసుకు రావాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ అడ్మిషన్ల కొరకై దోస్త్ సహాయక కేంద్రం ఏర్పాటు

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎన్.శ్రీనివాస్**

**వనపర్తి బ్యూరో మే15 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ తత్సమాన పరీక్షలు పాసైన విద్యార్థినీ, విద్యార్థులందరూ డిగ్రీలో ప్రవేశాల కొరకై దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ )ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనవని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వనపర్తి జిల్లా దోస్త్ అడ్మిషన్ల కోఆర్డినేటర్ డాక్టర్.ఎన్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలోని విద్యార్థులందరూ ఇట్టి సహాయక కేంద్ర వసతిని వినియోగించుకొని, ఎలాంటి సాంకేతిక సమస్యలు గానీ, ఇతర సమస్యలు గానీ తలెత్తినట్లయితే 9100660940, 9491167549, 9490000670లకు సంప్రదించగలరని తెలిపారు. మొదటి విడత వెబ్ ఆప్షన్లు మే 20 నుండి ప్రారంభమవుతాయని, మొదటి విడత సీట్ల కేటాయింపు వివిధ కళాశాలకు జూన్ 6న ఉంటుందని, తర్వాత రెండవ విడత జూన్ 6 నుండి, మూడవ విడత జూన్ 19 నుండి ఉంటాయని, జూలై 8వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కావున విద్యార్థులందరూ ఇట్టి సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ఆదర్శ పాఠశాలల పనుల పరిశీలించిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

**సదాశివపేట మే 15 (జనం సాక్షి)**

సదాశివపేట మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జిల్లా విద్యాశాఖ అధికారి, సదాశివపేట మండల ప్రత్యేక అధికారి ఎస్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల పెద్దాపూర్ ఉర్దూ మీడియం, ప్రాథమిక పాఠశాల వెంకటాపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్, పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. 45 పాఠశాలలో 57 పనులకు కోటి 56 లక్షలు మంజూరైనయని ఆయన తెలిపారు. పాఠశాలలు జూన్ 12న ప్రారంభం నాటికి 45 పాఠశాలలో పెయింటింగ్ పూర్తి చేసి విద్యార్థులకు తల్లిదండ్రులకు అందమైన భౌతిక వనరులతో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పనులు పూర్తి అయిన పాఠశాలలకు ఎంబి రికార్డు చేసి పనులకు వెంటనే బడ్జెట్ చెల్లించాలని ఆదేశించారు. పెయింటింగ్ సిద్ధంగా ఉన్న పాఠశాలల వివరాలు వెంటనే తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికా డి అంజయ్య ఏఈ ప్రవీణ్ రెడ్డి, సిఆర్పి రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు సురేష్, నరసింహులు, సమియొద్దీన్ అమ్మ ఆదర్శ పాఠశాలల అధ్యక్షులు పాల్గొన్నారు.



## ఘనంగా నీలం మధు వివాహావార్షికోత్సవ వేడుకలు

**దౌల్తాబాద్ మే 15(జనం సాక్షి)**

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్-కవిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివాహ వార్షికోత్సవం సంధర్భంగా నీలం మధు దంపతులు హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నీలం మధు వివాహ వార్షికోత్సవం సంధర్భంగా మెదక్ పార్లమెంటు పరిధిలోని దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంపల్లి ప్రవీణ్ పూల బొకే, శాలువలతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎండ తీవ్రతకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు మే 15 (జనం సాక్షి)**



ఎండ తీవ్రతకు నియోజకవర్గ ప్రజలు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజలు అత్యవసరం అయితే నే బయటకు రావాలని సూచించారు. సూర్య కిరణాలకు, వేడి గాలికి ఎక్కువ గురి కాకూడదన్నారు. ఎండ తీవ్రంగా ఉన్న సమయంలో ప్రయాణాలు మానుకో వాలన్నారు. బయటకు వచ్చేముందు తలపై టోపి లేక రుమాలు దరిం చాలన్నారు. బయటకు వచ్చే సమయంలోనలుపు ముదురు రంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదన్నారు. దీనివల్ల ఎండ తీవ్రంగా దగిలేఅవకాం ఉందన్నారు. కాఫీలు, టీలు అధిక వేడిమి సమయంలో సేవించకుడదన్నారు. వడదెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన గుడ్డతో తుడువరాదని తెలిపారు.ఎండ ఎక్కువగా ఉన్న రోజుల్లో గొడుగు తప్పనిసరిగా వాడాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ డిమాండ్**

**గద్వాల నడిగడ్డ, మే 15 (జనం సాక్షి)**

జోగులాంబ జిల్లా వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు కొచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ శివకుమార్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో గురుకుల నవోదయ కోచింగ్ పేరుతో కొన్ని కోచింగ్ సెంటర్లు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాయని అన్నారు. వీటిలో కొన్ని కోచింగ్ సెంటర్లు ప్రైవేటుగా వసతి గృహాలు కూడా నడుపుతున్నారని అన్నారు. ఈ కోచింగ్ సెంటర్లలో ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాలలను నిర్వహిస్తున్న రీతిలో నడుపుతున్నాయని అన్నారు. ఫీజులు సైతం ఈష్టారీతిలో వసూలు చేస్తున్నారని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలు బయటికి రావద్దని జిల్లా కలెక్టర్ చేసిన సూచనలను సైతం పట్టించుకోకుండా విద్యార్థుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ధనార్జన ధ్యేయంగా సమయపాలన లేకుండా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాయని, కొన్ని కోచింగ్ సెంటర్లు గతంలో జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మక్కయి విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకున్నా కోచింగ్ సెంటర్లో కోచింగ్ ఒకవైపు నడిపిస్తూ మరోవైపు విద్యా సంవత్సరం కూడా పూర్తి చేసినట్లు సర్టిఫికెట్లు ఇచ్చారనే ఆరోపణలపై సమగ్ర విచారణకు డిమాండ్ చేశారు. ఈ శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తున్న ప్రైవేటు వసతి గృహాలలో తనిఖీలు కరువయ్యాయని, అదేవిధంగా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న యజమానులు విద్యార్థులకు ఇచ్చే శిక్షణ సమయంపైన విద్యార్థుల నుండి వసూలు చేస్తున్న ఫీజులపైన శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనాల పైన శిక్షణ కేంద్రాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపైన ఈ శిక్షణ కేంద్రాలు ఎవరి అనుమతి తీసుకొని ప్రైవేటుగా వసతిగృహాలు నిర్వహిస్తున్నాయి అనే అంశాలపై విద్యాశాఖ అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం నడుస్తున్న సందర్భంగానే నిరంతర తరగతుల పేరుతో ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు తీవ్ర మానసిక సంఘర్షణకు గురవుతుంటారని అటువంటిది వేసవిలో సైతం తరగతులు నిర్వహించడం అంటే విద్యార్థులను శారీరక మానసిక ఒత్తిడికి గురి చేయడమే అని అన్నారు. జిల్లా కేంద్రంలోని భీమ్ నగర్ తోపాటు జిల్లాలోని వివిధ మండలాల్లో ఎక్కడెక్కడ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారో సమగ్ర దర్యాప్తు చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రాల యజమానులపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్, ఎస్పీల దృష్టికి తీసుకెళ్లి శాఖపరమైన చర్యలకు డిమాండ్ చేస్తామని హెచ్చరించారు.

# బాల్య వివాహాలపై పోలీసుల అవగాహన

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

బాల్య వివాహాలు నేరమని బిడ్డలకు ప్రమాదకరమని నారాయణపేట పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం అవగాహన కల్పించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాలని పరిధిలో ప్రజలకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్యవివాహాలకు ప్రోత్సహించే తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. అమ్మాయిలకు బాల్య వివాహాలు చేయరాదని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్




నంబర్ 8712670398కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. పిల్లలు బాగా చదువుకొనెల వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, సమీనా ,ప్రజలు, మహిళలు తది తరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులపై దాడి చేయించిన ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి

**యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య, అధ్యక్షుడు రవి ప్రసాద్ గౌడ్**

**వీపనగండ్ల, మే 15 (జనం సాక్షి)**

13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సందర్భంగా నారాయణఖేడ్ జిల్లాలో ఎన్నికల సిబ్బందిపై పోలీసులు జరిపిన దాడి అమానుషమని ఈ దాడిని ఖండిస్తున్నట్లు టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎస్. రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య, బి.వెంకటేష్ సంయుక్త ప్రకటన చేస్తు ఎన్నికల కమిషన్ జారీ చేసిన జీవో 691ప్రకారంగా రెమ్యూనరేషన్ అమలు చేయాలని కోరుతూ ఉత్తర్వులు విడుదల చేసిందని కాని నారాయణఖేడ్ ఆర్‌డిఓ నిబంధనలకు వ్యతిరేకంగా రెమ్యునరేషన్ చెల్లించడాన్ని టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆందోళన చేశారని, పోలీసులను రప్పించి లాటి చార్జీ చేయించడం హేయమైన చర్యని అన్నారు. సంబంధిత ఆర్డీఓపై చర్య చేపట్టకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# జీవనోపాధి కోల్పోతున్న గౌడ కులస్తులు

**చర్యలు తీసుకొని అధికారులు**

**శ్రీరంగాపూర్ మే 15 (జనం సాక్షి)**



పెబ్బేరు మండలం కంచిరావుపల్లి శివారులో గుర్తుతెలియని దుండగులు దాదాపు 500 ఈత చెట్లను ధ్వంసం చేశారు. అలాగే గత నెలలో పెంచికలపాడు శివారులో కూడా 200 చెట్లను గతంలో కంబాలాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కింద పెంచినటువంటి చెట్లను దాదాపుగా 80 చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు కెమికల్స్ చల్లి ఈత చెట్లను చంపి వేయడం జరిగినది దీనిపై కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఉన్న చెట్లను అగ్నికి హోహుతి కావడం మరియు దంతనూరు గ్రామంలో మదనాపూర్ మండలంలో కూడా దాదాపు 300 చెట్లను గీత గీస్తున్నటువంటి తరుణంలో ఎవరు లేరు సమయంలో చెట్లను దగ్ధం చేయడం జరిగినది . గీత గీసుకునే జీవనోపాధి కొనసాగిస్తున్న గౌడ కులస్తులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని చెట్లను తగడబెట్టడం లాంటివి వార్తలు వెలబడకుండా ఉండాలంటే ఇప్పుడు జరిగిన వాటిపై దర్యాప్తు చేసి కఠినమైన శిక్షలు వేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మరియు మాలపల్లి రామన్ గౌడ్ కే బసవరాజ్ గౌడు ఎన్ విష్ణువర్ధన్ గౌడ్ ఎన్ యోగేందర్ గౌడ్ శ్రీరంగాపూర్ మండల్ అధ్యక్షుడు నీరుగంటి వెంకటేష్ గౌడ్ పెబ్బేరు మండలం అధ్యక్షుడు కే రాజశేఖర్ గౌడ్ ఒక పై అధికారులకు ఎక్సైజ్ అధికారులకు తక్షణమే ఈ సంఘటనలపై దర్యాప్తు చేసి కేసులు నమోదు చేయాలని లేని పక్షంలో ఎక్సైజ్ కార్యాలయం ముట్టడిస్తామని మండల నాయకులు ప్రభుత్వానికి ఎక్సైజ్ అధికారులకు సూచించారు.

# ఇంటి నుంచి అసెంబ్లీ


## పరకాల కాళికాంబ



ప్రతి వ్యక్తి రచనగా వ్యక్తమైతే ముఖ్యంగా స్త్రీలు లేదా ఒక తల్లి గనుక తన కథ తాను చెబితే కల్పిత సాహిత్యం కళ తప్పిపోతుంది. చరిత్రగా మనం చదివిన గాథ ఎంత అర్ధ సత్యమో కూడా అవగతమవుతుంది. పరకాల కాళికాంబ గారి జీవితం చదివితే ఈ మాటలు చెప్పబుద్ధి అవుతోంది.
'నా జీవితం–కొన్ని జ్ఞాపకాలు ఘట్టాలు' అన్న శీర్షిక చూస్తే, 204 పేజీల ఈ ఆత్మకథను చదవడం మొదలుపెడితే ఒక సాధారణమైన మహిళ జీవితం చదువుతున్నామనే అనిపిస్తుంది. ఒక సాదా సీదా మహిళ గాథను వింటున్న భావన కలుగుతుంది. కానీ, చదువుతూ పోతూ అది ఒక సాంఘిక నవలగా, రాజకీయ చరిత్రగా పరిణామం పొందడం చూసి విస్మయానికి గురవుతాం. అంతేకాదు, ఈ పుస్తకం పూర్తిగా చదివితే స్త్రీల భూమికగా ఇలా విరివిగా సాహిత్యం వస్తే, ఇల్లు వాకిలి ఉన్న సాంఘిక చరిత్రలు, రాజకీయ చరిత్రలు జీవకళతో తారాడే రచనలుగా మారి మన సారస్వతాన్ని సుసంపన్నం చేస్తాయనిపిస్తుంది. పుస్తకం మామూలుగా మొదల్కెనప్పటికీ చివరాఖరికి సాహసోపేత వ్యక్తిగా కాళికాంబ గారు మనకు దర్శనమిస్తారు. ఎంతో ఆత్మీయురాలు అవుతారు. ప్రస్తుతం వారు జారిపడి మంచాన ఉన్నారని తెలిసింది. అందరినీ గుర్తు పట్టడం లేదట. కానీ ఈ పుస్తకం చదివితే, ఆమె జ్ఞాపకాల పేటిక ఇక్కడ ఉందనిపిస్తుంది. ఆమె ఆరాటాలు పోరాటాల రామ చిలుక వంటి జీవితం ఇక్కడ ఈ పుస్తకంలో దాచి, అక్కడ వారు భౌతికంగా అవసాన దశలో విశ్రాంతి తీసుకుంటున్నారని నాకు తోచింది. ఆ తల్లికి అభివాదాలు తెలుపుతూ ఈ పుస్తక పరిచయాన్ని కొంచెం వివరంగా రాయబుద్ధి అవుతోంది.
స్త్రీ వాద పత్రిక భూమిక 30 సంవత్సరాల సంబరాన్ని ఏప్రిల్ 13న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుపగా ఈ పుస్తకం విడుదల్కెంది. ఇది నిజానికి స్త్రీ వాదానికి సంబంధించినది కాదు. కానీ, ఆ ఉద్యమానికి దోహదపడే సామాన్య స్త్రీ రచనగా చెప్పాలి.
నిజానికి కాళికాంబ గారు పుస్తకం చివరికి వచ్చేసరికి ఒకసారి ఎమ్మెల్యేగా ఎంపికై పది మాసాలు పనిచేశారు. ఇక రెండో దఫా శాసనసభకు పోటీ చేయాల్సి ఉంటుంది. రాజకీయాల్లో ఆరితేరి ఉన్నారు కూడా. అయినప్పటికీ 'సామాన్య రచన' అనడానికి కారణం ఆమె తన ప్రస్థానాన్ని ఎంచుకొని సాగించిన వారు కాదు. జీవితాన్ని సహజంగా, సుందరంగా అంగీకరిస్తూ ఉత్సాహంతో బ్రతికిన వారు. జీవితం ఎన్నో ఇబ్బందులతో సాగినప్పటికీ ఆమెకు సంతోషం ఉంది. తృప్తీ ఉంది. దాన్ని ఆమె బాధ్యతగా నిర్వహించడమూ ఉన్నది. ఆ కారణాల వల్ల ఈ రచన 'విశేష రచన' అయింది. చేయి తిరిగిన రచయితలు రాసే పుస్తకాల కంటే ఇలాంటి సామాన్య వ్యక్తుల పుస్తకాల్లో రచన మరింత వాస్తవికంగా ఉంటుంది. వ్యక్తీకరణ స్వతంత్రంగా ఉంటుంది. శషభిషలు లేకుండా చెప్పడమూ ఉంటుంది. ఎవరినో మెప్పించడానికో లేదా నొప్పించడానికో కాకుండా సహజంగా ఉంటాయి. ఎక్కడా న్యూనత లేకుండా, నిందలు వేయకుండా, నిర్మొహమాటంగా, ఆత్మవిశ్వాసంతో రాసిన ఈ పుస్తకమే అందుకు మంచి ఉదాహరణ.
సాధారణంగా పితృస్వామ్య సమాజంలో స్త్రీలు పురుషుల భావజాలానికి లోన్కై జీవించడం మామూలే. కుటుంబంలో, సమాజంలో వారి పాత్ర పురుషుడి కనుసన్నల్లోనే ఉంటుందన్నది కాదనలేని వాస్తవం. పేరుకు మహిళలుగా స్వతంత్రంగా వారి వ్యాపకాలు వారికి ఎన్ని ఉన్నప్పటికీ అదంతా పురుష ప్రపంచ ఆధిపత్య భావజాలంలోంచే, వారి ఇరుసుగానే సాగుతుందనడంలో సందేహం లేదు. పురుషులు విజయం సాధిస్తే ఆ విజయం వెనుక మహిళగా వీరు గౌరవం పొందుతారు. వారే గనుక ఓడిపోతే అందులో స్త్రీ సహకార రాహిత్యం ఎత్తి చూపుతారు. ఐతే, ఆమెను 'జీవిత భాగస్వామి' అని అంటాం గానీ ఇద్దరి జీవన పయనంలో సమాన భాగస్వామ్యం ఉన్న విషయం పితృస్వామ్య సమాజంలో అభినందనలు అందుకోదు. ఇక్కడే ఈ పుస్తకం ప్రాధాన్యత గల అంశాలను అలవోకగా గుర్తు చేస్తుంది.
మహిళలు విరివిగా రచనలు చేయడం, ముఖ్యంగా వారు అత్యధికంగా ఆత్మకథలు గనుక రాయగలిగితే అందులో ఆయా స్త్రీల స్వీయ అస్తిత్వపు గొంతును మనం వినగలుగుతాం. అంతఃప్రవంతిగా స్త్రీగా తన ప్రత్యేక జీవన భాగస్వామ్యం ప్రశంసనాత్మకంగా వ్యక్తమవుతుంది. వాదన లేకుండానే ఆమె 'వాణి'ని కూడా వినగలుగుతాం. కల్పనాత్మక సాహిత్యంలో కన్నా నిజ జీవిత రచనల్లో, అదీనూ ఆత్మకథల్లో ఈ సౌలభ్యం ఎక్కువ. ఈ పుస్తకం ఆ దిశలో మరో చేర్పుగా ఉంటుంది.
తమదే అయినట్టు కన్పించినప్పటికీ 'పురుష ప్రపంచం గడప' దాటి స్త్రీలు వీధుల్లోకి, సమాజంలోకి వెళ్ళి మనుషులుగా వ్యక్తమయ్యే క్రమంలో స్త్రీలుగా ఎదుర్కొనే ఇబ్బందులు వారికి అవకాశం లభిస్తే తప్పక రాసేలా చేస్తాయి. అట్లా ఈ పుస్తకంలో కూడా నిండు మనిషైన కాళికాంబగారు స్త్రీగా పడ్డ బాధలు అలాంటి అనివార్య వాదాన్ని ఇచ్చాయి. జాగ్రత్తగా చదివితే పోల్చుకోగలం. వాటిని బట్టి స్త్రీ వాదం అనేక అంశాలను స్వీకరించి విశ్లేషించుకోవచ్చు. సిద్ధాంతం కన్నా అప్పుడే జీవితంలో భాగంగా స్త్రీ వాదం బలపడుతుందని నా విశ్వాసం.
ఈ పుస్తకంలో కమ్యూనిస్టు జీవితం తాలూకు సాహచర్యం గురించి స్త్రీ భూమికగా చెప్పిన అంశాలు ముఖ్యమైనవి. ముఖ్యంగా సమ సమాజం ఆదర్శంగా ఎంచుకున్న కమ్యూనిస్టులు తమ పోరాటాల పురోగతికి స్త్రీలు చేసిన అసామాన్య త్యాగాలు, తమతో సమానంగా సహచర కార్యాచరణ ప్రత్యేకంగా ఈ పుస్తకం అవగాహనలోకి తెస్తుంది. అలాగే స్వాతంత్ర్యానికి పూర్వం మొదల్కె ఆ తరువాత దశాబ్దాలలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్తగా కమ్యూనిస్టు కుటుంబాలు ఏర్పడటం, ఆ క్రమంలో వారి ఇంటి నుంచి స్త్రీలకు లభించిన స్వేచ్ఛా సమానత్వాలు కూడా ఈ పుస్తకం గమనింపులోకి తెస్తుంది. అలాగే అగ్రకులాలే అయినప్పటికీ ఎంతో ఆదర్శంగా భావించిన కులాంతర వివాహాల వల్ల అదనంగా ఒత్తిడికి గురైంది మహిళలే అన్న అంశం కూడా గ్రహిస్తాం. కమ్యూనిస్టుల ఆదర్శాల కారణంగా ఇక్కడ కాళికాంబ కమ్మ కుటుంబం నుంచి వచ్చి బ్రాహ్మణుల అబ్బాయిని పెళ్ళాడుతుంది. అట్లా ఆదర్శ జీవనంలో ఆమె భాగస్వామ్యం విలువైన అంశాలను ఈ పుస్తకం ప్రస్తావనకు తెస్తుంది. మొదట తండ్రి, తర్వాత భర్తల రాజకీయ కార్యాచరణ నుంచి ప్రారంభమై కాంగ్రెస్ రాజకీయాల్లో తానూ భాగం అవుతుంది. భర్త

రేపటి సంచికలో

# ప్రకృతి ఒడిలో కొండ బడి






వెళ్ళిపోయారు. వెంకటేష్ ఒక్కడే పిల్లల్లో కలిసిపోయితనకి తెలిసిన, ఎప్పుడో విన్న పిల్లల పాటలు గుర్తుచేసుకుని ఆటలాడిస్తూ పిల్లలకి బడంటే ఇష్టమయ్యేలా చెయ్యడంలో ఏప్రయత్నాన్నీ వదలలేదు. విజేతూడా తనకి తోచిన సలహాలిస్తూ వెంకటేష్ కి సపోర్ట్ చేసింది. కానీ ఇదొక పెద్ద సవాలుగానే ఉంది. ఈ విషయంలో రమణ ఆకుల స్పందించి మిత్రులు అజయ్ కుమార్ గారిని అడగ్గానే తమ టీం నించి టీచర్ వాలంటీర్స్ని కొండ బడికి పంపించారట. ఆ వాలంటీర్స్ కొద్దిరోజులు అక్కడే ఉండి పిల్లలకి ఎన్నో పాటలు, ఆటలతో రీడిన చదువుని పరిచయం చేశారు. అలాగే వెంకటేష్కి యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ మెథడ్స్ నేర్పించారు. చురుకైన, తెలివైన వెంకటేష్ వాటిని ఇట్టేపట్టేసి తన ఆలోచనని రీడా జోడించి పిల్లలకి చదువు చెప్పడం మొదలెట్టాడు. దీంతో ఓ పెద్ద సమస్య చిన్నదైపోయింది. అయితే, పిల్లలకి పలకలున్నాయి, ఆట వస్తువులున్నాయి కాని ఆటపాటలతో చదువు నేర్చే సామాగ్రి లేకపోయింది. తయారు చేసుకుందామన్నా కావలసిన ముడిసరుకు లేదు. కావాలని అడగలేదు రీడా వెంకటేష్. కారణాలు అక్కడుండి చూస్తున్న తన తెలుసు. విజేతతో మాట్లాడినప్పుడు ఇది అర్థంచేసుకున్నాను. నాకు అనియత విద్యకి సంబంధించి కొంత పరిజ్ఞానం ఉండడంతో అవసరమైన సామాగ్రి నేను తీసుళ్ళిట కొండబడి పిల్లలకి నావంతుగా అందించి నేనూ భాగస్వామిని కావాలని నిర్ణయించుకున్నాను. అనుకున్నదే తడవుగా ఛార్టులు, ఫ్లొన్లు, స్కెచ్ పెన్నులు, అక్షరాలు పదాలు, అంలెతో రీడిన బిల్డింగ్ బ్లాక్స్, ఆడుకునే బంతులు, లూడో, వైకుంఠపాళీ వంటి వాటితోపాటు నోట్ బుక్స్, బొమ్మలు చిన్న చిన్న వాక్యాలతో ఉండి భాషకి, రీడింగ్కి ఉపయోగపడే బేసిక్ కథల పుస్తకాలు తీసుళ్ళాటను. వీటితోపాటు వీడియో స్టోరీస్, ఆడియో పాటలు రీడా తీసుళ్ళాటను. నా ల్యాప్టాప్లో అవి చూపిస్తూ ఆ ఆదివాసీ పిల్లల్లో పిల్లనైపోయి నేనూ ర్తింతలు కొట్టాను. పాటలకి అందరం కలిసి నృత్యాలు చేశాము. 'బర్రె కొమ్ముల మీద పిట్టగూడు' లాంటి కథల్ని ఆశ్చర్యంగా చూస్తూ పడీపడీ నవ్వుకున్నాం. నవ్వులాగాక దానిమీద చర్చలు రీడా చేశాం. ఎన్ని విషయాలు చెప్పారో పిల్లలు. అప్పుడు నేనూ విద్యార్థినైపోయా!
వెంకటేష్తో రీర్చుని టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారీ గురించి కొన్ని ఐడియాలిచ్చాను. పిల్లల భాగస్వామ్యంతో రీడా తయారు చేసే కొన్ని విధానాల్ని వివరించాను. ఏదైనా అవసరమైతే ఎప్పుడైనా ఫోన్ చెయ్యొచ్చని చెప్తూ ఎప్పటికప్పుడు విద్యాప్రక్రియని మెరుగుపరుచుకోడానికి నేనూ వెంటుంటానని భరోసా ఇచ్చాను. పిల్లల చురుకుదనం చూశాక, నేర్చుకోడంలో వాళ్ళ వేగం గమనించాక వెంకటేష్కి తోడు తనలాంటి ఇంకొకరైనా ఉంటేనే పిల్లల్లో చదువుపై ఆసక్తిని నిలిపి ఉంచడం సాధ్యమౌతుందని, లేకపోతే పిల్లలు కొత్తదనం లేక చదువుపై అనాసక్తికి గురయ్యే అవకాశం లేకపోలేదనిపించింది. ఇదే విషయాన్ని విజేతతోనూ, రమణతోను రీడా పంచుకుంటూ వెంటనే ఇంకొకర్ని రీడా నియమించడం అవసరమని చెప్పాను. ఇది బడ్జెట్తో రీడుకున్న విషయం కదా చూడాలి ఏమి జరుగుతుందో.
చ్లాట్లు, రేపర్ బొమ్మలు: పిల్లలదగ్గరికి వెళ్తున్నామంటే పుస్తకాలు, బొమ్మలు, ఆటసామాగ్రేనా అసలు చ్లాట్లు, బిస్కెట్లు లేకుండా ఎలా వెళ్తాం! నాలుగు రకాల చ్లాట్లు, నాలుగు రకాల బిస్కెట్ కార్టన్లు తీసుళ్ళాటను. వాటిలోంచి ఒక పెద్ద ప్యాట్టలోంచి చ్లాట్లని పళ్ళెంలో పోసి గోడవారగా వరసగా రీర్చున్న పిల్లలకి అందించా. ఒక్కొక్కరు గుప్పెడు తీసుకోవాలని నా కోరిక. కానీ వాళ్ళు ఒక్కొక్కటే తీసుకుంటున్నారు. అయ్యో అనుకుని ఇంకా తీసుకోమంటే ఇంకోటి మాత్రమే తీసుకున్నారు. ఇది క్రమశిక్షణా? ఏమో!
సరే, వాళ్ళతోపాటు రీర్చుని నేనూ ఒకటి తీసుకుని చ్లాట్ నోట్లో వేసుకుని అలవాటుగా రేపర్తో బుట్టబొమ్మని చేసి చూపించా. కొంచెం మొహమాటంగా, ఎక్కువ ఆసక్తిగా చూశారు. ఐదేళ్ళ శ్రీనివాసరెడ్డికి మరింత ఆసక్తి. ఒక్క క్షణం అలాగేచూసి గబుక్కున లేచొచ్చి నా చేతిలోంచి బొమ్మని తీసుకుని అటుతిప్పి ఇటుతిప్పి చూస్తుంటే మెల్లగా సోమిరెడ్డి రీడా దగ్గరికి జరిగాడు. 'మీయాడా చేస్తారా' అనేసరికి చేతిలో రేపర్లు పట్టుకుని దగ్గరికి చేరిపోయారు. రీర్చుని, నించుని, ఒంగొని చూస్తున్న పిల్లలకి స్టెప్ బై స్టెప్ చూపిస్తూ చ్లాట్ బుట్టబొమ్మని, చ్లాట్ దొరబాబునీ తయారు చేస్తూ వారితో చేయించా. దాంతోపాటే వాళ్ళకి చిన్నగా కొలతలూ చెప్పా. ఇంమ్ముంది నవ్వులు, ర్తింతలతో ఇంకోటి మరోటి అనుకుంటూ చ్లాట్లు కడుపులోకి రేపర్ బొమ్మలు తడిక గోడమీదకి చేరుతుంటే ఎంత ఆనందంగా అనిపించిందో. వీళ్ళతోపాటు వంటచేస్తూ, ర్టేకేకర్స్గా కూడా ఉన్న కొములమ్మ, దివ్యభారతిలు రీడా వాళ్ళు చేస్తున్న పనులు వదిలేసి రేపర్ బొమ్మలు చేయడంలో చేరిపోయారు. 'అన్నీ ఇప్పుడే తినేస్తారా, పళ్ళు పుచ్చిపోతాయ్. మళ్ళీ తర్వాత తిందురుగాని' అని వెంకటేష్ అనగానే మిగిలిన చ్లాట్లని కవర్ లో వేసేసి దాచేసింది వాళ్ళల్లో కొంచెం పెద్దదైన లక్ష్మి. ఒక గంటసేపు పిల్లలంతా ఒకరితో ఒకరు పోటీ పడ్తూ, ఒకరు చేస్తుంటే ఒకరు ఆసక్తిగా చూస్తూ, అందంగా రాలేదని చిన్నబుచ్చుకుంటూ, నైపుణ్యంతో చేసిన వాళ్ళని మెచ్చుకుంటూ సందడి చేశారు. అంతకంటే ఇంం కావాలి. పిల్లలంతా భోజనాలళ్ళిటనప్పుడు వెంకటేష్తో కొద్దిసేపు వేస్ట్ మెటీరియల్ని ఉపయోగించడం, పిల్లలే సేకరించి వాళ్ళకి నచ్చినవి తయారు చేసేలా ప్రోత్సహించడం గురించి మాట్లాడాను. ఔనంటూ తన ఆలోచనల్నీ జోడించాడు. ఈ సందర్భంలో మళ్ళీ అనిపించింది ఇంకొక టీచర్ అవసరం అని.
ఓపెన్ కిచెన్ – వనభోజనం: చిన్నప్పుడు ప్రతి కార్తీకమాసంలో కనీసం ఒక ఆదివారం నాడు వనభోజనాలకి వెళ్ళడం కోసం అమ్మమ్మగారింటికి ఎప్పుడువెళ్తామా అని ఎదురు చూసేవాళ్ళం. 30, 40 మంది ఎడ్లబళ్ళు కట్టుకుని పొలాల్లోకి పోవడం, కాలవగట్ల మీద పరుగులు, తోటలో మామిడి చెట్లెక్కడం, పంపరపనస కాయల తొక్కల్ని జాగ్రత్తగా రెండు డొప్పలుగా ఒలిచి వాటిని టోపీల్లా పెట్టుకోడం, బోర్లకింద జలకాలాటలు, ఉసిరి చెట్టుకింద వంటలు, బంతిభోజనాలు%ో% ఇదంతా గతం. ఆ జ్ఞాపకాలన్నీ ఉప్పెనలా వచ్చిపడ్డాయి కొండబడి సందర్శనలో. చుట్టూ ఎత్తుగా పెరిగిన టేకు, మద్ది, అడవి మామిడి, ఉసిరి, తాని, ఇందుగు, మారేడు ఇంకా ఏవో పేర్లు తెలియని అడవి చెట్లు. మధ్యలో చదును చేసిన కాస్త స్థలంలో కొండబడి. ఒక పక్కగా ఖాళీస్థలంలో బండరాళ్ళతో పొయ్యిలు పెట్టి కట్టెలతో వంట, వాగులోంచి నీళ్ళు తెచ్చుకుని వంటకి వాడుకోడం, తాగడానికి మాత్రం ఫిల్టర్ నీళ్ళు. కొములమ్మ, దివ్యలకి పిల్లలూ సాయం చేస్తారు వంటలో. ఆరోజు సొరకాయ ముక్కలు వేసి చేసిన దబ్బకాయ పప్పు. ఆ కమ్మని రుచి నాలుకకి మొదటిసారి తెలిసిందేమో, మెదడుకి చేరవేసినది అక్కడ నిక్షిప్తమైపోయి ఇప్పుడు రీడా నోట్లో నీళ్ళూరుతున్నాయి. సాయంత్రం స్నాక్గా వేపిన పల్లీలు, పుట్నాలు, అటుకుల్లో ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు కారం

రేపటి సంచికలో

# కోవిడ్ వ్యాక్సిన్ తర్వాత శరీరం పనిచేయడం లేదు

## కోవిడ్ వ్యాక్సిన్పై మహిళ కేసు నమోదు



**న్యూఢిల్లీ, మే 15( జనం సాక్షి) :**
ఆస్ట్రాజెనాకా వ్యాక్సిన్పై మరో మహిళ దావా వేసింది. క్లినికల్ ట్రయల్స్ సమయంలో ఇచ్చిన వ్యాక్సిన్ తనను పూర్తిగా వికలాంగురాలిగా మార్చిందని మహిళ చెప్పింది. ఇప్పుడు ఆమె శరీరం మునపటిలా పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. సంస్థ వైద్యం అందించడం లేదని ఆరోపించింది. విశేషమేమిటంటే బ్రిటన్లో ఇప్పటికే 50 మందికి పైగా ఆస్ట్రాజెనెకాపై దావా వేశారు. 42 ఏళ్ల బ్రే డ్రెస్సెన్ అమెరికాలో ఆస్ట్రాజెనెకా కోవిడ్ వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్లో పాల్గొన్నారు. 2020 లో విచారణలో పాల్గొన్న తర్వాత.. అతను తీవ్రమైన నరాల సమస్యలను ఎదుర్కొంటున్నట్లు పేర్కొంది. ఈ బ్రిటిష్ వ్యాక్సిన్ను అమెరికాలో పరీక్షించారు. కానీ ఉపయోగం కోసం ఆమోదించబడలేదు. పరిశోధన ఫలితంగా తగిలిన గాయాల చికిత్సకు కంపెనీ చెల్లిస్తుందని వాగ్దానం చేసిన కంపెనీతో తాను ఒప్పందం కుదుర్చుకున్నానని డ్రెస్సెన్ పేర్కొన్నారు. నవంబర్ 2020లో వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత.. ఆమె తన శరీరమంతా ముడతలు పడటం ప్రారంభించిందని మహిళ చెప్పింది. దీని తరువాత కూడా అస్ట్రాజెనెకా తన చికిత్స కోసం చేసిన ఖర్చులను చెల్లించలేదు. పెరిఫెరల్ న్యూరోపతితో బాధపడుతున్న తర్వాత తాను పని చేయలేకపోతున్నానని ఆమె వార్తాపత్రికతో చెప్పింది. "నేను వ్యాక్సిన్ కారణంగా నా ఉద్యోగాన్ని కోల్పోయాను. ఇప్పటికీ వైకల్యంతో ఉన్నాను" అని డ్రెస్సెన్ చెప్పారు. 'వారంలో ఏడు రోజులూ రోజుకు 24 గంటలూ తల నుంచి కాలి వరకు నా శరీరమంతా సూదులు గుచ్చినట్లు అనిపిస్తుంది' అని ఆమె చెప్పింది. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత తాను చాలాసార్లు ఆసుపత్రిలో చేరానని, దాని వల్ల బిల్లు వేల డాలర్లకు చేరుకుందని ఆమె చెప్పింది. మానసిక క్షోభ, ఆదాయ నష్టం, రవాణా, న్యాయపరమైన రుసుములను క్లెయిమ్ చేస్తోంది. మహిళ వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలు, ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు.

# భారత్కి ప్రధాని మోడీ నాయకత్వం అవసరం

## వక్ఫ్ బోర్డు చైర్మన్ సంచలన వ్యాఖ్యలు



**ఉత్తరాఖండ్,మే 15( జనం సాక్షి) :**
ప్రధాని నరేంద్రమోడీని ఉద్దేశించి ఉత్తరాఖండ్ వక్ఫ్ బోర్డు చీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం యుద్ధం అంచున ఉన్న ఈ తరుణంలో భారత్కి ప్రధాని మోడీ బలమైన నాయకత్వం అవసరమని బుధవారం అన్నారు. "ప్రపంచమంతా యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. వివిధ దేశాల్లో గందరగోళ పరిస్థితు లు ఉన్నాయి. ఇలాంటి సమయంలో భారత్కి మోడీ వంటి బలమైన నాయకత్వం అవసరం. ఆయన మూడోసారి అధికారంలోకి రావాలి. ఈ తరుణంలో నాయకత్వం బలహీనమైన వారి చేతిలోకి వెళ్తే దేశం నష్టపోతుంది" అని వక్ఫ్ బోర్డు చైర్మన్ షాదాబ్ షామ్స్ అన్నారు. సోమవారం హరిద్వార్లోని పిరాన్ కలియార్లో సాబీర్ సాహెబ్ దర్గా వద్ద ముస్లిం కమ్యూనిటీ సభ్యులతో కలిసి ప్రధాని మోడీ కోసం షాదబ్ చాదర్ సమర్పించారు. భారత అభివృద్ధి చెందేందుకు వరసగా మూడోసారి ఆయన అధికారంలోకి రావాలని ప్రార్థించినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ హయాంలో అభివృద్ధి ప్రయోజనాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరాయని ఆయన అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చివరి వ్యక్తికి కూడా చేరుతున్నాయని, మరుగుదొడ్డి, సొంత ఇళ్ల వంటి కలలు నెరవేరుతున్నాయని చెప్పారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని షాదాబ్ అన్నారు. విపక్షాలు ఆరోపిస్తున్నట్లుగా ప్రధాని మోదీ నాయకత్వంలో ముస్లింలకు గానీ, భారత రాజ్యాంగానికి గానీ ప్రమాదం లేదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు. రాజ్యాంగానికి కానీ, ముస్లింలకు కానీ ఎలాంటి ముప్పు లేదని, కొందరు రాజకీయ నాయకుల దుకాణం మాత్రమే ప్రమాదంలో పడిందని, దేశ ప్రజల్ని, ముస్లింలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

# కాంగ్రెస్ పార్టీ ఓటు వేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

## బీసీ ఫెడరేషన్ కులాల ఇన్చార్జి వజ్రోజు రవీంద్ర చారి



**మహేశ్వరం, మే 15( జనం సాక్షి) :**
పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మహేశ్వరం నియోజకవర్గం బీసీ ఫెడరేషన్ కులాల ఇన్చార్జి వజ్రోజు రవీంద్ర చారి తెలియజేశారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేటలో రవీంద్ర చారి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయం ఖాయమని అన్నారు. అధినేత్రి సోనియా గాంధీకి కృతజ్ఞతగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి ఓటు వేసినట్టు తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ఇండియా ప్రభుత్వము వస్తేనే తమకు మేలుకు జరుగుతుందని ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినట్లు తెలియజేశారు . బిజెపి, బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను అనేక ప్రలోభాలకు గురిచేసిన మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు వాటిని లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్న ఓటర్లు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని మహేశ్వరం నియోజకవర్గం బీసీ ఫెడరేషన్ కులాల ఇంచార్జ్ వజ్రోజు రవీంద్ర చారి దీమ వ్యక్తం చేశారు

# పులివర్తి నానిపై దాడి కేసులో ముమ్మర దర్యాప్తు

- అనుమానితులను అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు
- పోలీసుల వైఖరికి నిరసనగా నాని భార్య సుధ ఆందోళన



**తిరుపతి, మే 15( జనం సాక్షి) :**
పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై జరిగిన హత్యాయత్నం కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆరుగురు అనుమానితులను రామచంద్రాపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని తిరుపతికి తరలించి రహస్యంగా విచారిస్తున్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న జడ్పీటీసీ సభ్యురాలి భర్త భానుప్రకాష్రెడ్డి, నడవలూరు సర్పంచ్ గణపతిరెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. నానిపై దాడిలో సుమారు 15 మంది పాల్గన్నట్లు సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించారు. నిందితులను గంటలో అదుపులోకి తీసుకుంటామని జిల్లా ఎస్పీ ప్రకటించారు. ఇప్పటి వరకు వారిని అదుపులోకి తీసుకోక పోవడంపై టిడిపి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పోలీసుల వైఖరిని నిరసిస్తూ పులివర్తి నాని భార్య సుధ ఆందోళనకు దిగారు. 24 గంటలు గడుస్తున్నా నిందితులను పట్టుకోలే దంటూ తిరుచానూరు పీఎస్ వద్ద ఆమె నిరసన చేపట్టారు. నాల్గో తేదీ వరకు ఓపిక పట్టాలని తమకు సలహా ఇస్తున్నారని అన్నారు. తమ ప్రాణాలు ఎలా రక్షించుకోవాలో తమకు తెలుసనని... పోలీసులకే చంద్రగిరిలో రక్షణ లేదని అన్నారు. సాక్ష్యాధారాలు ఇచ్చినా నానిపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయలేకపోయిన పోలీసులు ప్రివెంటివ్ అరెస్టు పేరుతో తమ వారిని అరెస్టు చేశారని సుధారెడ్డి వాపోయారు. వారి అరెస్టును నిరసిస్తూ తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. తమ వారిని విడిచిపెట్టాల్సిందేనంటూ డిమాండ్ చేశారు. ఈ ధర్నా వద్ద మీడియాతో మాట్లాడిన ఆమె పోలీసులుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
' మమ్మల్ని మేం ఎలా రక్షించుకోవాలో మాకు తెలుసు. పోలీసులపై దాడి చేసినా పట్టించుకోవడం లేదు. నాల్గో తేదీ వరకు ఏం చేయలేమని గులాంగిరి చేస్తామని ఎస్పీ చెబుతున్నారు. నాల్గో తేదీ తర్వాత చెవిరెడ్డి పని పడతానని చెబుతున్నారు. నాల్గో తేదీ తర్వాత మీరు ఏమైనా చేసుకోండి ముందు మా వాళ్లపై జరుగుతున్న దాడులను ఆపండని సుధారెడ్డి ఫైర్ అయ్యారు. ఒక సెకన్ లేట్ అయినా, సెక్యూరిటీ ధరణి లేకపోయినా నాని ప్రాణాలతో దక్కేవాళ్లు కాదు. చిన్న పిల్లాడిని కాపాడినట్టు నానిని కాపాడారు. 'నాల్గో తేదీ వరకు ఎస్పీకి బయమంటా ఎవర్నీ టచ్ చేయలేడంటా నాల్గో తేదీ తర్వాత చెవిరెడ్డిని కొడతాడంతా అప్పటి వరకు మేం కామ్గా ఉండాలని చెబుతున్నారు. చెవిరెడ్డిని కొడతావో చంపుకుంటావో నీ ఇష్టం కానీ మాకు మాత్రం న్యాయం కావాలి. ఆధారాలు ఇచ్చాం. అరెస్టు చెయ్. దాడి చేసిన వారి వీడియో ఫుటేజ్ ఇస్తే ఒక్కడ్ని కూడా అరెస్టు చేయలేదన్నారు. అన్ని ఆధారాలు ఇచ్చినా వారిని అరెస్టు చేయకపోతే ఇక ప్రజాస్వామ్యం ఎందుకు. ఎస్పీని కూడా రేపు కొడతారు. మేం వచ్చి కాపాడుకుంటాం. భయం అంటున్నారు. మీకు మీ ఫ్యామిలీకి ఆపద ఉంది అని చెబితే మేం కాపాడుకుంటాం.' అని సుధారెడ్డి పోలీసులపై విమర్శలు చేశారు.

# బీఆర్ఎస్ కార్యకర్తల పోరాటం వృధా కాదు

- కాసాని గెలుపు కోసం పార్టీ శ్రేణులు అలుపెరగకుండా శ్రమించారు
- పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, మే 15 (జనం సాక్షి) :**
పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం అవిశ్రాంతంగా కృషి చేశాయని, తప్పకుండా వారి కష్టానికి తగిన ఫలితం లభించి కాసాని అఖండ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు సోమవారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను అభినదించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకున్న నియోజకవర్గ ఓటర్లతో పాటు బిఆర్ఎస్ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన స్వల్ప కాలంలోనే పార్లమెంటు ఎన్నికలు వచ్చినప్పటికీ తనకు అఖండ మెజార్టీ అందించటమే కాకుండా చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు తామే అభ్యర్థిలా భావించి అలుపెరగకుండా శ్రమించారని గాంధీ పేర్కొన్నారు. రాజకీయ పరంగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నా నిజమైన నిఖార్సయిన గులాబీ శ్రేణులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రజా క్షేత్రంలో నిలబడి నిర్విరామంగా కృషి చేసారన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లటంలో, ఓటర్లను చైతన్య పరచటంలో పార్టీ కృషి స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే వివరించారు. కార్యకర్తలే ఎప్పటికయినా పార్టీకి బలమని, బలగమని గులాబీ సైనికులు ఈ ఎన్నికల ద్వారా మరోసారి నిరూపించారని ఈ సందర్భంగా నియోజకవర్గ, డివిజన్, కాలనీ, బూత్ స్థాయి నేతలు, మహిళా కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు ఎన్నికలలోనూ ఇదే స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిన్న మధుసూదన్ రెడ్డి, మామిడాల రాజయ్య, ఖాసీం, లియాకత్, బాబు మియా, సలీం రాజయ్య, మియన్ పటేల్, బాబు మియా, కాజా, అజిముల్లా ఖాన్, షేక్ ఇమ్రాన్, మహమ్మద్, అరవింద్ ఠాకూర్, షేక్ సలీమ్, నవాబ్, స్నేహ, రహ్మత్ సేన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో ఏన్డీయే కూటమిదే అధికారం

## కార్యకర్తల కృషి మరువలేనిది:పురంధేశ్వరి

**విజయవాడ,మే 15( జనం సాక్షి) :**
ఎపిలో ఎన్డిఎ కూటమి అధికారంలోకి రాబోతోందని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అందరి సమిష్టి కృషితో ఇటు ఏపీలో అటు దేశంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం ఖాయమని దగ్గుబాటి పురంధేశ్వరి ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలే పార్టీకి ప్రధాన బలమని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో భాగంగా ఈ మేరకు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ఆధారిత పార్టీ అని పురంధేశ్వరి ఈ సందర్భంగా అన్నారు.
పార్టీ అభివృద్ధి చెందడం లో కార్యకర్తల పాత్ర ఎంతో ఉందని, ఈ నేపథ్యంలో వారి సేవలను ప్రశంసిస్తున్నట్లు చెప్పారు. అంతేకాదు ప్రధానంగా ఇటీవల ఎన్నికల సమయంలో కార్యకర్తలు పార్టీకి అందించిన సేవలు మరువలేనివని పురంధేశ్వరి అన్నారు. పార్టీ ప్రచారంతో మొదలుకుని ప్రతి విభాగంలో కూడా కార్యకర్తలు ఎంతో సేవ చేశారని, వీరు లేకుండా పార్టీ లేనే లేదని అన్నారు.



## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు

**ఖమ్మం బ్యూరో, ఖమ్మం రూరల్ మే 15 (జనంసాక్షి ):**
స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను సందర్శించి, భద్రతను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను పరిశీలించి, విధుల్లో ఉన్న సాయుధ బలగాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద ఏర్పాటుచేసిన లైట్లు 24 గంటలు ఆన్ లో ఉంచాలన్నారు. స్ట్రాంగ్ రూం సిసి కెమెరాల వ్యూ కోసం ఏర్పాటుచేసిన ఎల్ఇడి తెరలను పరిశీలించి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్ట్రాంగ్ రూం ల పరిశీలనకు ఎంట్రీ పాస్ ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లకు అనుమతించాలని ఆయన తెలిపారు. కౌంటింగ్ రూం ల ఏర్పాటు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం అప్రమత్తంగా వుంటూ, భద్రతా చర్యలు చేపట్టాలని రిటర్నింగ్ అధికారి అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాదరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.

# మాట్లాడుకుందాం రండి..!

### నాలుగురోజుల పాటు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

### ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పొంగులేటి సరికొత్త పంథా



ఖమ్మం బ్యూరో,మే15(జనంసాక్షి)
మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా పాలేరు నియోజకవర్గ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామాలో పర్యటించనున్నారు. తొలి విడతలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి, 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి మండలాల్లో ఆయన పర్యటన సాగనుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజల వద్దకే పాలన అందిస్తామని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ బాధితులు తిరగాల్సిన అవసరం లేదని చెబుతూ వస్తోంది. ఇదే తరహాలో మంత్రి పొంగులేటి సైతం తనను ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపించిన పాలేరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి ప్రజల వద్దకు వెళ్లేలా నిర్ణయం తీసుకున్నారు. నేరుగా కలిసి.. వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకుని వీలైతే అక్కడికక్కడే పరిష్కారం చూపేలా ప్రణాళికరూపొందించుకున్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలు ఉండగా ఒక్కో మండలంలో ముప్పైకి పైగా గ్రామాలున్నాయి. కాగా వాటిలో తొలి విడతలో ప్రతి మండలంలో 15 నుంచి 18 గ్రామాల్లో పర్యటించనున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సైతం స్థానిక ప్రజలతో కలిసి చేసేలా కసరత్తు జరుగుతోంది. ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాల పాటు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఆ సమావేశంలోనే బాధితుల నుంచి వినతులను స్వీకరించి, సత్వర పరిష్కారం చూపే ప్రయత్నం చేయనున్నారు.

## 2024-25 బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా సంక్షేమ అధికారి రామ్ గోపాల్ రెడ్డి

**ఖమ్మం అర్బన్, మే15 (జనంసాక్షి):**
సాహసాన్ని ప్రదర్శించి ఆపదలో ఉన్న బాలబాలికలను రక్షించిన బాలలు మరియు స్వచ్ఛంద సంస్థలకు 2024-25 సంవత్సరానికి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కె . రామ్ గోపాల్ రెడ్డి (మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఖమ్మం) ఒక ప్రకటనలో తెలిపారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన వారికి, ఆటలు, కళలు, సాహిత్యం, సామజిక సేవ, తదితర అంశాలో అవార్డులను అందజేయబడుతుందని తెలిపారు 5 ఏళ్ళు ఆపైబడి 18 ఏళ్ల లోపు అర్హులైన బాలబాలికలు, స్వచ్ఛంద సంస్థలు ఆన్ లైన్లో https://awards.gov.in అనే వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని , 31 జులై 2024 లోపు దరఖాస్తులు చేసుకొనగాలరని, ఇట్టి వెబ్ సైట్ నందు దరఖాస్తును సమర్పించిన వారు, ఒక కాపీని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం , రెండవ అంతస్తు, రూమ్ నెం: ఎస్ 32, (కొత్త కలెక్టరేట్) నందు సమర్పించగలరని జిల్లా సంక్షేమ అధికారి రామ్ గోపాల్ రెడ్డి తెలిపారు.

# పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి




**నల్లగొండ బ్యూరో, మే15,(జనం సాక్షి):**
వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని,పట్టబధ్రుల శాసనమండలి ఉప ఎన్నిక జిల్లా సాధారణ పరిశీలకులు రాహుల్ బోజ్జ అన్నారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎం ఎల్ సి ఉప ఎన్నికలో పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు.
అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సులభంగా తీసుకోవద్దని, తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలను పాటించాలని,ఎన్నికల సంఘం జారీచేసిన సూచనలు,నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించి ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని కోరారు.కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు తనను శాసనమండలి పట్ట బద్రుల ఉప ఎన్నికకు పరిశీలకులుగా నల్గొండ జిల్లాకు నియమించడం జరిగిందని,ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు తాను ఎన్నికలను పరిశీలిస్తానని,ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఇతర విషయాలకు సంబంధించి తనని సంప్రదించాలనుకునేవారు 9866377107 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.నామినేషన్లను మొదలుకొని ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇతర ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికలకు సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఒకే విధంగా ఉంటుందని,పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనల పరిధి దాటకుండా ఎం సి సి అమల్లో ఉంటుందని చెప్పారు.అభ్యర్థులు వారి ప్రచారంలో కులం,మతం,ఎదుటి వ్యక్తులను దూషించడం,ప్రార్థనా స్థలాలలో ప్రచారం వంటివి చేయకూడదని,ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని,ముందస్తు అనుమతి లేకుండా ఇతరుల ఇండ్ల గోడలపై రాతలు రాయటం, హోర్డింగులు ఏర్పాటు చేయడం వంటివి చేయవద్దని,ర్యాలీలు ఇతర వాటికి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని,ప్రజలకు సాధారణ జీవన పరిస్థితులకు ఆటంకం కలిగించవద్దని, ఎవరిని భయపెట్టకూడదని, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఇచ్చే రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి,వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు పార్లమెంటు ఎన్నికల ప్రచార సైలెన్స్ పీరియడ్ పూర్తయినందున పూర్తిస్థాయిలో ఎమ్మెల్సీ ప్రచారాన్ని నిర్వహించుకోవచ్చని, ఆయా జిల్లాలలో ప్రచారం నిర్వహించు కుంటే సంబంధిత ఏఆర్వోల ద్వారా అనుమతులు తీసుకోవాలని, నియోజకవర్గం మొత్తానికి సంబంధించి నల్గొండ రిటర్నింగ్ అధికారి ద్వారా తీసుకోవాలని తెలిపారు.అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తిస్తుందని,వారి ప్రసంగాలలో ఎలాంటి రెచ్చగొట్టే సందేశాలు,కులం, మతం,వంటివి లేకుండా చూసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు చేయవలసి వస్తే 1950, 1800425144 నంబర్ల ద్వారా తెలియజేయవచ్చుని ,సి-విజిల్ ద్వారా మద్యం,నగదు వంటివి ఎక్కడైనా పంపిణీ చేస్తున్నట్లయితే ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుకు పరిమితి లేకున్నప్పటికీ తప్పనిసరిగా అభ్యర్థులు లెక్కలను నిర్వహించాలని,ఎన్నికల విధులలో ఉండే ఉద్యోగులకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఉంటుందని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర నల్గొండ ఆర్డీవో రవి, ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## జీవో నెంబర్ 22 ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

### సిపిఐ జిల్లా సభ్యులు గుగులోత్ రామ్ చందర్



**టేకులపల్లి, మే 15 (జనంసాక్షి):**
జీవో నెంబర్ 22 ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి, జిల్లా సభ్యులు గుగులోతు రామచందర్ డిమాండ్ చేశారు. టేకులపల్లి మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమావేశం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలు తక్షణమే జీవో నెంబర్ 22 ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని, సింగరేణి రోడ్ క్లీనింగ్ వర్కర్స్ యూనియన్ కాంట్రాక్ట్ కార్మికులకు మార్కెట్ లో ఉన్న నిత్యవసర వస్తువుల ధరలను పరిగణంలోకి తీసుకొని వేతనాలు వెంటనే పెంచాలని అన్నారు. గత 16 సంవత్సరాల నుంచి వేతనాలను పెంచకపోవడం వల్ల జరిగిన నష్టాన్ని పరిగణలోకి తీసుకొని శాస్త్రీయంగా కనీస వేతనాలను నిర్ణయించాలని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా విడుదల చేసిన నోటిఫికేషన్ లో పొందుపరిచిన వేతనాల ప్రతిపాదన సక్రమంగా లేదని తక్షణమే దానిని ఉపసరించుకొని 2021 జూన్ నెలలో విడుదల చేసిన జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలని, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి రోడ్ క్లీనింగ్ వర్కర్స్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుగులోతు రామారావు, ఉపాధ్యక్షుడిగా భూక్యా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా వాసం భద్రయ్య, సహాయ కార్యదర్శిగా అజ్మీరా రాంబాబు, కోశాధికారిగా గుగులోతు బుజ్జి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల వైస్ ప్రెసిడెంట్ అయిత శ్రీరాములు, ఈసం నరేష్, లకావత్ శివ, వాసం నరేందర్, బానోత్ బాలు, ఈసం ప్రభాకర్, రాంబాబు,ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు దేవరకొండకు రానున్న తీన్మార్ మల్లన్న

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాక సమావేశానికి తీన్మార్ మల్లన్న రాక

### ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహం, కార్యాచరణపై చర్చించి, దిశానిర్దేశం



**దేవరకొండ మే 15 జనంసాక్షి :**
దేవరకొండ పట్టణంలోనీ పి పి ఆర్ కన్వెన్షన్ హాల్ నందు రేపు అనగా గురువారం ఉదయం 11:00 గంటలకు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సమావేశానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ముఖ్య అతిధులుగా విచ్చేయుచున్నారని బాలు నాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహం, కార్యాచరణపై చర్చించి, దిశానిర్దేశం చేయనున్నారు.అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాల ముఖ్యనాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు, అధిక సంఖ్యలోపాల్గొని ఇట్టి సమావేశాన్ని విజయవంతం చేయలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు

### మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను పకడ్బందీగా అమలు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక తో కలసి వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఎన్నిక ఉన్నందున జిల్లాలోని ప్రతి డివిజన్ లో ఎక్కడ కూడా ఎంసీసీ ఉల్లంఘన జరుగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, ఎన్నికల నిర్వహణకు సిబ్బందిని సమకూర్చాలని సూచించారు. ఎఫ్ఎస్టి బృందాలు నిఘా పెంచాలని,అదే విధంగా 71 పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు పరిశీలన చేయాలని సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై నేడు ఏర్పాటు చేసే సమావేశానికి నోడల్ అధికారులు హాజరు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ అప్పారావు, ఆర్డిఓలు వేణుమాధవ్, శ్రీనివాస్, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల రెమ్యూనరేషన్ లో తేడాలను సరిచేయాలి

### చంద్రకంటి శశిధర్, జిల్లా అధ్యక్షుడు, టీఎస్ సీపీఎస్ ఈయూ..

**ఖమ్మంటౌన్,మే15(జనంసాక్షి)**
ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు రాష్ట్ర వ్యాప్తంగా ఏకరూప పారితోషికం చెల్లించాలని ఎన్నికల ప్రధానాధికారి ఇచ్చిన ఆదేశాలను ఖమ్మం జిల్లా ఎన్నికల అధికారులు పాటిస్తూ ఒకే విధంగా రెమ్యూనరేషన్ చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని టిఎస్ సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ూూూ% పేరుతో రెమ్యూనరేషన్ లో తేడాలు తగదంటూ.. ఎన్నికల విధులలో ప్రధాన పాత్ర %ూూ, ూూూ% లతో పాటు %ూూూ% లది కూడా అని అన్నారు.పీవో చెక్ లిస్ట్ చదివితే సామాగ్రిని చెక్ చేయడంతో మొదలుపెట్టి..పోలింగ్ కేంద్రం వద్దకు సామాన్లు రవాణా చేయడంలో సహకరిస్తూ..పోలింగ్ కేంద్రానికి వెళ్లిన తర్వాత 17 ఏ రిజిస్టర్ మెయింటైన్ చేయడంలో మరియు పోల్ స్లిప్స్ లు రాసి అందించడంలో ప్రధాన పాత్ర వహించేది ఓపిఓ అని అన్నారు.మార్కుడ్ లిస్టుకు, 17%ూ% కు మరియు కంట్రోల్ యూనిట్ లో ఓట్లు ఎలాంటి తేడాలు రాకుండా చూసుకుంటూ ఒక పోలింగ్ స్టేషన్ కు గుండెకాయ మరియు మెదడు లాగా పని చేసేది ఓపివోలేనని అన్నారుఎలక్షన్ విధులలో ఇంతటి ప్రధాన భూమికను పోషిస్తున్న ఓపిఓలకు ఇచ్చే రెమ్యూనరేషన్ విషయంలో ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నదన్నారు. అందరికీ సమానమైన పనులే అయినప్పుడు రెమ్యూనరేషన్ తక్కువగా ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించాంపోలింగ్ నిర్వహణలో పాల్గొన్న ప్రతి పోలింగ్ ఆఫీసర్ కు ఒకే విధమైన రెమ్యూనరేషన్ చెల్లించాలని జిల్లా ఎన్నికల అధికారులకు ఆయన విజ్ఞప్తి చేసారు.

## ఇంటర్ అడ్మిషన్లకు ఆహ్వానం



**పెన్ పహాడ్ మే 15 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి పదవతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గుంజ ప్రమీల తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ, సిఈసి,ఎంఈసి గ్రూపుల్లో ప్రతి గ్రూప్ లొ 40 సీట్లు ఉన్నాయని పదవతరగతి ఉత్తీర్ణులైన బాల, బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు ఈ విధంగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు మీ మొబైల్ లోనే,మీసేవ, ఆన్లైన్ సెంటర్ లొ,నేరుగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఫీజు లేదని అన్నారు. తేదీ ఈ నెల 10 నుండి 31వరకు ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
వెబ్సైటు:www.tsmodelschools.com.
వివరాలకు : 91330 33320 సంప్రదించాలని కోరారు..

## వికసించిన మే పుష్పం..

**నేరేడుచర్ల (జనంసాక్షి):**
ప్రతీ ఏటా మే నెలలో ప్రకృతి ప్రియులను అలరించే మే పుష్పం వికసించి కనివిందు చేసింది.నేరేడుచర్ల మున్సిపాల్టీ లో నిమ్మ గడ్డ సుబ్బారావు ఇంటి వద్ద వికసించిన ఈ పుష్పం చూపరులను ఆకర్షిస్తోంది. ఫుట్ బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీ అనే ఈ అరుదైన జాతి పువ్వును భారతదేశంలో మే పుష్పం అని పిలుస్తారు.ఎండలు విపరీతంగా ఉన్నప్పుడు అంటే ఏప్రిల్, మే నెలల్లో పూస్తుంది కనుకనే దీనిని మే పుష్పంగా పిలుస్తారు. ఏడాదిలో ఒక్కసారే వికసించే ఈ పుష్పం అందరినీ ఆకట్టుకుంటుంది. మే నెల రాగానే ఈ పుష్పం కోసం అనేక మంది ప్రకృతిని ఆస్వాదించే వారు ఆసక్తిగా ఎదురు చూస్తారు. ఇకపోతే ఈ పుష్పం చూడ్డానికి ఎర్రని బంతిలా, ఆకట్టుకొనేలా ఉంటుంది. ఈ పుష్పాన్ని ప్రకృతి ప్రేమికులు తమ కెమెరాలలో బంధించి సోషల్ మీడియా లో వైరల్ గా మారుస్తున్నారు.ఇక ఈ పుష్పాన్ని చూస్తుంటే కరోనా వైరస్ గుర్తొస్తుందని, అచ్చు గుద్దినట్లు కరోనా ఆకృతిలోనే ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.



# కోరం పుల్లయ్యకు ఘన నివాళులర్పించిన ప్రముఖులు

### ఎమ్మెల్యే కనకయ్య తండ్రి దశదిన కర్మలకు హాజరైన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు - జనసంద్రముగా మారిన కోయగూడెం

**టేకులపల్లి, మే 15 (జనం సాక్షి):**
ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య అనారోగ్యంతో వారి స్వగ్రామం కోయగూడెంలో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కోయగూడెంలో బుధవారం జరిగిన దశదినకర్మలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు వివిధ రాజకీయ పార్టీల జిల్లా నాయకులు భారీగా తరలివచ్చి కోరం పుల్లయ్యకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. టేకులపల్లి మండలం తో పాటు ఇల్లందు నియోజకవర్గ నలుమూలల నుండి దశదినకర్మలకు హాజరు కావడంతో కోయగూడెం గ్రామం జనసముద్రముగా మారిపోయింది. కొత్తగూడెం ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, ఊకే అబ్బయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి కృష్ణారెడ్డి,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సతీమణి రేగ సుధారాణి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, పీసీసీ సభ్యులు నాగ సీతారాములు, కోనేరు సత్యనారాయణ (చిన్ని), సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు మడత రమా వెంకట్ గౌడ్, గోనెల జనార్ధన్( గాంధీ), మల్లి బాబు యాదవ్, మచ్చ శ్రీనివాస్ రావు యాదవ్,మూల మధుకర్ రెడ్డి, ఇల్లందు నియోజకవర్గంలో ని జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, టేకులపల్లి మండల స్థానిక నాయకులు, బంధు వర్గం పాల్గొని నివాళులర్పించారు.






# మళ్లీ నష్టాల్లోకి..

## మూడు రోజుల వరుస లాభాలకు విరామం..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో అమ్మకాల ఒత్తిడి, విదేశీ మదుపరుల విక్రయాలు సూచీలను పడేశాయి. దీంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ 22,200 వద్ద ముగిసింది.సెన్సెక్స్ ఉదయం 73,200.23 (క్రితం ముగింపు 73,104.61) పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 72,822.66 - 73,301.47 మధ్య కదలాడింది. చివరికి 117.58 పాయింట్ల నష్టంతో 72,987.03 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 17.30 పాయింట్లు నష్టంతో 22,200.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.50గా ఉంది.సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభపడగా.. ఏషియన్ పెయింట్స్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ, సన్ ఫార్మా షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 82.46 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఆసియా మార్కెట్లలో టోక్యో లాభపడగా.. షాంఘై మార్కెట్లు నష్టపోయాయి. హాంకాంగ్, దక్షిణ కొరియా మార్కెట్లకు ఇవాళ సెలవు.కాగా అంతకుముందు అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య దేశీయ స్టాక్ సూచీలు బుధవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9:22 గంటల సమయంలో సెన్సెక్స్ 97 పాయింట్లు పుంజుకొని 73,202 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 45 పాయింట్లు ఎగబాకి 22,262 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.49 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, ఎస్‌బీఐ, పవర్‌గ్రిడ్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎం అండ్ ఎం, ఏషియన్ పెయింట్స్, సన్ ఫార్మా, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు లాభాల్లో ట్రేడవుతున్నాయి. అమెరికా సూచీలు మంగళవారం లాభాల్లో స్థిరపడ్డాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.4,066 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.3,528 కోట్ల వాటాలను కొనుగోలు చేశారు.



# స్పామ్ కాల్స్‌కు చెక్

## త్వరలో కొత్త మార్గదర్శకాలు



కాంటాక్ట్‌లో లేని నంబర్ నుంచి కాల్ లిఫ్ట్ చేయగానే.. లోన్ కావాలా? క్రెడిట్ కార్డ్ కావాలా అని అడుగుతుంటారు. ఒక్కోరోజు ఈ తరహా కాల్స్ పదుల సంఖ్యలో వస్తుంటాయి.ఏదైనా పనిలో ఉన్నప్పుడు ఇలాంటి కాల్స్ వస్తే చిరాకు, కోపం వచ్చేస్తుంటుంది. ఈ తరహా కాల్స్‌ను నియంత్రించేందుకు టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ ఇప్పటికే అనేక రకాల చర్యలు తీసుకుంటోంది. తాజాగా వీటికి చెక్ పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. త్వరలో కొత్త మార్గదర్శకాలు జారీ చేయనుంది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్, టెలికాం నియంత్రణ సంస్థ ఇలాంటి కాల్స్ నియంత్రణ కోసం మార్గదర్శకాలు రూపొందించింది. రిజిస్టర్ కానీ మొబైల్ నంబర్లు, అన్‌వాంటెడ్ కాల్స్ నియంత్రణకు ఇందులో పరిష్కారాలను ప్రతిపాదించింది. సాధారణంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, రియల్ ఎస్టేట్ సంస్థల నుంచి అధికంగా వస్తుంటాయి. ఇలాంటి కాల్స్ నుంచి ప్రయోజనం పొందుతున్న కంపెనీలే వీటికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. ట్రాయ్ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే టెలికాం సంస్థలు జరిమానాలూ ఎదుర్కోవాల్సి ఉంటుంది.ఇక టెలికాం కంపెనీలు కాల్స్‌ను గుర్తించడానికి వీలుగా వాటి ఐడెంటిటీని వెల్లడించాల్సి ఉంటుంది. ఇందుకు మూడు వేర్వేరు సిరీస్‌లను తీసుకురానున్నారు. మార్కెటింగ్ కాల్స్‌కు 140, సర్వీస్ కాల్స్ కోసం 160, ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కమ్యూనికేషన్ కోసం 111 ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. టెలికాం ఆపరేటర్లు ప్రతీ కాలర్ పేరు, సెక్టార్‌తో సహా బహిర్గతం చేయాల్సి ఉంటుంది. దీంతో వినియోగదారులు వారికి వచ్చే కాల్స్‌ను తిరస్కరించాలా? వద్దా? అని వారే నిర్ణయించుకోవచ్చు. వినియోగదారుల వ్యవహారాల శాఖ టెలికాం సంస్థలతో గత వారంలో చర్చలు జరిపిన తర్వాత ఈ మార్గదర్శకాలు రూపొందించిందని సమాచారం.



## ఎఫ్‌డీ రేట్లు పెంచిన ఎస్‌బీఐ..

**ఢిల్లీ:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచింది.రూ.2 కోట్లలోపు రిటైల్ డిపాజిట్లపైనా, అలాగే, రూ.2 కోట్ల పైబడిన బల్క్ డిపాజిట్లపైనా వడ్డీ రేట్లను సవరించింది. కొత్త వడ్డీ రేట్లు మే 15 నుంచి అమల్లోకి వచ్చినట్లు ఎస్‌బీఐ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.రూ.2 కోట్లలోపు రిటైల్ డిపాజిట్లపై ఎస్‌బీఐ గరిష్ఠంగా 75 బేసిస్ పాయింట్ల మేర ఎస్‌బీఐ వడ్డీని పెంచింది. 46 రోజుల నుంచి 179 రోజుల ఎఫ్‌డీపై గతంలో 4.75 శాతం వడ్డీకి బదులు ఇకపై 5.50 శాతం చెల్లించనుంది. సీనియర్ సిటిజన్లకు 5.25 శాతంగా ఉన్న ఈ వడ్డీని శాతానికి పెంచింది. 211 రోజుల నుంచి ఏడాదిలోపు ఎఫ్‌డీలపై ప్రస్తుతం ఉన్న వడ్డీని 6 నుంచి 6.25 శాతానికి పెంచింది. సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 6.75 శాతం వడ్డీ లభించనుంది. ఇక 7 రోజుల నుంచి 45 రోజుల బల్క్ డిపాజిట్లపై వడ్డీని 25 బేసిస్ పాయింట్ల మేర ఎస్‌బీఐ పెంచింది. ప్రస్తుతం ఈ ఎఫ్‌డీలపై 5 శాతం వడ్డీ అందిస్తుండగా.. ఇకపై 5.25 శాతం చొప్పున వడ్డీ ఇవ్వనుంది. 46 రోజుల నుంచి 179 రోజుల ఎఫ్‌డీపై 50 బేసిస్ పాయింట్లు పెంచి 5.75 శాతం నుంచి 6.25 శాతానికి వడ్డీ పెంచింది. ఇదే కాలానికి సీనియర్ సిటిజన్లకు 6.75 శాతం వడ్డీ లభిస్తుంది.

## ఐపీఓలోకి గో డిజిట్




**ముంబయి:** ఆన్‌లైన్ వేదికగా బీమా ఉత్పత్తుల ను విక్రయించే 'గో డిజిట్ ఇన్సూరెన్స్ లిమిటె డ్' ఐపీఓ బుధవారం ప్రారంభమైంది. మే 17 వరకు మదుపర్లు షేర్ల కోసం బిడ్లు దాఖలు చేయొచ్చు. షేరు ధరల శ్రేణి రూ.258-272. గరిష్ఠ ధర వద్ద రూ.2,615 కోట్లు సమీకరించేందుకు కంపెనీ సిద్ధమైంది. రిటైల్ మదుపర్లు రూ.14,960తో కనీసం 55 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపీఓలో గో డిజిట్ రూ.1,125 కోట్లు విలువ చేసే కొత్త షేర్లను జారీ చేస్తోంది. మరో రూ.1,490 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచుతోంది. క్లెయింల సర్దుబాటు, మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఈ నిధులను వినియోగించనున్నట్లు కంపె నీ తెలిపింది. ఈ కంపెనీలో గో డిజిట్ ఇన్ఫోవర్క్స్ సర్వీసెస్‌కు 83.3 శాతం వాటాలున్నాయి. ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లి, ఆయన సతీమణి అనుష్క శర్మకు ఇందులో పెట్టుబడులు ఉన్నాయి. ఈ ఐపీఓలో వారు తమ వాటాలేమీ విక్రయించడం లేదు. ఈ ఐపీఓలో అర్హతగల సంస్థాగత మదుపర్లకు 75 శాతం, సంస్థాగతేతర మదుపర్లకు 15 శాతం, రిటైల్ మదుపర్లకు 10 శాతం వాటాలను రిజర్వ్ చేశారు.గో డిజిట్ వాహన, ఆరోగ్య, ప్రయాణ, ఆస్తి, మెరైన్ సహా వివిధ రకాల బీమా ఉత్పత్తులను విక్రయిస్తుంది. భారత్‌లో ఏర్పాటైన తొలి జీవిత బీమాయేతర కంపెనీ ఇది. 2022 ఆగస్టులో ఈ కంపెనీ ఐపీఓకు దరఖాస్తు చేసుకుంది. కానీ, ఉద్యోగుల 'స్టాక్ అప్రియేషన్ రైట్స్ స్కీమ్'లో కొన్ని నిబంధనల అమలు కారణంగా అప్పుడు పట్టాలెక్కలేదు. ఐసీఐసీఐ సెక్యూరిటీస్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ, యాక్సిస్ క్యాపిటల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఈ ఐపీఓకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.40 | ₹ 5.42 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹66,750 (22 క్యారెట్లు) | ₹72,820 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹66,900 (22 క్యారెట్లు) | ₹72,980 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్


₹90,700

## పీఎస్‌బీల లాభం పైపైకి...

**ఢిల్లీ:** దేశంలోని 12 ప్రభుత్వ రంగ బ్యాంకులన్నీ (పీఎస్‌బీ) కలిపి గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో రూ.1,41,203 కోట్ల నికరలాభాన్ని ఆర్జించాయి. 2022-23 నికర లాభం రూ.1,04,649 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం 35% అధికం.గత ఆర్థిక సంవత్సరంలో పీఎస్‌బీలు నమోదు చేసిన మొత్తం లాభంలో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) వాటానే 40 శాతానికి పైగా ఉండటం విశేషం. ఎస్‌బీఐ నికర లాభం 2022-23 నాటి రూ.50,232 కోట్ల నుంచి 22% వృద్ధితో రూ.61,077 కోట్లకు చేరింది. 2023-24కు వస్తే 12 పీఎస్‌బీల్లో పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ నికర లాభం మాత్రమే 55% క్షీణించింది. 2022-23లో ఈ బ్యాంక్ లాభం రూ.1,313 కోట్లు కాగా, 2023-24లో రూ.595 కోట్ల లాభాన్నే ఆర్జించింది.రూ.10,000 కోట్ల కంటే అధికంగా నికర లాభాలు నమోదు చేసిన బ్యాంకుల్లో బ్యాంక్‌ఆఫ్‌బరోడా (రూ.17,788 కోట్లు), కెనరా బ్యాంక్ (రూ.14,554 కోట్లు) ఉన్నాయి.2017-18లో రూ.85,390 కోట్ల నష్టాలను నమోదు చేసిన పీఎస్‌బీలు, 2023-24కు రికార్డు స్థాయి లాభాలను ఆర్జించడం విశేషం.

# సొంతవైద్యం వద్దు

## వైద్యుల సలహా తీసుకోవడమే మేలు



**జనంసాక్షి:** ఏ సమాచారం కావాలన్నా ఒక్క క్లిక్‌తో తెలిసిపోతున్న కాలమిది. ఇంటర్నెట్ తెచ్చిన విప్లవాత్మక మార్పిది. వాస్తవానికి దీనివల్ల మానవాళికి ఎంత లబ్ధి జరిగిందో చెప్పాల్సిన అవసరం లేదు.కానీ, అధిక సమాచారం వల్ల కొన్ని రంగాల్లో దుష్పరిణామాలూ తలెత్తాయి. అందులో వైద్యారోగ్యం ఒకటి. ఇక్కడి నుంచి పుట్టుకొ చ్చిందే ఇడియట్ సిండ్రోమ్ ఇంతకీ ఏంటిది? ఎలాంటి పరిణామాలుంటాయి? ఎలా బయటపడొచ్చో చూ ద్దాం.. ఆరోగ్యంపై ఆందోళనతో అనవసరంగా పదే పదే ఆన్‌లైన్‌లో శోధించడాన్నే ఇడియట్ సిండ్రోమ్‌గా చెప్పొచ్చు. 'ఇంటర్నెట్ డెరైవ్డ్ ఇన్ఫర్మేషన్ అబ్‌స్ట్రక్షన్ ట్రీట్మెంట్' సిండ్రోమ్‌నే వైద్య పరిభాషలో సైబర్‌కాం డ్రియా అని కూడా అంటారు. చాలామంది ఈ మధ్య తమకున్న లక్షణాల ఆధారంగా ఆన్‌లైన్‌లో సెర్చ్ చేసి జబ్బు ఏంటో నిర్ధరించుకుంటున్నారు. వైద్యుడిని సంప్ర దించకుండానే చికిత్స చేసుకుంటున్నారు. ఇంటర్నెట్‌లో వివిధ రకాల వ్యాధులు, అనారోగ్య సమస్యలకు సంబంధించిన సమాచారానికి కొదవే లేదు. అయితే, వీటిలో తప్పుడు సమాచారమూ ఉంటుంది. కొన్నిసార్లు పూర్తి వివరాలు అందుబాటులో ఉండవు. ఇడియట్ సిండ్రోమ్‌తో బాధపడేవారు వాటిపై ఆధారపడి తప్పుడు నిర్ణయానికి వచ్చే ప్రమాదం ఉంది. ఒక్కోసారి వారికి లేని సమస్యకు చికిత్స చేసుకోవచ్చు. లేదా నిజంగా ఆం దోళన చెందాల్సిన వ్యాధి ఉన్నా గుర్తించ లేకపోవచ్చు.

**ఇడియట్ సిండ్రోమ్ లక్షణాలు..**

ఈ సిండ్రోమ్‌తో బాధ పడేవారు తీవ్ర ఆందోళనలో ఉంటారు. చిన్నపాటి లక్షణాలకే తీవ్రమైన అనారోగ్యం ఉన్నట్లు ఆందోళన చెందడం. వైద్య సమాచారం కోసం గంటలతరబడి అనవసరంగా ఆన్‌లైన్‌లో శోధించడం. ఆన్‌లైన్‌లో లభించిన సమాచారం ఆధారంగా దిగులు చెందడం. ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తున్నప్పుడు చెమటలు పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం. ఇప్పటికే ఉన్న అనారోగ్య సమస్యలకు సంబంధించి విపరీత నిర్ణయాలు తీసుకోవడం. వైద్యులు ఇచ్చే సమాచారాన్ని విశ్వసించకపోవడం. ఎలాంటి ప్రభావం ఉంటుంది పూర్తిగా ఆన్‌లైన్ సెర్చ్‌పై ఆధారపడితే జబ్బును తప్పుగా నిర్ధరించే ప్రమాదం ఉంది. ఫలితంగా ఒక వ్యాధికి మరో చికిత్స తీసుకుంటే మొదటికే మోసం వస్తుంది. పరిస్థితి మరింత దిగజారిపోవచ్చు. ఉన్న వ్యాధి మరింత ముదిరి ప్రాణానికే ముప్పు రావొచ్చు. పైగా పదే పదే ఇంటర్నెట్‌లో సెర్చ్ చేస్తూ తీవ్ర ఆందోళనకు గురై మానసికంగానూ దెబ్బతినొచ్చు. ఆన్‌లైన్‌లో సాధారణంగా అందరిలో కనిపించే లక్షణాలకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంటుంది. అవి ఉన్నంతమాత్రాన కచ్చితంగా అదే జబ్బని నిర్ధరించాల్సిన అవసరం లేదు.

**ఎలా బయటపడాలి..**

చిన్నపాటి లక్షణాలున్నంత మాత్రాన కొంతమంది వారికి వారే ఏదో పెద్ద అనారోగ్యం ఉన్నట్లు కుంగిపోతుంటారు. ఇది మరింత ఆందోళన, మానసిక సమస్యలకు దారితీస్తుంది. ఈనేపథ్యంలో వైద్యులు ధ్రువీకరించకుండా ఎవరూ ఎలాంటి నిర్ణయానికి రావొద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమని తాము తక్కువ చేసుకోవద్దు. ఆందోళన నుంచి బయటకు రావడానికి కొన్ని రిలాక్సేషన్ టెక్నిక్‌లను పాటించొచ్చు. దీర్ఘశ్వాస, ధ్యానం, కండరాలను వదులు చేసే వ్యాయామాల వంటి వాటిని ప్రయత్నించొచ్చు.ఇంటర్నెట్‌లో ఉన్న సమాచారమంతా నిజం కాదనే వాస్తవాన్ని గుర్తించాలి. పైగా ఒక అనారోగ్య సమస్యను మీకు మీరే నిర్ధరించుకునే నిపుణులు కాదనే స్పృహలో ఉండాలి. ఆ దిశగా వచ్చే అన్ని ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉండాలి.ఒకవేళ ఎంత ప్రయత్నించినా ఆందోళన నుంచి బయ టకు రాకపోతే వెంటనే వైద్యుణ్ని సంప్ర దించాలి. టెక్నాలజీ మెరుగవుతున్నకొద్దీ ఇడియట్ సిండ్రోమ్ మరింత విస్తరిస్తోంది. అనారోగ్య సమస్యలపై అవగాహన ఉండడం మంచిదే అయినప్పటికీ.. ఇంటర్నె ట్‌లోని సమాచారం ఆధారంగా నిర్ణయాలకు రావడం మాత్రం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. అందుకే నిజంగానే మీకు ఆరోగ్య సమస్య ఉందా? లేక ఇంటర్నెట్‌లో సమాచారం ఆధారంగా ఆందోళన చెందుతున్నారా? గుర్తించాలి. ఏదైనా ఒక నిర్ణయానికి రావడానికి ముందు వైద్యులను సంప్రదించడం మేలు.



## కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు మాతృవియోగం




**ఢిల్లీ:** కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా తల్లి మాధవి రాజే సింధియా తుది శ్వాస విడిచారు. ఈ మేరకు ఆసుపత్రి వర్గాలు ప్రకటన విడుదల చేశాయి. నిమోనియాతో బాధపడుతోన్న ఆమె.. కొద్దిరోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఆమె అంత్యక్రియలు జరుగుతాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.నేపాల్ రాజకుటుంబానికి చెందిన మాధవి రాజే,మహారాజా మాధవరావు సింధియా- ఎవను వివాహం చేసుకున్నారు. 2001 లో విమాన ప్రమాదంలో ఆయన మరణిం చారు. మాధవి రాజే ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు సరైన వి ద్య, వైద్యం అందించాలనే సంకల్పంతో 24 సేవా ట్రస్టులను నెల కొల్పి సేవ చేశారు.

## ఓ వైపు కార్చిచ్చు... మరోవైపు ఎన్నికల విధులు

### అగ్నిమాపక సిబ్బందికి ఎన్నికల విధులకు ఉపయోగించడంపై ఆగ్రహం



**జనంసాక్షి:** సార్వత్రిక ఎన్నికల వేళ ఉత్తరాఖండ్ ప్రభుత్వం తీరుపై భారత సర్వోన్నత న్యాయస్థానం మరోసారి మండిపడింది. భారీ స్థాయిలో చెలరేగుతున్న అటవీ మంటలను అరికట్టే ప్రయత్నాలపై అసహనం వ్యక్తంచేసింది.అవసరమైన నిధులు సమకూర్చకపోవడంతోపాటు అటవీ అగ్నిమాపక సిబ్బందినీ ఎన్నికల విధుల్లో ఎందుకు నియమించారంటూ ప్రశ్నించింది.'మంటలు చెలరేగుతున్న వేళ.. ఎన్నికల విధుల్లో అటవీ అగ్నిమాపక సిబ్బందిని ఎందుకు నియమించారు' అని సుప్రీం ధర్మాసనం ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీనికి రాష్ట్ర అధికారులు బదులిస్తూ.. ఎన్నికల విధులు ముగిశాయని (ఏప్రిల్ 19న), వారికి తదుపరి పోలింగ్ బాధ్యతలు అప్పగించొద్దని ముఖ్య కార్యదర్శి కూడా ఆదేశించారని వివరణ ఇచ్చారు. ఇది చాలా విచారకరమని.. సాకులు మాత్రమే చెబుతున్నారంటూ అధికారుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది.భారీ స్థాయిలో కార్చిచ్చు ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ.. అవసరమైన అగ్నిమాపక సిబ్బందిని నియమించుకోవడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. నియా మక ప్రక్రియ కొనసాగుతోందని, కార్చిచ్చులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందలేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది విన్నవించారు. వాదనలు విన్న ధర్మాసనం.. మే 17న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ధర్మాసనం ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఈక్రమంలో కేంద్ర ప్రభుత్వం తీరునూ న్యాయస్థానం తప్పుపట్టింది. ఉత్తరాఖండ్ అడవుల్లో భారీ సంఖ్యలో కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నాయని.. దాదాపు 40శాతం అటవీ మంటల్లో చిక్కుకుందని పేర్కొంటూ సుప్రీంలో పిటిషన్ దాఖలైంది. వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పిటిషన్‌దారులు అందులో పేర్కొన్నారు. వీటిపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీ, జస్టిస్ సందీప్‌మెహతాలతో కూడిన ధర్మాసనం నేడు మరోసారి విచారించింది.



## 14 నెలల క్రితమే సరిచేసి ఉంటే.. 14 మంది బలైయ్యేవారు కాదు

**ముంబయి(జనంసాక్షి):** ఘాట్‌కోపర్ వద్ద హోర్డింగ్ కూలి 14 మంది మృతి చెందగా, మరికొందరికి గాయాలైన ఘటనలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.ఈ బిల్‌బోర్డు యజమాని భవేశ్ భిండే అత్యాశ కూడా ఈ ప్రమాదానికి కారణంగా నిలిచింది. 40చీ40 ఉండాల్సిన ఈ ఇనుప హోర్డింగ్‌ను ఏకంగా 120చీ120 సైజులో చేయించారు. ఇది లిమ్కాబుక్ ఆఫ్ రికార్డు ఎక్కే సైజని ఓ ఆంగ్లపత్రిక పేర్కొంది. ప్రమాదానికి గురైన ఈ హోర్డింగ్‌కు అసలు అనుమతే లేవని అధికారులు చెబుతున్నారు. దానిని ఏర్పాటుచేసేందుకు కొన్ని చెట్లను కూడా నరికినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అయితే ఆ స్థలం రైల్వే శాఖది కావడంతో దానికి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ నుంచి అనుమతి తెచ్చుకొన్నట్లు 'ఇగో మీడియా' చెబుతోంది. దీనికి బీఎంసీ 14 నెలల క్రితమే తొలి నోటీసు జారీ చేసింది.ప్రస్తుతం భవేశ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. వాస్తవానికి అతడికి కేసులు కొత్తేమీ కాదు. 2009లో ములుంద్ నుంచి ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా ఎన్నికల బరిలో నిలిచాడు. ఆ సమయంలో 23 కేసులు తనపై ఉన్నట్లు అతడు ప్రమాణపత్రంలో పేర్కొన్నాడు. వీటిల్లో బీఎంసీ చట్ట ఉల్లంఘన, చెక్ బౌన్స్ కేసులు ఉన్నాయి. ఇక గతేడాది జనవరిలో అతడిపై రేప్ కేసు కూడా నమోదైంది.అతడు హోర్డింగ్‌లు, బ్యానర్లు ఏర్పాటుచేసేందుకు రైల్వేలు, ముంబయి కార్పొరేషన్ నుంచి పలు కాంట్రాక్టులు సంపాదించినట్లు తెలుస్తోంది. కొన్నేళ్లుగా ఇదే వ్యాపారంలో ఉన్న అతడు క్రమంగా చట్టాలను ఉల్లంఘించడం మొదలుపెట్టాడు. వృక్షాలకు విషం పెట్టడం, నరికివేయడం వంటి కేసుల్లో అతడు, ఇగో మీడియా సంస్థ ఉద్యోగులు ఉన్నారు. ఇక కూలిన హోర్డింగ్ కింద నుజ్జునుజ్జయిన కార్లలో ఇంకా కొంతమంది చిక్కుకొని ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

**ఎనిమిదేళ్ల క్రితమే పుస్తకంలో ప్రస్తావించిన రచయిత**

ముంబయిలో ఇటీవల ఓ భారీ బిల్‌బోర్డ్ బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులకు అది కుప్పకూలి పక్కనే ఉన్న పెట్రోల్ బంక్‌పై పడింది.ఈ దుర్ఘటనలో 14 మంది మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. మహానగరంలో ప్రమాదాలకు కారణమవుతున్న ఇలాంటి హోర్డింగ్‌లపై ఎనిమిదేళ్ల క్రితమే ప్రముఖ రచయిత అమితవ్ ఘోష్ హెచ్చరించడం గమనార్హం.ముంబయిలో తుపాను లాంటి పరిస్థితులు తలెత్తితే ఇలాంటి బిల్‌బోర్డ్‌లు ఎలా ప్రాణాంతకంగా మారతాయో ఘోష్ వివరించారు.

## ఇరాన్‌తో డీల్‌పై సంకుచిత దృష్టి సరికాదు

పోర్టును విస్తృత కోణంలో చూస్తే సరైనదే అని వెల్లడించింది. చాలా కాలం నుంచి పోర్టుపై పనిచేస్తున్నాం. కానీ, ఎప్పుడూ సుదీర్ఘకాలం ఒప్పందం చేసుకోలేదు. దీనికి ఇరాన్ వైపు సమస్యలు, జాయింట్ వెంచర్ భాగస్వామి మార్పులు, నిబంధనలు ఇలా చాల సమస్యలున్నాయి. వాస్తవానికి దీర్ఘకాలిక ఒప్పందంతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. చివరికి ఎట్టకేలకు సమస్యలు పరిష్కరించుకొని డీల్‌పై సంతకాలు చేశాం. ఇది లేకపోతే రేవు నిర్వహణ కష్టమైపోతుంది. అంతిమంగా చాబహార్ వల్ల ఈ ప్రాంతం మొత్తానికి ప్రయోజనం లభిస్తుంది" అని జైశంకర్ వెల్లడించారు.నిన్న అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి వేదాంత్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఒప్పందం అంశాన్ని ప్రస్తావించారు. "చాబహార్ ఓడరేవు నిర్వహణ కోసం భారత్, ఇరాన్ ఒప్పందం చేసుకున్నాయని మాకు తెలిసింది. టెహ్రాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, దేశ విదేశాంగ విధాన లక్ష్యాలపై న్యూఢిల్లీ సొంతంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. అయితే ఇక్కడో విషయం గుర్తుంచుకోవాలి. ఇరాన్‌పై అమెరికా కొన్ని ఆంక్షలు విధించింది. వాటి అమలు కొనసాగుతూనే ఉంటుంది.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
16 మే 2024
తెలంగాణ

# 27న జరగబోయే వరంగల్, ఖమ్మం, నల్లగొండ

# పట్టభద్రుల బైపోల్

## కారు, కమలం, మధ్యలో ఉద్యమకారుడు..



**ఖమ్మం బ్యూరో, మే15, జనంసాక్షి:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు ముగిసిపోవడంతో ఇప్పుడు అందరి దృష్టి మరో ఉపఎన్నికపై పడింది. ఈనెల 27న జరగబోయే వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల బైపోల్‌పై పార్టీలు ఫోకస్ పెంచాయి. ఇంతకాలం ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. బరిలో కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బీఆర్ఎస్ తరఫున ఏనుగుల రాకేశ్‌రెడ్డి పోటీలో ఉండగా స్వతంత్ర అభ్యర్థిగా ఉద్యమకారుడు, నిరుద్యోగుల తరఫున పోరాటాలు నడిపిన అశోక్ సర్ కూడా బరిలో నిలవడంతో ఈపోరు రసవత్తరంగా మారుతోంది. దీంతో ఇక్కడ ఓటు హక్కు వినియోగించుకోనున్న 4.63 లక్షల మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎవరికి పట్టం కట్టబోతున్నారు? అంతిమంగా గెలిచి నిలిచేదెవరు? అనేది ఉత్కంఠగా మారింది. నామినేషన్ల ఉపసంహరణకు నిన్నటితో గడువు ముగిసింది. మొత్తం 11 మంది అభ్యర్థులు విత్ డ్రా చేసుకోవడంతో అంతిమంగా 52 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ప్రధాన పార్టీల మధ్యే పోరు జరిగే అవకాశాలున్నాయనే టాక్ వినిపిస్తోంది.

**తీన్మార్' దూకుడు..**

గతంలో రెండుసార్లు ఇదే స్థానం నుంచి ఎమ్మెల్సీగా పోటీకి దిగిన తీన్మాన్ మల్లన్నపై కాంగ్రెస్ అధిష్టానం విశ్వాసం ఉంచింది. అధిష్టానం తనకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నాటి నుంచే మల్లన్న ఈ సెగ్మెంట్‌లో తనదైన రీతిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. తన ఆస్తులను ప్రభుత్వానికే ధారాదత్తం చేస్తున్నట్లు చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీసింది. 2021 మార్చిలో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన మల్లన్న 1.49 లక్షల ఓట్లు సాధించి స్వల్ప ఓట్ల తేడాతో రెండో స్థానంలో నిలిచారు. అయితే గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం, ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత పక్షాన నిలవడం, తన మాటతీరు వల్ల మల్లన్న గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింతగా చేరువ కాగలిగారు. ఈసారి కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉండటం, నిరుద్యోగులు, యువత తనకు అండగా నిలుస్తారనే ధీమాతో గెలుపై మల్లన్న విశ్వాసంతో ఉన్నారు. గతంలో ఎలాగైతే నిరుద్యోగుల తరఫున పోరాటం చేశానో తాను గెలిచాక కూడా నిరుద్యోగుల గొంతుకగా ఉంటానని చెబుతూ యువతను మరింతగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు ఈ మూడు జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే అధికంగా ఉండటంతో ఈసారి మల్లన్న గెలుపు రేస్‌లో ముందు వరుసలో ఉన్నారనే టాక్ వినిపిస్తోంది.

**కారు, కమలం, మధ్యలో ఉద్యమకారుడు...**

సిట్టింగ్ స్థానం కావడంతో ఎలాగైనా గెలిచి తమ పట్టు నిలుపుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తుండగా ఈ స్థానం నుంచి గెలిచి బోణీ కొట్టాలని బీజేపీ అధిష్టానం పావులు కదుపుతోంది. మరోవైపు విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతున్న ఉద్యమకారుడు, 'అశోక అకాడమీ' చైర్మన్ అశోక్ సర్ సైతం బరిలో ఉండటంతో పోటీ రసవత్తరంగా మారనుంది. అశోక్ సర్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలతోపాటు రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 46, టెట్, మెగా డీఎస్సీ, గురుకులాలలో అన్ని పోస్టుల భర్తీ, నోటిఫికేషన్ల విషయంలో నిరాహార దీక్ష చేసి చర్చగా మారారు. ఈ క్రమంలో తన శిష్యులు, మిత్రుల ద్వారా అశోక్ సర్ సైతం క్యాంపెయినింగ్ ప్రారంభించి ఓటర్ల వద్దకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో టగ్ ఆఫ్ వార్‌గా మారుతున్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికలో గ్రాడ్యుయేట్ ఓటర్ల తీర్పుపై ఉత్కంఠ నెలకొన్నది.

# టీఎస్పీఎస్సీ గ్రూప్-1, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ గ్రాండ్ టెస్ట్ ల నిర్వహణ

**- బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్**



**పెద్దపల్లి,మే 15(జనంసాక్షి) :** కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ లో టీఎస్పీఎస్సీ గ్రూప్-1, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ కు సంబంధించి ప్రిలిమ్స్ గ్రాండ్ టెస్ట్ లు నిర్వహిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా విధానం ఆఫ్ లైన్ పద్ధతిలో నిర్వహించబడుతుందని, ఆసక్తిగల ఉమ్మడి జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లా అభ్యర్థులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ టీఎస్ బీసీ స్టడీ సర్కిల్. సి జి జి. గౌ.ఇన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గ్రూప్-1కు సంబంధించి ఈ నెల 18, 20, 22, 24, 25, 27, 29, 31, జూన్ 1, 3 తేదీల్లో ప్రిలిమ్స్ పరీక్ష కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ నందు,యూపీఎస్సీకి సంబంధించి ఈ నెల 23, 26, 28, 30, జూన్ 2, 4, 6, 8, 10, 12 తేదీల్లో పరీక్షలు హైదరాబాద్ స్టడీ సర్కిల్ లో జరుగుతాయని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి సమాచారం కోసం 040-24071178, 040-27077929 నందు సంప్రదించాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ లోని 16 సర్కిల్ లలో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది

**- పెద్దపల్లి సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం**

**పెద్దపల్లి,మే 15(జనంసాక్షి) :** ఏప్రిల్ 2024 సంబంధించి అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ (సబ్ డివిజన్, డివిజన్, సర్కిల్) పని పూర్తి చేసిన, అన్ని రకాల పనులపై సాధించిన ప్రగతిని దృష్టిలో ఉంచుకొని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ర్యాంకులను ప్రకటించడం జరిగిందని, 16 సర్కిల్ లలో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, ప్రతి ఒక్క సిబ్బంది చిత్తశుద్ధితో కష్టపడి పని చేయడం వల్లనే ఇది సాధ్యమైందని పెద్దపల్లి సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటీ వరుణ్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పెద్దపల్లి సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం పాల్గొన్నారు.కంపెనీలో ఉన్న 16 సర్కిలలో పెద్దపెల్లి జిల్లాకు ప్రథమ ర్యాంకు వచ్చినట్లు, అదే విధంగా అసిస్టెంట్ ఇంజనీర్లలో సైపుద్దీన్ కాట్నపల్లి ప్రథమ ర్యాంకు, సబ్ డివిజన్ విభాగంలో సుల్తానాబాద్ కు రెండవ ర్యాంకు, గోదావరిఖని సబ్ డివిజన్ కు మూడవ ర్యాంకు, డివిజన్లో పెద్దపల్లి డివిజన్ కు రెండవ ర్యాంకు, మంథని డివిజన్ కు మూడవ ర్యాంకు వచ్చినట్లు తెలిపారు.పెద్దపల్లి సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం. మాట్లాడుతూ, ఆపరేషన్ మెయింటెనెన్స్ స్టాఫ్ నుంచి ఫోర్ మెన్ వరకు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్ నుండి డివిజన్ ఇంజనీర్ వరకు, సీనియర్ అకౌంట్ ఆఫీసర్లు, అకౌంట్ ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్ నుంచి అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ వరకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయడం వల్ల పెద్దపల్లి జిల్లా కంపెనీలో ప్రథమ స్థానం సాధించిందని అన్నారు .మే నెలలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు ఉండటం వలన విద్యుత్ వినియోగం పోయిన సంవత్సరం కంటే అదనంగా డిమాండ్ ఉన్నప్పటికీ అవాంతరాలు లేకుండా విద్యుత్ సరఫరా వినియోగదారులకు అందజేస్తున్నామని, దానికోసం అందరూ కష్టపడి పని చేసి అదనపు ట్రాన్స్ఫార్మర్లు కావలసిన చోట పెట్టి లో వోల్టేజ్ ఎక్కడా లేకుండా చూస్తున్నామని అన్నారు. గృహ అవసరాలకు, వాణిజ్యపరంగా కొత్త కనెక్షన్ కావలసినవారు దగ్గర్లో ఉన్న మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, వారికి వెంటనే కరెంట్ కనెక్షన్ ఇస్తామని, వ్యవసాయ బావులకు కూడా కావాల్సిన వారికి యుద్ధ ప్రాతిపదికన కనెక్షన్ అందజేయడం జరుగుతుందని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుదర్శనం తెలిపారు.

# కులనిర్మూలన సిద్ధాంత వైతాళికుడు మారోజు వీరన్న



**ఖమ్మం టౌన, మే 15 (జనంసాక్షి)** కులనిర్మూలన సిద్ధాంత వైతాళికుడు మారోజు వీరన్న అని మాజీ పి.డి.ఎస్.యూ నాయకులు కాకి భాస్కర్, బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పొడకండి రాంబాబులు అన్నారు. ఖమ్మం నగరంలోని ఖానాపురం హవేలీలో లింగనబోయిన లక్ష్మణ్ అధ్యక్షతన పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక కార్యాలయంలో బుధవారం మే 16 మారోజు వీరన్న వర్ధంతి సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీ.డి.ఎస్.యు మాజీ నాయకులు కాకి భాస్కర్ హాజరై మాట్లాడుతూ... మారోజు వీరన్న ఓ సిద్ధాంతకర్త అని అతను ఈ దేశాన్ని విముక్తి చేసే సిద్ధాంతాన్ని రాశాడని అన్నారు. ఆనాడు లెనిన్ రష్యాలో ఏం చేయాలని రాస్తే, మారోజు ఇండియాలో ఏం చేయాలని ఓ పుస్తకాన్ని రాశాడన్నారు. సాంప్రదాయ కమ్యూనిస్టులను చీల్చి చెండాడారన్నారు. ఈ దేశంలో కులం ఉందని ఇది కులవర్గ సమాజమని, మీరు మాత్రం వర్గ సమాజం అనడం వెనక పెద్ద కుట్ర దాగి ఉందని, మీరంతా అగ్రకులాలే, పార్టీలో నిర్ణయాలు చేసే అధికారంలో ఉండబట్టే మీరు పూలే, అంబేద్కర్ లను విస్మరించారన్నారు. అందుకే ఈ దేశంలో విప్లవం విజయవంతం కావడం లేదని ఆ పార్టీలను ప్రజల సమక్షంలో ఎండగట్టాడన్నారు. అంతా మాత్రమే కాదు అణగారిన కులాలను కూడగట్టి సంఘాలను నిర్మించి ఈ రాజ్యంపై తిరుగుబాటు చేయించిన కులనిర్మూలన సిద్ధాంత వైతాళికుడు కామ్రేడ్ మారోజు వీరన్న అని కొనియాడారు. దళిత బహుజన పితామహుడని అంతటి మహనీయుని చంద్రబాబు పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పొడకండి రాంబాబు మాట్లాడుతూ... 1996 ప్రాంతంలోనే సామాజిక తెలంగాణ కోసం గళం విప్పిన వాడు మారోజు వీరన్న అన్నారు. చిన్న రాష్ట్రాల్లోనే అణగారిన కులాలకు అభివృద్ధి జరుగుతుందని చెప్పిన అంబేద్కర్ మాటలను కొనసాగింపుగా సామాజిక తెలంగాణ పేరుతో 3000 సభలు నిర్వహించి సూర్యాపేటలో ఆగస్టు 10, 1997న భారీ బహిరంగసభను నిర్వహించి తెలంగాణ ప్రజల్లో ఉన్న రాష్ట్ర కాంక్షను ఈ సమాజానికి చూపించాడన్నారు. ఈ ప్రభంజనం చూసి తట్టుకోలేక ఆంధ్ర కమ్మ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మారోజును ఇలానే వదిలేస్తే పెద్ద నష్టమే జరుగుతుందని బావించి అత్యంత కిరాతకంగా మారోజుని హత్య చేయడం జరిగినదని ఆరోపించారు. ఆ దుర్మార్గులు మారోజుని భౌతికంగా దూరం చేశారేమో కానీ దళిత బహుజన జాతుల్లో ఏప్పటికి బ్రతికే ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల గుతప్పదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ధారా వెంకయ్య, సేవాలాల్ నాయకులు బానోత్ కిషన్ నాయక్, కంటెస్టింగ్ పార్లమెంట్ అభ్యర్థి ఆంతోని సురేష్ దక్కలి, కొంగర శ్రీను, కుమ్మరి ప్రభాకర్ తదిరులు పాల్గొన్నారు.

# కూలీలతో ముచ్చటించిన గుమ్ముల గంగాధర్



**ఎడపల్లి, మే 15 (జనంసాక్షి) :** ఎడపల్లి మండల కేంద్రంలోని ఉపాధి కూలీలతో బుధవారం గుమ్మాల గంగాధర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన 300 కూలీలు రావటంలేదని, కూలీలకు టెంట్లు లేవని మంచినీరు లేదని ఈ సౌకర్యాలు కల్పించడం లేదని తెలిపారు. పలుగులు ఇతర సదుపాయాలు కల్పించడం లేదని అన్నారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ, రోజురోజుకు ధరలు ఆకాశమంటున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెరగటం లేదన్నారు. రోజువారి కూలీ 600 రూపాయలు కల్పించాలని భార్యాభర్తలు ఉంటే జాబ్ కార్డు కొత్తది ఇవ్వాలని, 210 దినాలు కనిపించాలని కోరారు. రెడ్ మార్క్ తో చాలామందికి పనిలేక ఉపాధి కోల్పోతున్నారని రెడ్ మార్క్ వెంటనే తొలగించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కొలతలు లేకుండా పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.రవి, లక్ష్మణ్, శంకర్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# దేవరకొండ ఈద్గా మరియు మక్కా మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రికులకు ఘనంగా సన్మానం



**దేవరకొండ మే 15 జనంసాక్షి :** ముస్లింల యొక్క పవిత్ర ప్రార్థన స్థలమైన హజ్ యాత్రకు వెళ్తున్న భక్తులకు దేవరకొండ ఈద్గా మరియు మక్కా మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మక్కా మస్జీద్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజిమోద్దీన్ హజ్ యాత్రికులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖస్మి, మాట్లాడుతూ హజ్ యాత్ర అంటే ముస్లింల పుణ్యక్షేత్రమైన మక్కా నగరానికి తీర్థయాత్ర చేయడం అని,ఇస్లాం ఐదు మూలస్థంభాలలో ఐదవదని,ప్రతి ముస్లిం తన జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని అన్నారు.హజ్ కు వెళ్తున్న వారిని కలవడం,వెళ్లి వచ్చిన వారికి స్వాగతమివ్వడం పుణ్యదాయకమని తలుస్తారని అన్నారు.హజ్ యాత్ర గొప్పతనాన్ని వివరించారు. యాత్రలో తీసుకోవాల్సిన నియమ నిబంధనలు, క్రమశిక్షణతో చేయాల్సిన ప్రార్థనల గురించి వివరించారు. ఈద్ అధ్యక్షులు సయ్యద్ అజిమోద్దిన్ మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని,భారతదేశ సౌభ్రాతృత్వాలతో, సుఖ సంతోషాలతో,పాడిపంటలతో,మరింత అభివృద్ధి చెందాలని అల్లా తో ప్రార్థించాలని హజ్ యాత్రకు వెళుతున్న భక్తులను కోరారు. అల్లా ఆశీస్సులతో హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తిచేసుకుని తిరిగి రావాలని దేవరకొండ యావత్తు ముస్లింలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫరూక్ మౌలానా, మజీద్ మౌలానా,పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు, యువకులు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరికి చూపునిచ్చిన పీడీ..!



- ఎన్నికల్లో విధులు నిర్వహించిన మరుసటి రోజే గుండెపోటుతో మృతి
- ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన దుఃఖంలో కూడా సమాజ హితం
- నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు వెలుగులు పంచిన సదానందం సర్
- నేత్రాలను సేకరించిన ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్
- కుటుంబాన్ని అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

గోదావరిఖని, మే 15, (జనం సాక్షి): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోపాలవాడ ప్రాంతంలో నివాసం ఉంటూ, స్థానిక రామకృష్ణాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్(పీడి) గా పని చేస్తున్న గడిగొప్పుల సదానందం(46) మంగళవారం ఛాతీలో నొప్పిగా ఉందని అవస్థ పడుతుండడంతో, వెంటనే మంచిర్యాలలోని ఓ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్న క్రమంలోనే గుండెపోటుతో మృతి చెందారు. ఈనెల 13న జరిగిన ఎన్నికల్లో విధులు నిర్వహించిన సదానందం అర్ధరాత్రి ఇంటికి వచ్చాడు. మరుసటి రోజునే ఇలా అకాల మరణం చెందడంపట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, తోటి ఉద్యోగులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అమెరికాలో ఉంటున్న మృతుని కూతురు, అల్లుడు మధుప్రియ-ముఖేష్ రావడానికి ఆలస్యం అవుతుండడంతో, పార్థీవదేహాన్ని కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కాలేజీలో భద్రపరిచారు. కాగా, ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాలని ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని వారి బంధువు ఇండ్ల ఓదెలు ద్వారా సమాచారం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు వెంటనే స్పందించారు. ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంకు ప్రతినిధి కృష్ణారెడ్డి సహకారంతో కరీంనగర్ లోని ఐ బ్యాంకు టెక్నీషియన్ సతీష్ ద్వారా సదానందం నేత్రాలను బుధవారం సేకరించి, సకాలంలో హైదరాబాద్ లోని ఐ బ్యాంక్ కు తరలించడం జరిగింది. సదానందం నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన భార్య సంధ్య, చిన్న కూతురు బిందు, సోదరుడు చందుతోపాటు బంధువు ఇండ్ల ఓదెలను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శులు భీష్మాచారి, కే.ఎస్.వాసు తదితరులు అభినందించారు. సదానందం అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సింగరేణి అధికారికి వినతి పత్రం..

గోదావరిఖని, మే 15, (జనం సాక్షి):, సింగరేణి ఆర్జీ -1 ఏరియా జీడీకే 2, 2ఏ,5 ఉపరితల గని లో కార్మికుల సమస్యలపై ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్ కి ఆర్జీ-1 ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరిన్ ఆధ్వర్యంలో మెమోరాండం ఇచ్చిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బీఎంస్). శ్రేణులు ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు పిట్ కార్యదర్శి పల్లె శ్రీనివాస్, కేంద్ర కమిటీ సభ్యులు సీ హెచ్. కృష్ణ మోహనరాజు, సహాయ పిట్ కార్యదర్శి నీలం శ్రీనివాస్, మెడ రాంమూర్తి, బేస్ వర్కుషాప్ డెలిగేట్ అడ్ల వెంకటరెడ్డి, మడిపెద్ది నరసింగం, గోగుల రవి, ఆకుల వీరేశం, బండారి శ్రీనివాస్ , నాయకులు పాల్గొన్నారు. దేశాభివృద్ధి కార్మిక శ్రేయస్సు, పరిశ్రమ ప్రగతి బీఎంస్ ధ్యేయమని కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ పోరాడటానికి బీఎంస్ ముందుంటుందని ఆకుల హరిన్ పేర్కొన్నారు.



# బత్తుల భూమయ్య సేవలు సమాజంలో చిరస్మరణీయం



**చొప్పదండి మే 15 (జనంసాక్షి ):** విద్యారంగంలో బత్తుల భూమయ్య సేవలు సమాజంలో చిరస్మరణీయంగా నిలిచి ఉంటాయని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య హైకోర్టు రిటైర్డ్ జడ్జి మానవ హక్కుల సంఘం మాజీ చైర్మన్ గుండా చంద్రయ్య లు అన్నారు .ఈ మేరకు ఎండపల్లి, ధర్మపురి, బుగ్గారం ,వెల్గటూర్ మండలాల విద్యాధికారిగా విధులు నిర్వర్తిస్తూ, ఎన్నికలలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారిగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన బత్తులభూమయ్య కు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ, ఉద్యోగ, ప్రజాస్వామ్య ,స్వచ్ఛంద, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగిగానే కాకుండా ఆయన సమాజంలో సామాజిక సేవారంగంలో అందించిన సేవలకు వెలకట్టలేమని అన్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన చోరువ క్రమశిక్షణ మరువలేనివని ఆయన సేవలను కొనియాడారు. జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం నుండి ఎన్నో అవార్డులను సంపాదించుకున్న బత్తులభూమయ్య సేవలు విద్యారంగంలో సేవారంగంలో అన్ని రంగాలలో చిరకాలం నిలిచి ఉంటాయని కొనియాడారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచారని, లయన్స్ క్లబ్ ,జన విజ్ఞాన వేదిక ,దళిత సంఘాలు ,అంబేద్కర్ సంఘాలు ,పలు సంఘాలలో ఆయన అందించిన సేవలను పలువురు వ్యక్తులు కొనియాడుతూ బత్తుల భూమయ్య చిరస్మరణీయుడని కన్నీటి పర్యంతం అయ్యారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కౌన్సిలర్ ఆల్ ఇండియా కన్ఫర్మేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ అసోసియేషన్ రాష్ట్ర కో కన్వీనర్ కట్టేకోళ్ల శ్రీనివాసరావు,కొత్తూరు మహేష్ ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వెన్న రాజమల్లయ్య, మాల సంఘం జిల్లా అధ్యక్షులు కాడ శంకర్ ,రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య ,సదానందం, తాళ్ల వెంకన్న, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ,లయన్స్ క్లబ్ సభ్యులు, స్వచ్ఛంద సంఘాలు, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి, ఎండపల్లి, ధర్మపురి ,బుగ్గారం మండలాల తాసిల్దారులు, ఎంపీడీవోలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, కుటుంబ సభ్యులు బత్తుల భాగ్యలక్ష్మి, బత్తులరాకేష్, బత్తుల అక్షయ ,తదితరులు పాల్గొన్నారు.

## సచిన్ టెండూల్కర్ సెక్యూరిటీ గార్డు ఆత్మహత్య!



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ సెక్యూరిటీ గార్డు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సచిన్ భద్రతలో ఉన్న స్టేట్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (ఎస్ఆర్పీఎఫ్) జవాన్.. జామ్నర్ పట్టణంలోని తన ఇంటిలో బుధవారం గన్తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు ప్రకాష్ కపాడేగా జామ్నర్ పోలీసులు గుర్తించారు. అతను సెలవుపై స్వగ్రామానికి వెళ్లినట్లు సమాచారం. బుధవారం తెల్లవారుజామున 1.30 గంటల ప్రాంతంలో ప్రకాష్ కపాడే తన సర్వీస్ గన్తో మెడపై కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని జామ్నర్ పోలీస్ ఇన్స్పెక్టర్ కిరణ్ షిండే తెలిపారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం వ్యక్తిగత కారణాల వల్లనే అతడు ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తాలించామని, వీవీఐపీ భద్రత కోసం మోహరించిన సెక్యూరిటీ గార్డు కాబట్టి దర్యాప్తు ముమ్మరంగా చేస్తామని కిరణ్ షిండే చెప్పారు. ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు. కపాడేకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.




## పాకిస్తాన్ క్రికెట్ బోర్డుపై మాజీ చైర్మన్ రమీజ్ రజా అసంతృప్తి

టీ20 వరల్డ్ కప్ 2024కి జట్టును ప్రకటించడంపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మాజీ చైర్మన్ రమీజ్ రజా అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా.. మెగా టోర్నీకి సమయం తక్కువగా ఉంది. ఈ క్రమంలో.. పాకిస్తాన్ జట్టును ఇంకా ప్రకటించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. మంగళవారం బంగ్లాదేశ్ కూడా తన జట్టును ప్రకటించిందని తెలిపారు. కాగా.. పాకిస్తాన్ జట్టు ఐర్లాండ్లో పర్యటిస్తుంది.కాగా.. అనంతరం మే 22న నాలుగు మ్యాచ్ల టీ20 ఇంటర్నేషనల్ సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ క్రమంలో.. రమీజ్ రజా ఇంకా జట్టును ప్రకటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటగాళ్లంతా విచారణలో ఉన్నారని తెలిపారు. రమీజ్ రజా తన యూట్యూబ్ ఛానెల్లో పీసీబీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. టీ20 ప్రపంచకప్కు జట్టును ఇంకా ప్రకటించని ఏకైక జట్టు పాకిస్తాన్ మాత్రమేనని అని పేర్కొన్నారు. 20 జట్లలో 19 జట్లు తమ జట్టులను ప్రకటించాయని.. పాకిస్తాన్ ఎందుకు ప్రకటించలేదో అర్థం కావడం లేదన్నారు.అయితే.. పాకిస్తాన్ జట్టులో కొందరు బౌలర్లు ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోందని రమీజ్ రజా అన్నారు.

## నేను ఆడుంటే ప్లేఆఫ్స్కు వెళ్లేవాళ్లం

ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్లో ఆడుంటే.. ఢిల్లీ ప్లేఆఫ్స్కు చేరేదన్నాడు. తన వల్లే ఢిల్లీ గెలుస్తుందని కాదని, ఇంకాస్త మెరుగైన అవకాశాలు ఉండేవని చెబుతున్నా అన్నాడు. ఐపీఎల్ 2024లో మూడుసార్లు స్లో ఓవర్ రేట్ నమోదు చేసినందుకు పంత్పై ఒక మ్యాచ్ నిషేధం పడింది. దీంతో బెంగళూరుతో జరిగిన మ్యాచ్లో అతడు ఆడలేదు. ఆ మ్యాచ్లో అక్షర్ పటేల్ ఢిల్లీ జట్టుకు సారథ్యం వహించాడు. ఈ మ్యాచ్లో ఢిల్లీ 47 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఐపీఎల్ 17వ సీజన్లో తన చివరి లీగ్ మ్యాచ్లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై ఢిల్లీ క్యాపిటల్స్ గెలిచింది. లక్నోను చిత్తు చేసిన ఢిల్లీ.. 14 పాయింట్లతో ప్రస్తుతం పట్టికలో ఐదో స్థానంలో కొనసాగుతోంది. చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తమ చివరి మ్యాచుల్లో ఘోరంగా ఓడితేనే ఢిల్లీకి ప్లేఆఫ్స్కు చేరేందుకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో లక్నో మ్యాచ్ అనంతరం పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'మా ప్లేఆఫ్స్ అవకాశాలు ఇంకా సజీవంగా ఉన్నాయి. ఒకవేళ బెంగళూరుతో మ్యాచ్లో నేను ఆడుంటే.. నాకౌట్కు చేరేవాళ్లమేమో. అంటే నా వల్లే ఢిల్లీ టీమ్ గెలుస్తుందని కాదు. ఇంకాస్త మెరుగైన అవకాశాలు ఉండేవని అంటున్నా. బెంగళూరు మ్యాచ్లో ఓడిపోవడం మా పరిస్థితిని సంక్లిష్టంగా మార్చింది. ఆ మ్యాచ్లో మా ప్లేయర్స్ అద్భుతంగానే పోరాడారు. కానీ పరాజయం తప్పలేదు. లక్నోను ఓడించి రేసులోకి వచ్చాం. ఇక ఆ దేవుడి చేతుల్లోనే అంతా ఉంది' అని రిషబ్ పంత్ అన్నాడు. కోల్కతా, రాజస్థాన్ ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరగా.. మిగిలిన ఎందు స్థానాల కోసం ఐదు టీమ్స్ పోటీ పడుతున్నాయి.

## నేపాల్ క్రికెటర్ సందీప్ లమిచానే నిర్దోషి

### రేప్ కేసులో నేపాల్ క్రికెటర్కు ఊరట



అత్యాచారం కేసులో నేపాల్ క్రికెటర్ సందీప్ లమిచానే నిర్దోషి అని తేలింది. సందీప్ లామిచానేపై దాఖలైన అత్యాచారం కేసులో పటాన్ హైకోర్టు తుది తీర్పును వెలువరిస్తూ.. అతడిని నిర్దోషిగా ప్రకటిస్తూ గత తీర్పును తోసిపుచ్చింది. కాగా.. అతను టీ20 ప్రపంచ కప్ 2024 కోసం నేపాల్ తరుఫున ఆడనున్నాడు. పటాన్ హైకోర్టు అధికార ప్రతినిధి తీర్థరాజ్ భట్టారాయ్ ప్రకారం.. సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంటూ బెంచ్ నిర్ణయాన్ని తోసిపుచ్చింది. కాగా.. లమిచానేకు ఈ ఏడాది ప్రారంభంలో ఖాట్మండు జిల్లా కోర్టు 8 ఏళ్ల జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా.. రూ. ఐదు లక్షల జరిమానా విధించింది. సందీప్ ఓ యువతి అత్యాచారానికి పాల్పడ్డాడని.. 2022 జనవరి 10న జస్టిస్ శిశిర్ రాజ్ ధాకల్తో కూడిన సింగిల్ బెంచ్ అతన్ని దోషిగా నిర్ధారించింది.కాగా.. జిల్లా కోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ క్రికెటర్తో పాటు ప్రభుత్వ న్యాయవాది హైకోర్టును ఆశ్రయించారు. ఆ తరువాత 2023 నవంబర్ 4న ఖాట్మండు జిల్లా కోర్టు క్రికెటర్ను కస్టడీకి తీసుకుని విచారణ తర్వాత సుందరాలోని సెంట్రల్ జైలుకు పంపాలని ఆదేశించింది. కానీ, 2024 జనవరి 12న హైకోర్టు న్యాయమూర్తులు ధృవరాజ్ నందా, రమేష్ ధాకల్ విచారణ కొనసాగుతుండగానే బెయిల్పై విడుదల చేశారు. బెయిల్ పై విడుదలకు రూ.20 లక్షలు ఇవ్వాల్సి వచ్చింది. అయితే, కోర్టు అతనిని విదేశాలకు వెళ్లకుండా నిషేధించింది. అతను ఖాట్మండు నుండి బయటకు వెళితే మొదట పోలీసులకు తెలియజేయాలని ఆదేశించింది. మరోవైపు.. విదేశీ ప్రయాణాలపై నిషేధం ఉండటంతో లమిచానే సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ క్రమంలో.. ఫిబ్రవరి 27న జస్టిస్ సప్న ప్రధాన్ మల్లా, కుమార్ చుడల్లతో కూడిన డివిజన్ బెంచ్ క్రికెట్ ఆడేందుకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది.

### పవర్ ప్లేలో కీలక వికెట్లను చేజార్చుకున్నం: కేఎల్ రాహుల్

పవర్ ప్లేలో కీలక వికెట్లను చేజార్చుకోవడమే ఈ సీజన్లో తమను దెబ్బ కొట్టిందని లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్ తెలిపాడు. మంచి ఆరంభాలు ఇవ్వ లేకపోవడమే పాయింట్ల పట్టికలో వెనకపడ్డానికి కారణం అని చెప్పాడు.




## ముదురుతున్న వివాదం

### హార్దిక్ కోసం గంభీర్-పీటర్సన్ గొడవ



ముంబై ఇండియన్స్ నయా కెప్టెన్ హార్దిక్ పాండ్యకు మద్దతు ఇస్తూ గౌతమ్ గంభీర్ తనపై చేసిన ఘాటు వ్యాఖ్యలకు ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ స్పందించాడు. గంభీర్ చెప్పింది అక్షరాలా నిజమే అని, తానొక చెత్త కెప్టెన్ అంటూ పీటర్సన్ ఒప్పుకున్నాడు. దీంతో హార్దిక్ కారణంగా గంభీర్-పీటర్సన్ మధ్య వివాదం ముదురుతోంది. అసలేం జరిగిందంటే.. ట్రేడింగ్లో హార్దిక్ గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్కు వచ్చిన విషయం తెలిసిందే. అంతేగాక రోహిత్ శర్మ స్థానంలో ముంబై జట్టు పగ్గాలు అందుకున్నాడు. కానీ ముంబైను ప్లేఆఫ్స్కు చేర్చలేకపోయాడు. దీంతో హార్దిక్పై కొందరు అభిమానులతో పాటు కొందరు మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. అందులో కెవిన్ పీటర్సన్తో పాటు దక్షిణాఫ్రికా దిగ్గజ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ కూడా ఉన్నాడు. అయితే హార్దిక్ను విమర్శిస్తున్న వాళ్లపై గంభీర్ స్పందించాడు. అంతేగాక పీటర్సన్, డివిలియర్స్ పేర్లను ప్రస్తావిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. "విమర్శకులు తరుచూ ఏదో ఒకటి చెబుతుంటారని, వాళ్ల పనే అది. జట్టు ప్రదర్శన ఆధారంగా కెప్టెన్సీ గురించి విశ్లేషించాలి. ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ మెరుగైన ప్రదర్శన చేసి ఉంటే సీన్ మరోలా ఉండేది. హార్దిక్ను ప్రశంసిచేవారు" "ముందుగా.. హార్దిక్ గుజరాత్ నుంచి ముంబై గూటికి ఈ సీజన్లోనే చేరుకున్నాడని గుర్తుంచుకోండి. అతని కాస్త సమయం ఇవ్వాలి. అంతేకానీ, ప్రతి రోజు, ప్రతి మ్యాచ్, ప్రతి షాట్ను జడ్జ్ చేయడం సరికాదు. హార్దిక్ను విమర్శించే ఏబీ డివిలియర్స్, కెవిన్ పీటర్సన్ కెప్టెన్సీ రికార్డు ఎలా ఉంది? వాళ్లు సారథిగా ఏం గొప్పలు సాధించారు? ఇతర కెప్టెన్ల కంటే చెత్త రికార్డు కలిగి ఉన్నారు" అని గంభీర్ అన్నాడు. దీనికి పీటర్సన్ ట్విటర్ వేదికగా రియాక్ట్ అయ్యాడు. గంభీర్ విమర్శించిన వీడియోకు పీటర్సన్ రిప్లై ఇచ్చాడు. 'గంభీర్ చెప్పిన విషయంలో తప్పు లేదు, నేను భయంకరమైన కెప్టెన్' అని పీటర్సన్ పేర్కొన్నాడు. కాగా, ఐపీఎల్-2024లో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఈ సీజన్లో నాకౌటైన తొలి జట్టుగా ముంబై నిలిచింది.

## డేల్ స్టెయిన్ నన్ను భయపెట్టాడు

రోహిత్ శర్మ.. పరిచయం అక్కర్లేని పేరు. అభిమానులు అతన్ని హిట్ మ్యాన్గా పిలుచుకుంటారు. క్రికెట్లో భారత్కు ఉన్న ఘనమైన వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తోన్న జట్టు సారథి. అంతర్జాతీయ క్రికెట్లో టన్నుల కొద్దీ పరుగులు చేస్తోన్న డాషింగ్ ఓపెనర్. 17 సంవత్సరాల కిందట అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టాడు. కేప్టెన్ స్థాయికి ఎదిగాడు.ఈ 17 సంవత్సరాల క్రికెట్ ప్రయాణంపై స్పందించాడు రోహిత్ శర్మ. దుబాయ్ ఐ 103.8 వెబ్సైట్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడాడు. తన కేరీర్కు సంబంధించిన అనేక అంశాలను స్పృశించాడు. క్రికెట్లో ఈ స్థాయి ఎదుగుదలకు కారణమైన విషయాల గురించి వివరించాడిందులో.ప్రపంచ క్రికెట్లో తనను బాగా ఇబ్బందిపెట్టిన బౌలర్ గురించీ ప్రస్తావించాడు రోహిత్ శర్మ. దక్షిణాఫ్రికా మాజీ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ను తనను భయపెట్టాడని పేర్కొన్నాడు. లైన్ అండ్ లెంగ్త్కు కట్టుబడి స్టెయిన్ సంధించే బుల్లెట్ల వంటి బంతులను ఎదుర్కొనడానికి కొంత ఇబ్బంది పడేవాడినని చెప్పుకొచ్చాడు.

దక్షిణాఫ్రికాతో మ్యాచ్లు జరిగినప్పుడు బ్యాటింగ్ చేయడానికి వెళ్లే ముందు డేల్ స్టెయిన్ బౌలింగ్ యాక్షన్ గురించి ఆరా తీసే వాడినని చెప్పాడు రోహిత్ శర్మ. అతని బౌలింగ్ వీడియోలను 100 సార్లు చూసేవాడినని పేర్కొన్నాడు. అన్ని ఫార్మట్ల క్రికెట్లో స్టెయిన్ సాధించిన రికార్డులు స్ఫూర్తినిస్తాయని వ్యాఖ్యానించాడు. డేల్ స్టెయిన్ను ఓ లెజెండ్గా అభివర్ణించాడు రోహిత్ శర్మ. అతని బౌలింగ్, సాధించిన రికార్డులు ఎప్పుడూ తనకు అద్భుతంగా అనిపిస్తాయని వివరించాడు. అలాగే మ్యాచ్లో అతని బౌలింగ్ను ఎదుర్కొనడాన్ని ఆస్వాదిస్తానని చెప్పాడు. తమ ఇద్దరి మధ్య గేమ్ ఓ యుద్ధంలా అనిపిస్తుంటుందని అన్నాడు.

## హెచ్ సీఎల్ టెక్ గ్రాంట్ 10వ ఎడిషన్ విడుదల

### దరఖాస్తు చేయడానికి ఎన్జీఓలకు ఆహ్వానం

**ఖైరతాబాద్, మే 15 (జనం సాక్షి) :** ఫౌండేషన్ భారత దేశంలో అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ హెచ్ సీఎల్ టెక్ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యతా ఏజెండాని ప్రోత్సహించే హెచ్ సీఎల్ఎఫ్ తమ సంభావ్యతను ప్రదర్శించడానికి ఎన్జీఓల కోసం ఒక ప్లాట్ ఫాంను కేటాయించడానికి హెచ్ సీఎల్ టెక్ గ్రాంట్ ఇండియా యొక్క 10వ ఎడిషన్ ను విడుదల చేసిందని హెచ్ సీఎల్ టెక్, డైరెక్టర్, హెచ్ సీఎల్ ఫౌండేషన్ గ్లోబల్ సీఎస్ఆర్ వైస్ ప్రెసి డెంట్ నిధి పంధీర్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మా ట్లాడుతూ ఇది సమాజాల్లో సుస్థిరమైన మార్పును కలగచేసిందన్నారు. జ్యూరీ ఎంపిక చేసిన తొమ్మిది ఎన్జీఓలకు హెచ్ సీఎల్ టెక్ గ్రాంట్ ఇండియా 10వ ఎడిషన్ రూ.16.5 కోట్లు నిధులు కేటాయించి దన్నారు. వాతావరణం, ఆరోగ్యం, చదువు వంటి ఇతివృత్తాలలో సుస్థిరమైన గ్రామీణాభివృద్ధిలో మార్గదర్శక ప్రాజెక్ట్ కు గ్రాంట్ కేటాయించ బడుతుందన్నారు. hclfoundation. org /hclt ech-grantపై దరఖాస్తులు సమర్పించడానికి ఆఖ రు తేదీ జూన్ 25 గా పేర్కొన్నారు. ప్రతి ఏడాది, హె చ్ సీఎల్ ఫౌండేషన్ ద ఫిఫ్త్ ఎస్టేట్-ద హెచ్ సీఎల్ టెక్ గ్రాంట్ కాంపెండియమ్ ను ప్రచురిస్తుందన్నా రు. ఇది 30 ఎంపిక చేయబడిన ఎన్జీఓల యొక్క సమగ్రమైన, ఫోటో-డాక్యుమెంటెడ్ అంచనా, వా తావరణం, ఆరోగ్యం, విద్యా రంగాల్లో ఉత్తమమైన ఆచరణలను ప్రధానాంశంగా సూచిస్తుందన్నారు. గ్రహీత ఎన్జీఓల ఎంపిక దరఖాస్తులు, ప్రతిపాద నలు సమీక్షించడం, క్షేత్ర ఆడిట్స్, తగిన శ్రద్ధతో ప్రమేయమున్న విస్తృతమైన ఏడు-స్టెప్స్ పరీక్షా ప్రక్రియ ద్వారా జరిగిందన్నారు.



## ప్రజలతో నేరుగా విద్యుత్ సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

**శామీర్ పేట్ (జనం సాక్షి ):** మజీద్పూర్ గ్రామంలో బుధవారం విద్యుత్ అధికారులు ఇంటింటికి తిరిగి విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఈ శ్రీరాంమోహన్, డిఈ శ్రీనాథ్ రెడ్డి, ఏడిఈ రమణరెడ్డి, అలియాబాద్ ఏఈ శ్రీనివాస్ గౌడ్, శామీర్ పేట్ ఏఈ రమేష్లు పాల్గొన్నారు.

## బిబి హాస్పిటల్ని టేక్ ఓవర్ చేసిన రేనోవా హాస్పిటల్స్

- ఒప్పంద పత్రాలు మార్చుకున్న రేనోవా ఎం.డి. డాక్టర్ శ్రీధర్ పెద్ది రెడ్డి, బిబి హాస్పిటల్ ఎం.డి డాక్టర్ సయ్యిద్ నిస్సార్
- బిబి హాస్పిటల్ ఇక రేనోవా బిబి క్యాన్సర్ హాస్పిటల్

**మహేశ్వరం, మే 15 (జనం సాక్షి) :**
నగరంలోని లంగర్హౌస్, సనత్నగర్, కొంపల్లి, బంజారాహిల్స్, ఖరఖనాల లో మల్టీ స్పెషాలిటీ, ఆంకాలజీ చైన్ హాస్పిటల్స్ కలిగి ఉన్న రెనోవా హాస్పిటల్స్ గ్రూప్, మరో క్యాన్సర్ కేర్ హాస్పిటల్ను ప్రారంభించినట్లు తెలిపింది. మలక్ పేట లోని "బీబీ హాస్పిటల్"తో ఈ మేరకు ఒప్పందం చేసుకున్నట్లు, ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఉన్న 'బీబీ క్యాన్సర్ హాస్పిటల్' ను అత్యాధునిక క్యాన్సర్ సంరక్షణ సౌకర్యాలతో అభివృద్ధి చేసి "రెనోవా బీబీ క్యాన్సర్ హాస్పిటల్"గా ప్రారంభించినట్టు రెనోవా యాజమాన్యం ప్రకటించింది. మలక్పేటలోని గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ రోడ్ లో ఉన్న బీబీ క్యాన్సర్ హాస్పిటల్ లో మే 15 వ తేదీన సాయంత్రం 3 గంటలకు ఒప్పందం పై సంతకాలు చేసి, వైద్య సేవలు ప్రారంభించి నట్లు రెనోవా గ్రూప్ తెలిపింది. ఈ సందర్భంగా రెనోవా గ్రూప్ హాస్పిటల్స్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి. శ్రీధర్ మాట్లాడుతూ రెనోవా హాస్పిటల్స్ గ్రూప్ విస్తరణలో భాగంగా మలక్పేటలోని 'బీబీ ఆంకాలజీ సెంటర్' ను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. ఈ కేంద్రం భారతదేశంలో రెనోవా గ్రూప్ 9వ కేంద్రంగానూ, 5వ ఆంకాలజీ కేంద్రంగానూ ఉండనుందని అన్నారు. ఇది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనుందని తెలిపారు. అనుభవజ్ఞులైన డాక్టర్లచే అధునాతన పరికరాలతో అందుబాటు ఫీజుతో ఉత్తమ సేవల ద్వారా రోగుల శ్రేయస్సును మెరుగుపరచడానికి రెనోవా నిరంతరం కృషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పలువురు అతిథులతో పాటు రెనోవా హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఇన్దీవర్ కిరణ్, రెనోవా గ్రూప్ చీఫ్, టెక్నాలజీ ఆఫీసర్ జనార్ధన్, సర్జికల్ ఆంకాలజీ విభాగం డా. రవి కుమార్ రెడ్డి, డా.రాకేష్ కుమార్, మెడికల్ ఆంకాలజీ విభాగం డా.నదీమ్ అహ్మద్, రేడియేషన్ ఆంకాలజీ విభాగం డా.శంకర్ గౌడ్, రేడియేషన్ ఆంకాలజీ విభాగం డా.మహమ్మద్ అబ్దుల్ అజీమ్, రేడియేషన్ ఆంకాలజీ విభాగం డా.ఎన్. గౌతమి పాల్గొన్నారు.




## స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంలకు మూడంచెల భద్రత వ్యవస్థ

**కొడంగల్ మే14(జనం సాక్షి):**
పార్లమెంటు ఎన్నికల ఓటింగ్ ముగియడంతో కోడంగల్ అసెంబ్లీ పరిధిలోని ఈవీఎం లన్నింటినీ భారీ పోలీసు భద్రత మధ్య పాలమూరు యూనివర్సిటీ లోని గ్రంథాలయ భవనంలో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు. ఓటింగ్ పక్రియ ముగియగానే ఈవీఎంలు. వీవీప్యాట్లకు సీల్ వేసి తొలుత అసెంబ్లీ స్థాయిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి తరలించారు. అనంతరం అక్కడ నుంచి ఈవీఎంల సంఖ్యను సరిచూసుకుని నేరుగా కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్రూమ్కు తరలించారు. కోడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంలు తరలించారు. ఈవీఎంలను తరలించే వాహనాలకు జీపీఎస్ అనుసంధానం చేసి ట్రాకింగ్ చేశారు. ఓట్ల లెక్కింపు జూన్ 4న కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రత కోసం మూడంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశారు. సీసీటీవీ పర్యవేక్షణలో నిరంతరం సీఆర్పీఎఫ్, కేంద్ర బలగాల



స్ట్రాంగ్ రూం చుట్టూ పహారాకాస్తున్నట్టు జనరల్ అబ్జర్వర్ లింగ్యా నాయక్. కోడంగల్ మండల తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు.

## నీటి తొట్ల వెలవెల పశువులు విలవిల





- పట్టించుకోని అధికారులు
- నిర్వహణ లేక శిథిలమైన తొట్లు
- తీరని మూగజీవాల దాహం

**యాచారం,మే 15(జనం సాక్షి):** వేసవిలో పశువుల దాహం తీర్చడానికి గత ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి తొట్లను నిర్మించింది. తొట్ల నిండా నీరు నింపడంతో ఉదయం, సాయంత్రం పశువులు, గొర్రెలు, మేకలు తమ దాహార్తిని తీర్చుకునేవి. ప్రస్తుతం చుక్క నీరు లేక నీటి తొట్లు వెలవెలబోతున్నాయి. కొన్ని గ్రామాల్లో నీటి తొట్ల జాడే లేదు. మరికొన్ని గ్రామాల్లో ఎంతో కాలంగా నిరుపయోగంగా ఉండటంతో వాటికి పగుళ్లు వచ్చి, నెర్రెలుబారి శిథిలావస్థకు చేరుకున్నాయి.పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు వాటి నిర్వహణ బాధ్యతను గాలికొదిలేయడంతో అవి నిరుపయోగంగా మారాయి. పైగా ఎండాకాలంలో మండలంలోని చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోవడంతో తాగడానికి నీళ్లు లేక గుక్కెడు నీటి కోసం అల్లాడుతున్నాయి. రైతులు, జీవాల పెంపకందారులు బిందెల ద్వారా ఇంటి నుంచి నీరు తీసుకెళ్లి వాటి దాహార్తిని తీరుస్తూ నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మేడిపల్లి, నందివనపర్తి, గున్గల్, నానక్నగర్, కొత్తపల్లి, తక్కళ్లపల్లి, పిల్లిపల్లి, మంగలిగడ్డతండా, ధర్మన్నగూడ, భాషమోనిగూడ, చౌదర్పల్లి, కొమ్మోనిబావి, గొల్లగూడ, తమ్మలోనిగూడ, చింతపట్ల, తులేఖుర్దు, కుర్మిద్ద, తాటిపర్తి, మంథన్గౌరెల్లి తదితర మేజర్ గ్రామపంచాయతీల్లో నీటి తొట్ల వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో తాగునీరు లేక మూగజీవాలు విలవిలలాడుతున్నాయి. ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన నీటి తొట్లు వృథాగా మారాయి. మేడిపల్లిలో పలు నీటి తొట్లు ఇప్పటికే నేలమట్టమయ్యాయి. కుర్మిద్దలో వాటర్ ట్యాంకు వద్ద ఉన్న నీటి తొట్టిని పూర్తిగా పూడ్చివేశారు.

తాటిపర్తిలో రాళ్లతో నింపారు. పలు గ్రామాల్లో గోడలు కూలిపోయి అధ్వానంగా మారాయి. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో ఇలా ఎన్నో నీటి తొట్లు నీరులేక నిరుపయోగంగా మారాయి. జీవాల పెంపకం అధికంగా ఉన్న గ్రామాల్లో నీటి తొట్లను అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. శిథిలావస్థలో ఉన్నవాటికి మరమ్మతులు చేయించి ఉపయోగంలోకి తీసుకురావాలని జీవాల పెంపకందారులు కోరుతున్నారు. అవసరమైన గ్రామాల్లో నూతనంగా నీటి తొట్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఈటెల రాజేందర్ను కలిసిన కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి

**ఎల్బీనగర్, మే 15 (జనం సాక్షి) :**

మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ను మేడ్చల్లోని ఆయన నివాసంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన వివరాలు తెలపడం జరిగింది.విజయంపై ఆశభావం వ్యక్తపరిచారు.



## మదర్ హుడ్ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్

**నాచారం (జనంసాక్షి) :** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ మెయిన్ రోడ్ జే.బీ. గార్డెన్స్ పక్కన"మదర్ హుడ్ హాస్పిటల్" మొదటి వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్ యజమాని డాక్టర్. షేక్ రఫియా (గైనకాలజిస్టు) మంచి సేవా స్ఫూర్తి గల వ్యక్తి, వారు హాస్పిటల్ వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని, సామాన్య ప్రజలకు సేవా స్ఫూర్తితో, తక్కువ ఫీజులతో మంచి చికిత్స అందించాలని, హాస్పిటల్ ప్రజల మన్ననలతో ఆదరణ పొంది ముందుకు సాగాలని కోరారు. అలాగే నూతనంగా అధునాతన స్కానింగ్ యంత్రాలు ఏర్పాటు చేసి తక్కువ ఫీజులతో సేవలందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, మల్లారెడ్డి, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, జయపాల్, చంద్రశేఖర్, నిసార్ అహ్మద్ గోరి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# భగలాముఖి అమ్మ ఆశీస్సులు అందరి మీద వుండాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో - కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త





**కామారెడ్డి, మే 15 (జనంసాక్షి) :** భాగలాముఖి అమ్మ వారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో కొలువై ఉన్న బగలాముఖి అమ్మ పీఠంలో బుధవారం బగలాముఖి మాత ఉపాసకులు, ప్రముఖ జ్యోతిష్యులు, బగలాముఖి ఆరాధకులు క్రాంతి పార్టీల ఆధ్వర్యంలో పగలాముఖి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు మాట్లాడుతూ భగలాముఖి మాత అమ్మ పీఠం దర్శించుకోవడం సంతోషంగా ఉందని అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఎలాంటి కరువు లేకుండా సకాలంలో వర్షాలు పడి రైతులందరూ సంతోషంగా ఉండాలని తను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ కొండ శైలేందర్ గుప్త, లింగం గుప్త మరియు భక్తులు పాల్గొన్నారు.

# 10రోజులపాటు థియేటర్ల బంద్

- ఆక్యుపెన్సీ లేకపోవడమే కారణం



**హైదరాబాద్, మే 15 (జనంసాక్షి) :** సినిమా అనేది సగటు ప్రేక్షకుడికి ఆహ్లాదం.. ఆనందాన్ని ఇస్తుంది. ప్రతీరోజు ఎంతో కష్టపడుతూ ఉండే మనిషికి సినిమా కొంత రిలీఫ్‌ను ఇస్తుందని చెప్పొవచ్చు. వీకెండ్ వచ్చిందంటే చాలు చాలా మంది సినిమాలకు వెళుతుంటారు. అయితే ఇటీవల తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కారణంగా పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ కాని పరిస్థితి. దీంతో థియేటర్లు వెళ్లే వారి సంఖ్య తగ్గిపోయింది. ఈ క్రమంలో తెలుగు ప్రేక్షకులకు తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఊహించని షాక్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో పది రోజులపాటు థియేటర్లు బంద్ కానున్నాయి. ఆక్యుపెన్సీ తక్కువ ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు తాత్కాలిక విరామం ప్రకటించాయి. శుక్రవారం నుంచి పది రోజులపాటు షోలు వేయవద్దని తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు అలాగే ఇతర కారణాలతో ఇటీవల పెద్ద సినిమాలు రిలీజ్ కావడం లేదు. దీంతో సినిమా హాళ్ళకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. నగరాలతో పోలిస్తే పట్టణాలు అలాగే మండలాలలో ఇది మరింత దారుణంగా ఉందంటూ.. తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఈమేరకు నిర్ణయం తీసుకుంది.

# ఓటమి భయంతోనే ఏపీలో అల్లర్లు

- కఠినంగా అణచివేయాల్సిందే
- ఎపిలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం
- ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మడం లేదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి




**న్యూఢిల్లీ, మే 15 (జనంసాక్షి) :** ఏపీలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని.. ఎన్డీఏ కూటమి గెలుస్తుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఏపీలో అల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. ఏపీలో కొంత నిరాశ, నిస్పృహ ఉండొచ్చని.. అందుకే అల్లర్లు జరిగి ఉండొచ్చని తెలిపారు. తెలంగాణలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పుకొచ్చారు. ప్రజల్లో మార్పు రావడంతో అభ్యర్థులు గొడవకు దిగారని అన్నారు. ప్రజలు ఎవరు రిజర్వేషన్ల అంశాన్ని నమ్మలేదని చెప్పారు. నామినేషన్ ఉపసంహరణ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ మాటలు నమ్మలేదన్నారు. కాంగ్రెస్ గుర్తు మారిపోయిందేమో.. ప్రజలు ఆ పార్టీ గుర్తు గాడిద గుడ్డు అని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు. ప్రతి ఇంటికి కరపత్రం వెళ్లిందని.. 100 రోజుల్లో అన్ని అమలు చేస్తామని చెప్పారు. తెలంగాణలో ఒక్క బస్సు పథకం మాత్రమే నడుస్తుందని.. దానికి ఆర్టీసీకి నిధులు చెల్లించడం లేదని అన్నారు. మహిళలకు రూ.2 వేలు, నిరుద్యోగ భృతి, రైతు కూలీలకు రూ. 12 వేలు, తులం బంగారం అన్నారని.. వాటిని కూడా ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. 420 హామీలు రేవంత్ రెడ్డి ఇచ్చారని.. ఇచ్చిన హామీలపై రేవంత్ దృష్టి పెట్టాలని అన్నారు.ఎన్నికల ముందు రేవంత్ మోదీని విమర్శించారని చెప్పారు. ప్రజలు జూన్ 4న దానికి ఫలితం ఏ రకంగా ఉండబోతుందో చూస్తారని తెలిపారు. కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలనిప్రజల పక్షాన తాము పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

నీచమైన రాజకీయాలు దిగజారాకుండా రేవంత్ రెడ్డి వ్యవహరించాలని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గడ్డుకాలంలో ఉందన్నారు. ఆర్థిక వనరుల సమీకరణ ఏవిధంగా చేయబోతున్నారో చెప్పాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ పథకాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరి ఏంటో స్పష్టం చేయాలన్నారు. హామీలపై కాంగ్రెస్ వైఖరి ఏంటో ప్రజలకి చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రానికి వచ్చారని.. ఆ హామీలు నెరవేర్చకుండా మళ్లీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలకు కూడా కొత్త హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తాము పక్కా కార్యాచరణతో ముందుకు వెళ్తామని అన్నారు. మల్కాజ్ గిరి, చేవెళ్ల, సికింద్రాబాద్‌లో బీజేపీకి కొంత ఓట్ల శాతం తగ్గిందని చెప్పారు. ఎన్నికలకు రెండు రోజుల ముందు కొన్ని ఓట్లను కాంగ్రెస్ కుట్రతో తీసేశారని ఆరోపించారు. రేపు ఎన్నికల కమిషన్‌కి ఓట్ల తీసేయడం పై ఫిర్యాదు చేస్తామన్నారు. ఎన్నికల ఫలితాల పై ఎలాంటి ప్రభావం ఉండదని.. ఓటర్ కార్డును ఆధార్‌కి లింక్ చేయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# మాట్లాడుకుందాం రండి..!

- నాలుగురోజుల పాటు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన
- ఒక్కో రోజు ఒక్కో మండలంలో...
- ఆయా మండలాల్లోని ప్రతి గ్రామంలో 20నిమిషాల పాటు సమావేశం
- ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పొంగులేటి సరికొత్త పంథా



**ఖమ్మం, మే 15 (జనంసాక్షి) :** మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా పాలేరు నియోజకవర్గ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. తొలి విడతలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి, 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి మండలాల్లో ఆయన పర్యటన సాగనుంది.

# త్వరలోనే మిగితా రెండు గ్యారెంటీలు

- విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల, మే15 (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల గడువులోపలే 6 గ్యారెంటీలలో 4 గ్యారెంటిలను అమలు చేయడం జరిగింది, మిగిలిన రెండు గ్యారెంటీలను త్వరలోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన టెంపుల్ సిటీ అభివృద్ధి, పాల్ టెక్నిక్ కళాశాల, ఐటీఐ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వంటి తదితర సమస్యలను తీసుకెళ్ళడం జరిగిందని, పత్తిపాక రిజర్వాయర్, రోళ్ళ వాగు ప్రాజెక్ట్ లను పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందిస్తామని ఆయన తెలిపారు. పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపి ఎన్నికల్లో గడ్డం వంశీ బారి మేజరితో గెలుపొందుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆగస్టు 15 లోపు రాష్ట్రంలో ఉన్న రైతుల రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని ఆయన తెలిపారు. మిల్లర్లు 5నుండి 6 కిలోలు తాలు తప్ప పేరుతో కటింగ్ చేస్తుంటే ఒక మంత్రి హోదాలో ఉన్నప్పుడు కొప్పుల ఈశ్వర్ కనీసం ఒక మాట అయిన మాట్లాడలేదని, ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు పాలించి, ఉద్యమ పార్టీగా పేరు పొంది, టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చిన పార్టీ నాలుగు నెలలకే అస్త్ర సన్యాసం స్వీకరిస్తుందని మేము అనుకోలేదన్నారు అడ్లూరి లక్ష్మణ్.

# పల్నాడులో ఘోర రోడ్డు ప్రమాదం

- ట్రావెల్ బస్సు ఢీకొట్టిన టిప్పర్
- ఐదుగురు సజీవ దహనం



**అమరావతి, మే15 (జనంసాక్షి) :** పల్నాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సొంత ఊరులో ఓటు వేసి మళ్లీ హైదరాబాద్‌కు ప్రైవేటు బస్సులో కొంతమంది బయలుదేరారు. బస్సు కొంతదూరం వెళ్లగానే మృత్యువు టిప్పర్ రూపంలో దూసుకొచ్చింది. టిప్పర్ వెనుక నుంచి బస్సును బలంగా ఢీ కొట్టింది. వెంటనే చెలరేగిన మంటల్లో ఐదుగురు సజీవ దహనమయ్యారు. మరో 20 మంది గాయపడ్డారు. అసలేం జరిగింది? మంగళవారం రాత్రి బాపట్ల జిల్లా నుంచి అరవింద ప్రైవేటు టావెల్స్‌కి చెందిన ఓ బస్సు 40 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. బస్సులో ఎక్కువమంది చినగంజాం, గొనసపూడి, నీలాయపాలెం ప్రాంతానికి చెందినవారు ఎక్కువగా ఉన్నారు. వీరిలో చాలావరకు ఎన్నికల పోలింగ్‌కు హైదరాబాద్ నుంచి సొంతూర్లకు వచ్చారు. ఓటు వేసి తిరిగి బయలుదేరారు. అర్ధరాత్రి ఒంటిగంటన్నర సమయంలో చిలకలూరిపేట సమీపంలోని ఈవూరివారిపాలెం వద్ద బస్సు వచ్చేసరికి వేగంగా వస్తున్న టిప్పర్ ఢీ కొట్టింది. క్షణాల్లో టిప్పర్‌కు మంటలు వ్యాపించాయి. ఆ మంటలు కాస్త బస్సుకు అంటుకున్నాయి. నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకునే సరికి ఐదుగురు సజీవ దహనమయ్యారు. బస్సు డ్రైవర్‌తోపాటు నలుగురు ప్రయాణికులు కాలి బూడిదయ్యారు. మరో 20 మందికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో ఆ ప్రాంతమంతా ప్రయాణికుల ఆర్తనాదాలతో విషాదంగా మారింది. వెంటనే స్థానికులు పోలీసులు, అంబులెన్స్, ఫైర్ ఇంజన్లకు సమాచారం ఇచ్చారు. బస్సులో చిక్కుకుపోయినవారిని బయటకు తీశారు. 108 వాహనాల్లో చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈలోగా ఫైర్ ఇంజన్లు ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపట్టారు. మరణించిన బాధితుల గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల నుంచి మరిన్ని వివరాలు సేకరించారు పోలీసులు.మరోవైపు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. రాత్రి పి.గన్నవరం మండలం ఊడిమూడి గ్రామంలో రహదారి పక్కన ట్రాక్టర్‌పై ధాన్యం బస్తాలు ఎగుమతి చేస్తుండగా కూలీలను ఢీకొట్టింది ఆర్టీసీ బస్సు. ఈ ఘటనలో అక్కడికక్కడే ఐదుగురి మృతి చెందారు మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అంబులెన్స్‌లు ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకుని బాధితులను ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పోలీసులు విచారణ మొదలుపెట్టేశారు.

### ధాన్యం కొనుగోళ్లు జరక్క

# రైతుల ఆందోళన

**యాదాద్రి భువనగిరి, మే 15 (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోళ్లు జరగక రైతుల ఆందోళనలు పెరిగిపోతున్నాయి. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పంటలు పండిస్తే ప్రభుత్వం కోనుగోలు చేయకపోవడంతో రైతన్నలు ఆగ్రహం చెందారు. కండ్ల ముందే పంటలు పాడవుతున్నా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన రైతులు కలెక్టరేట్ ఎదుట గిరిజన రైతుల ధర్నా చేపట్టారు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో బుధవారం చోటు చేసుకుంది. జిల్లాలోని భువనగిరి మండలం పచ్చళ్లపాడు తండా గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వడ్లు కొనకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# అంగన్‌వాడీ టీచర్ దారుణ హత్య

- నగల కోసమే అని గుర్తించిన పోలీసులు



**ములుగు, మే15 (జనంసాక్షి) :** ములుగు జిల్లాలో అంగన్‌వాడీ టీచర్ మృతిని దారుణ హత్యగా గుర్తించారు. ఆమె మెడకు స్కార్ఫ్‌ను చుట్టి ఊపిరాడకుండా చేసి హతమార్చినట్లు గుర్తించారు.ఈ సంఘటన ములుగు జిల్లా తడ్వాయి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సుజాత(48) అనే మహిళ కాటాపురంలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నది. కాగా, మంగళవారం ఆమె విధులు ముగించుకొని తన స్వగ్రామమైన ఏటూరునాగారం బయలుదేరారు. అయితే బుధవారం తాడ్వాయి సవిరీపంలోని అడవిలో తునికాకు కోసం వెళ్లిన కూలీలకు సుజాత మృతదేహం కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సుజాతకు చెందిన నాలుగు తులాల బంగారం, సెల్‌ఫోన్ చోరీకి గురైనట్లు సీఐ శంకర్, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105